భక్తతుకారామ్.

పండిత: కె. బాలసరస్వతి, బి. ఎ., బి. ఎల్., అడ్వకేటు.

రెండవకూర్పు 1000 ప్రతులు.

ప్రకటనకర్తలు:

కొండపల్లి వీరవెంకయ్యా అండ్ సన్సు,

శ్రీ సత్యనారాయణ బుక్కు డిపో,

రాజమండ్రి.

1943

[వెల రు. 1—4—0.

తొలిపలుకు.

ఇయ్యది నా మొదటినాటకము. ఆంధ్రపాఠకలోకమునకు చిరస్మరణీయులును, లవకుశ, కృష్ణలీలాద్యనేకనాటకరచయితలును మజ్జనకులును నగు కీ॥ శే॥ పండిత, కె. సుబ్రహ్మణ్యశాస్త్రిగారి యాశీర్వచనమును, నామిత్రులును సుప్రసిద్ధనటకులును నగు సి. యస్. ఆర్. ఆంజనేయులుగారి ప్రోత్సాహమును నా యీ నాటకరచనకు కారణములు.

ప్రదర్శించిన తావులనెల్ల పండితపామరజనసమాదరణ వడసి ప్రకృత మీనాటకము కోయంబత్తూరునందలి "సెంట్రల్ స్టూడియో" వారిచే "టాకీ" రూపము నొందినది. గ్రామఫోనువారి మన్ననల నందినది. శ్రీయుత ఆంజనేయులుగారి ప్రార్థనపై రచింపఁబడిన పాట లిందనుబంధములుగా ముద్రింపఁబడినవి. పాటలు వ్రాయుటలో రా. మద్దూరి బుచ్చెన్నశాస్త్రిగారు నాకు సాయమొనర్చిరి. నాయభిప్రాయముల నెఱిఁగికొని, యాంధ్రదేశమంతటను ప్రదర్శించి, భక్తతుకారామ్ భూమిక నత్యంతనైపుణితో నభినయించి, నాటకమున కసమాన విఖ్యాతి నాపాదించిన మామిత్రులు ఆంజనేయులుగారికే నెంతయు కృతజ్ఞుఁడ.

కాకినాడ,
25—8—37.

బుధవిధేయుఁడు,
కె. బాలసరస్వతి.

ఉపోద్ఘాతము.

ఆంధ్రదేశమున నాటకసంఘములసంఖ్య యల్పము. ఉన్న కొన్నియును నూతననాటకఖేలనమునకు గడంగకున్నవి. కళాభివృద్ధికి ప్రత్యేకనాటకసంఘము లావశ్యకములనువారిలో నేనును నొకఁడగుట. "శ్రీలలితకళాదర్శమండలి" యనుపేర నొకసంఘమును స్థాపించి, నా మిత్రులును, కవులును నగు శ్రీ కె. బాలసరస్వతిగారిని ప్రార్థించి యీ నూతన నాటకరచనకు ప్రోత్సాహకుఁడనైతి.

హైందవమతమాచారపాశబద్ధము—దురారాధ్యకర్మాచరణైక భూయిష్ఠమైన హైందవమతోద్ధరణాకారణజన్ములగు మహనీయుల నెందఱినేని భారతమాత ప్రసవించినది. అట్టివారిలో తుకారా మొకఁడు.

తుకారామ్ మూర్తీభవించిన సహనదేవత—శాంత్యవతారము—నిజనిర్మలజీవితమున కర్మజ్ఞానయోగములు భక్తియందు సమన్వయము నొందునని లోకములచాటిన మహారాష్ట్రభక్తుఁడు.

భక్త్యాత్మగతము—వర్ణాశ్రమధర్మములు బాహ్యలక్షణములు. భక్తబృందావనమున నహంకారమమకారములకును, జాతిమతవివక్షతలకును తావులేదని చాటిన మహనీయుఁడు.

సృష్టిప్రేమమయము—పరమేశ్వరునకును, జీవసంతతికిని గల బంధము ప్రేమబంధమే. ప్రేమ నిర్మలము—స్వార్థరహితము నిశ్చలమునై దైవమునందు సన్నిహితమై భక్తిరూపమునొందుటయే ప్రేమ యుత్కృష్టత. అదియే స్వార్థపరతాతంత్రములఁ దవిలి, యీర్ష్యాదులకు లోనైన మానవునియధఃపతనమునకు కారణమగుచున్నది. అయ్యది నాటకమున చక్కఁగ వ్యక్తీకరింపఁబడినది.

సంఘాభ్యుదయము—హైందవమతసేవ— ఆస్తికతాప్రబోధము యీనాటకమున ముఖ్యోద్దేశములు. "హిందూమతోద్ధారణోత్సాహ" మే యీకథయందలి సారము. "అందలి యమృతమే" భక్తిప్రబోధము. ఇందు శాంతి స్థాయిరసము. వీరశృంగారహాస్యరసములు సైత మున్నను వస్త్వైక్యమున కెందును భంగము కలుగదు. "దైవభక్తి - దేశభక్తి - రాజభక్తి-పాతివ్రత్యము-స్త్రీవిద్య-కర్మయోగము" మున్నగువానిని ప్రజలకు బోధించి నాటకకర్త కృతకృత్యత వడసెను.

ఇట్టియుత్తమనాటకమును రచించి యెంతయో శ్రమగైకొని, మాయభ్యాసమయమున చెంతనుండి నాటకప్రదర్శనము జయప్రద మగునట్లు చేసిన కవిగారికి కృతజ్ఞుఁడను.

కోయంబత్తూరు,
1—9—37.

బుధవిధేయుఁడు,
సి. యస్. ఆర్. ఆంజనేయులు.

ఈ నాటకమునవచ్చు పాత్రలు.

పురుషులు.

1 తుకారామ్:—భక్తుఁడు - వర్తకుఁడు - కథానాయకుఁడు.

2 మహాదేవుఁడు:—తుకారామ్ కుమారుఁడు.

3 గంగాధరపంతు:—మఠము - దివాను.

4 శంభాజి:—భూస్వామి.

5 శివాజీ:—మహారాజు

6 రామేశ్వరభట్టు:—బీదబ్రాహ్మణుఁడు.

7 గోపీచందు:—కోటీశ్వరుఁడు.

భటులు, పౌరులు, సైనికులు - కొత్వాల్.

స్త్రీలు.

8 రుక్మాబాయి:—తుకారామ్ పెద్దభార్య రోగబాధిత.

9 జిజియాబాయి:—తుకారామ్ చిన్నభార్య.

10 సీతాబాయి:—గోపీచందు భార్య.

11 జోకాబాయి:—గోపీచందు తల్లి.

అంకితము.

దివంగతులును,
నిరవధికప్రేమమూర్తులును, నిరంతర
హరిధ్యానైకభక్తి సంభరితులును నగు
లక్ష్మీదేవమ్మ-పండిత కె. సుబ్రహ్మణ్యశాస్త్రి
నామకమాతా-పితరుల పవిత్రస్మృతికి
భక్తిపూర్వక సమర్పణము.

శ్రీ రాజరాజేశ్వర్యైనమః—శ్రీసుబ్రహ్మణ్యాయనమః.

నాంది.

శా. శ్రీరామాకుచకుంభసంభృతలస
త్స్వేదాంబు సుశ్రేణి యే
పారన్ మౌక్తిక భ్రాంతి శ్రీనెలంతుకా
రామప్రసాదాత్మునై
రారాజత్క-రుణాంతరంగవర సు
బ్రహ్మణ్యసంసేవ్యుఁడా
నీరేజాక్షుఁడు పాండురంగఁ డొసఁగున్
నిత్యాయురైశ్వర్యముల్.

శ్రీరాజరాజేశ్వర్యైనమః—శ్రీసుబ్రహ్మణ్యాయనమః.

భక్త తుకారామ్

ప్రథమాంకము.

దృశ్యము: ౧.

సమయము:—ఉదయము

(దేహూగ్రామము. తుకారాం గృహమునందలి వసారా, రుక్మాబాయి యిల్లు తుడుచుచుండి, ఆయాసమున నాగును. ప్రవేశము: జిజియాబాయి నీటి బిందెతో, బిందెను క్రిందనుంచి, కోపమున)

(అనుబంధము 1)

రుక్మ—సోదరీ! రుక్మా!

జిజి—చాలు చాలు! అధికప్రసంగములుమాని యిక్కడ యూడ్చిన తరువాత ఇంద్రాణీనదికేగి నీటిని తెమ్మ! వినుపించుచున్నదా!

ఉ!—

(జిజియా నిష్క్రమించుచుండ—ప్రవేశము: శంభాజి)

శంభా—తుకారాం భావోన్మత్తుఁడు. ఆధ్యాత్మికవిషయముల యెట్టి యున్నతభావములున్నవో, యెట్టిసమర్థత కలదో, ప్రాపంచిక విషయములందును, ధనసంపాదనయందును నంతయసమర్థత! (రుక్మను చూచి) భర్తకు తగినభార్య! రోగబాధితయైనను కలికాలమున నింకను పతిని దైవముఁగ భావించుమూర్ఖచిత్త!

(ప్రవేశము: శ్రోత లిద్దఱు)

1 శ్రోత—రుక్మాబాయిగారూ! హరికథాకాలక్షేపమున కంతయు సిద్ధముగ నున్నదా?

రుక్మ—చిత్తము.

1 శ్రోత— ఓ శంభాజీగారూ! కాలక్షేపమునకేనా! సంతోషము! విసోబాగారూ! నేఁడు తుకారాంశేటుగారు స్వగృహమున నే హరికథాకాలక్షేప మొనర్తురని యందఱిని నాహ్వానించిరా! దామాజీగా రేమనిరి?

విసో—"ఇట్టివ్యర్థకాలక్షేపములకు వచ్చుటకు మేమేమి తుకారాంవలె బుద్ధిహీనులమా?" యనిరి?

1 శ్రోత—ఆఁ! అల్లాగా! శంకరదీక్షితులవారు!

విసో—దీక్షితులవారా! 'శూద్రుఁడు హరికథ చెప్పువాఁడును మేము వినువారమునా?" యనిరి.

శంభా—అదే బాబూ! ఈబ్రాహ్మణ బ్రాహ్మణసమస్యయే మనదేశాన్ని నాశనం చేస్తోంది.

విసో—అదిగో గంగాధరపంత్ గారు!

(ప్రవేశము: గంగాధరపంతులు)

శంభా—సాకారమందిన బ్రాహ్మణమతసనాతనాచార గర్వమేయీబ్రాహ్మణుఁడు. (ప్రకా) శ్రీ శ్రీ జగద్గురుమూస్వాజీబాబామతాస్థాన విద్వాంసులు, గంగాధరపంతుగారు! దయచేయుఁడు.

గంగా—దయచేయుటేమయ్యా! ఇప్పు డందఱును హరిదాసులే యగుచున్నారు. ఇంచుక గొంతుక చక్కఁగనుండి పాడఁగలిగిన శక్తియుండెనా చాలును. హరిదాసులమని తైతెక్క లాడుదురు. శాస్త్రజ్ఞానమా శూన్యము! వేదాంతశాస్త్రజ్ఞానమా - శశవిషాణము- తుదకు భాషాజ్ఞానమైన నున్నదందమా - మచ్చునకైన కాన్పింపదు.

(ప్రవేశము: జోకాబాయి)

శంభా—జోకాబాయిగారూ! దయచేయండి! (జనాంతికము) ఇదియొక దురభిమానదేవత! తండ్రినుండి సంక్రమించిన ధనమున

ంతయు తానే యధికారిణియగుటచే తనయేకపుత్రుని గోపీచందును
ఒచ్చువచ్చిన ట్లాడించుచున్నది. (ప్రకా) జోకాబాయిగారూ! హరి
థ కేనా?

జోకా—ఆఁ! హరికథలేమే రుక్మా! నీమగనికి తుకారామునకు
ద్ధి లేదేమే! కులవృత్తియైన వ్యాపారం చూచుకోక, హరికథలా!
వైనా చెప్ప లేకపొయ్యావా?

రుక్మ—అమ్మా! వారికి బోధించుసాహసము నాకు కలదా!
ంకేమి తెలియును?

జోకా—అబ్బ! ఎంతసంగనాచివే! ఏమీ తెలియదుగా!
ంపము! నీవు రోగిష్టివై మూలఁబడితివని, రెండవభార్యను జిజియాను
సుకొన్నను, మాటలచే "రుక్మా! రుక్మా!" యని రాత్రిం బవళ్లు
గఁడు కాళ్ళచుట్టు తిరుగునట్లు చేయుటమాత్రము తెలియును కాఁ
ంలు! అయినా యీదిక్కుమాలిన హరికథ లెక్కడనుంచి వచ్చా
మ్మా! మాకాలంలో వీనిని మే మెఱుఁగనే యెఱుఁగము!

గంగా—జోకాబాయిగారూ! ఛత్రపతిశివాజీ మహారాజుగారు
మహమ్మదీయపరిపాలనమున నున్న హైందవులకు దేశభక్తిశౌర్యా
దుల నుద్బోధింప నీహరికథలను కల్పించెను. అమ్మహాకార్యసాధనా
నంతరమున నయ్యవి కేవల భక్తివైరాగ్యప్రబోధకములుగ నందంద
వ్యాప్తినందుచున్నవి.

(లోన "తొలఁగి చనరయ్య" యని.)

1 శ్రోత—వాఁడెవఁడు?

గంగా—వాఁడా! రోహిదాసను పంచముఁడు. శూద్రమహా
త్ముని హరికథకు పంచముఁడు శ్రోత! తప్పేమున్నది?

జోకా—ఆరిపీడమ్మకడుపుబంగారుగాను. మాలాడే! అవ్వ!
మాలాడు వీధిలోకి రావటమే! బాగుంది నాయనా! దేశసేవ అనుట
చివరికి మాలకూడు తినుటలోనికి వచ్చిందన్నమాట చాలు బాబూ!
ఇలాంటిదానికి వచ్చింది నాకు బుద్ధితక్కువ.

(నిష్క్రమణము)

(ప్రవేశము: రోహిదాసు, పాదరక్షలమూటతో)

రోహి—గీ. తొలఁగి చనరయ్యా! యించుకదూర మేను
పంచముఁడ! నన్ను తాఁకిన పాతకమఁట
ముఖము లావల మఱలింపఁబోలు నయ్యా
చెప్ప లేదంచు నన్ను శిక్షింపవలదు!

1 శ్రోత—ఓరీ! మాలపీనుగా! ఊరిబయట చావలేకపోతి నీమొహముమండ! నీ-

రోహి—మన్నింపుఁడు! స్వామీ! నాకు వఁశమేలేదు. నా బుద్ధి వచ్చినప్పటినుండి యీవిశాలప్రపంచమున నా యనువారు పశుపక్షులకున్న స్వాతంత్ర్యముసైతము లేక, తుదకు మాటాడి వారైన లేక, దిన మేదోయొకనెపమున మీశాపములచే కృశి చునే యున్నాను.

1 శ్రోత—లేకున్న - యెక్కడైనా చావలేకపోయ్యావా!

విసో—ఆగవయ్యా! మనయిల్లా! మనవాకిలా! అదిగో తె రాంశేటుగారు వచ్చుచున్నారు! ఇష్టములేకపోతే ఆయనే పోఁ టాడు.

(ప్రవేశము : తుకారాం తలపై నొకమూట చేత దండమును
గొని యొకముదుసలిని నడిపించుచు; వెంట కొందఱు
శిష్యులు మహాదేవుఁడును నుందురు)

తుకా—(అందఱి నుపవేశింపఁజేసి)

శ్లో. శ్రీకల్యాణగుణాత్మకం శుభకరం శార్ఙ్గాదినానాయుధం
లక్ష్మీవిద్యుల్లసితమతసీగుచ్ఛసచ్ఛాయకాయం
వైకుంఠాఖ్యం, మునిజనమనస్చాతకానాం శరణ్యాం
కారుణ్యాపం త్రిదశవినుతం పాండురంగం నమామి.

(అనుబంధము. 2)

తుకా—మహామహులారా! ప్రకృతము భారతవర్షమున మ్మదీయ ప్రభుత్వ మేర్పడినది, కలికాలమాహాత్మ్యమున జై జేబు పాదుపా హిందూమతమును నిర్మూమ మొనర్పవలయున

లప్రయత్న మొనర్చుచున్నాఁడు. హిందూమతమును, ధర్మవేద బ్రాహ్మణదేవతారాధనములును ప్రపంచరంగమున తమప్రత్యేక వ్యక్తిత్వమును సాధించుకొనుటకై భగీరథప్రయత్న మొనర్పవలసి యున్నది. భారతదేశమునకంతయు మాణిక్యము నాబరగు మనమహా రాష్ట్రదేశమున కర్మయోగియు, హైందవ ధర్మపునరుద్ధరణదీక్షాబద్ధ ...ణుఁడును నైన శ్రీఛత్రపతి శివాజీ మహారాజు కాలగర్భమున జనించి, తనకార్యనిర్వహణమునకై వేచియున్నాఁడు. మనసాయ మపేక్షించుచున్నాఁడు. తనువులు క్షణభంగురములు. సోదరులారా! మన మెంతప్రయత్నించినను, తుదకు భార్యాపుత్రసేవకాదులచే పరివేష్టింపఁబడి తలుపులకు తాళములు వైచినను, మృత్యుదేవత మనల తన నోట వైచికొనక తప్పదు అట్టిచో, రోగబాధల తల్లడిల్లి, మంచమునఁబడి చచ్చుటకన్న పవిత్రతరవిశ్వసేవామహోద్యమమున పెరవారు తలలూప, తమవారు "భళీ! భళీ!" యన, కీర్తికాయముల నీలోకముననే యుంచి, కృతకృత్యతాసంతోషమున తనువులు వదలుట మేలు కాదే! రండు! విశ్వసేవకై కంకణమును ధరింపుఁడు.

గంగా—వలదు! శూద్రుఁడు బ్రాహ్మణుల కుపదేశించువాఁడా!

తుకా—అయ్యలారా! ద్వేషమాత్సర్యముల విడనాడుఁడు! జాతిమతవివక్షతలు, ధనధాన్యవిభవములు మానవకల్పిత ప్రభేదములు-

సీ. బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రకు లేక
గర్భజాతు లటంచుఁ గాంచరయ్య!
అన్నలు ద్విజులు - శూద్రాదుల, తమ్ముల
బలుప్రేమ చూచుటే భావ్యమయ్య!
గుణముచే, క్రియలచే, తనరు వర్ణములెల్ల
గుణమున్న గ్రహియింప కూడునయ్య!
ద్విజుఁడు దుర్గుణుఁడైన తెల్వి శూద్రుఁడు కాఁడె?
సుగుణి శూద్రుండు భూసురుఁడు కాఁడె?
గీ. భరతభూమాతసుతులు సోదరులు కారె?
తనయులకు పితరులకు భేదంబు కలదె?

కలహ పోనాడి మైక్యంబు గాంచరయ్య!
అపుడు మనదేశ మభివృద్ధి నందునయ్య!

గంగా—చాలు! చాలు! తుకారాం! నీ కింకను పిచ్చివదల లేదా? శివాజీమహారాజు బాహుబలమును, రాజనీతిజ్ఞతయు, సమర విజయములును రాజ్యస్థాపన మొనర్చుగాక! నీ హరికథలు విశ్వసేవా దులును నతని కేల?

తుకా—బ్రాహ్మణేంద్రా! పశుబలమును, రాజనీతిజ్ఞతయు తాత్కాలికసమరవిజయ మొసంగఁగల్గుఁగాక, యేకాలముననైన యెవ్వరిచేనైన కేవలపశుబలముచే సుస్థిరధర్మరాజ్యసంస్థాపన మొన ర్పఁబడినదా? సుస్థిరధర్మరాజ్యలక్ష్మి యెప్పుడును ప్రజలహృదయ ప్రేమసింహాసనముపై నెలకొల్పఁబడవలయు! భక్తిజ్ఞానకర్మ సమ్మేళన మహాశక్తి యొక్కటియే భారతదేశమును, తన్మూలమున ప్రపంచ మును నుద్ధరింపఁగలదు.

గంగా—అయిన విశ్వసేవకై సర్వమును త్యజింతువా?

తుకా—సంతోషమున—

గంగా—ఆఁ!-నీ జ్యేష్ఠకుమారుఁడు మహాదేవుడు రోగశయ్యపై నుండఁడా?

తుకా—నిక్కమే; కాని మహాత్మా! రోగశయ్యకును, అంత్య శయ్యకును వ్యవధానము లేదా? ఆవ్యవధానమున—

గంగా—గంతులు వైచెదవు. సంతోషమే. నీవు లేనితటి వ్యాపారమున నష్టము వచ్చిన—

తుకా—(మందహాసమున) నేనిపు డింట దున్నమాత్రమున లాభమేవచ్చుచున్నదా?

గంగా—రాదా మరి! అడిగినవారికెల్ల నంగడిలోనున్న వస్తు వుల దానమొనరించిన లాభమేకదా! కాని, కాశరోగబాధితయగు నీపెద్దభార్య రుక్మ-ఋణదాతలు-జిజియా!

తుకా—హా హ్హా హ్హా! స్వామీ! ఎంతవెఱ్ఱివారలు!—

సీ. భవరోగవైద్యుండౌ పాండురంగండె యుండ
వెలఁది పుత్రుల రోగభీతి యేల ?
కర్మబద్ధంబులై కలిమిలేములు కల్గ
వాణిజ్యనాశంపుభయ మదేల ?
తనుదానె రక్షించుకొనలేనిజడుఁడు తా
'నాది' 'నే' ననుమోహ మందనేల ?
హరి, దేశజనని, సద్గురుఋణంబుల సైచు
చెనటి కీఋణబాధచింత యేల ?
(ప్రవేశ ౦ః జిజియా - వెనుకనుండి)

గీ. కాంత సమసిన శ్రీముక్తికాంత లేదె ?
ధనము నశియింప సత్కీర్తిధనము లేదె ?
విశ్వసేవయె నాదీక్ష; వెలఁది సుతుఁడు,
విశ్వసేవయె నావృత్తి ద్విజవరేణ్య !

జిజి—(చీపురుతో) ఆఁ! ఆఁ - అందఱును చావవలయునా! మూర్ఖులారా! పోయెదరా! లేదా! (రోహిదాస్. గంగాధర, జిజియా, రుక్మ, తుకారాం, మహదేవులు తప్ప నందఱును పోవుదురు)

తుకా—(గీతమందలి 'విశ్వసేవయెనాదీక్ష' యని చదువు చుండును.)

జిజి—(చెంత కేతెంచి) ఏమి ! వినుపించుచున్నదా ?

తుకా—గీ. 'విశ్వసేవయె నాదీక్ష - వెలఁదిసుతుఁడు' (జిజియాను చూచి దిగ్భ్రాంతుఁడై) దేవి - నీవా ! ఆఁ - విశ్వసేవయే - ఆఁ కాదు - నామిత్రులెల్ల రేరీ ? వారిని మనగృహమున కాహ్వానించి—

జిజి—సత్కరింపవలయునా ! అపుడే కొంతవఱకైనది. కాని పతిదేవుఁడుగారూ ! గోపీచందు బాకీ—

తుకా—వారు చాల భక్తులు దేవీ !—

జిజి—గోపీచందువద్ద వ్యాపారానికి గైగొన్న నాల్గువేల నిష్కములబాకీ—నాథా !

తుకా—అనవరతవిశ్వసేవాపరాయణులు జిజియా!

జిజి—రేపివ్వకున్న మరియాద నిలువదు. మనయాస్తినంతయు అమ్మిగైకొనును.

తుకా—నిరతస్వార్థత్యాగభూషితులు జిజియా!

జిజి—(తుకారాముభుజముమీఁద చేయివైచి యూఁపుచు) అంత యవివేకమా!

తుకా—దేవీ! నాకు—

జిజి—నాథా! మీకు బుద్ధి చాలదు.

గంగా—నిక్కముగ చాలదు, ఆఁ శేటుగారూ! మఱునాఁడు మీయింట జగద్గురు శ్రీమాన్స్వామీజీబాస్వాములవారికిగురుపూజ. జ్ఞాపకమున్నదా?

తుకా—భాగ్యము.

గంగా—గురుపూజావిధాన మెఱుంగుదువు కదా! వినుము! స్వాములవారివెంట నూర్గురుశిష్యు లుందురు. వారికి ఘృతశర్కరాదులతో సరసపక్వాన్నముల కర్మిష్ఠులగు తిరువైష్ణవులచే సిద్ధపఱుపవలయు. మఠపరివార మేఁబది- పరివారజనుల యాశ్రితులు నాల్గువందల జనులు-అశ్వములు రెండువందలు-గజము లేఁబది-డెబ్బది యొంటెలు-నూఁటయేబదియెడ్లు - దినమునకు వీనికన్నిఁటికిని మూఁడువందలవరహాలు కావలయును. పైన పాదపూజాకట్నము యోగ్యతాధీనము. ఇఁక నాస్థానవిద్వాంసుఁడనగు నాకట్న మెఱిఁగియేయుందువు కదా! ఒక్కవేయి నూటపదహార్లు! తరువాత తిరుదాసులు తిరుదాసదాసులు తిరుదాసదాసదాసులు—

మహా—తిరుగాడిదలు-తిరుకుక్కలు-ఉ-చెప్పఁడు. చాలించితి రేల?

గంగా—ఓయీ! కన్నులు కాన్పింపవా! శూద్రుఁడవై మఠాధిపతుల దూషింతువా?

మహా—ఏమయ్యా! శూద్రుఁడు శూద్రుఁ డనుచున్నావు! శూద్రుఁడు మానవుఁడు కాఁడా! వాని కింద్రియజ్ఞానము లేదా?

గీ. అవని, తిటిపెంపుతిండి సౌఖ్యంబు గాఅగి
హాయిగ భుజించి సోమరులై మనంగ
చదువు కలవారు సేయు మోసంబు గాక
ద్విజుల శూద్రుల హరియె కల్పింప లేదె!

గంగా—ఆ-పాకము ముదురుచున్నదే! తుకారామ్! నీయభి
ప్రాయమును నిదియేనా?

తుకా—క్షమింపుఁడు. ఒక్కమాట! సర్వసంగపరిత్యాగులగు
సన్న్యాసులకు జపతపాదులయందు శ్రద్ధ శూన్యము! బ్రహ్మజ్ఞానమ
న్ననో కలలోనివార్త! సాధనచతుష్టయసంపత్తియం దాసక్తియన్ననో
పూర్ణానుస్వారము! కాని, స్వామీ! సన్న్యాసులకు సపరివారభోగ
ములుమాత్రము కావలయునా?

గంగా—పండితునిబోలె ప్రజ్ఞావచనముల పలుకసాగితివి! నీవు
శాస్త్రముల నభ్యసించితివా? గురూపదేశ మందితివా లేక భాష్య
శాంతి యొనర్చితివా?

తుకా—ఆర్యా! జ్ఞానార్థకమగు విద్యయంతయు శాస్త్రాది
గ్రంథముల యందే యిమిడియున్నదా?

గంగా—అబ్బే! యెక్కడిది? రాళ్ళు చెట్లు గుట్టలు చచ్చిన
శవముల యందును యిమిడియున్నది. ఔనా?

తుకా—నిక్కముగ—సందియ మేల?

గంగా—భళి! శేటుగారూ! అయిన తాము రాళ్ళశాస్త్ర
పండితులా! ఏదీ? తాము చెట్లనుండి నేర్చినవిద్య?

తుకా—విందురా?

సీ. జాతిభేదము లేక జనుల కాశ్రయ మిచ్చి
సర్వసమత్వంబు చాటు తరులు!
తనువుపై మన కింతతమకంబు తగదంచు
చలి యెండ వానల సైఁచు గిరులు!
రేపు మాపటికంచు వాపోవవలదంచు
విహంగముల్ సంతుష్టివిద్య గఱపు!
జగము నిత్యము కాదు; సంసార మది భ్రాంతి
యని ప్రాణముల వీడి చనెడువారు!

గీ. 'నాది' 'నే' నను భ్రాంతి యనర్థ మంచు
నేడ్చు ప్రకృతిజనని బాష్పవృష్టిఁ దెలుపు
ప్రాణి సుజ్ఞాన మార్జింప ప్రకృతియొక టె
పాఠశాల! సద్గురుఁడు శ్రీపతియె కాఁడె?

గంగా—గురుద్రోహీ! నికృష్టా! వీరేనా నీగురువులు? కానిమ్ము! చచ్చినశవములనే పూజింతువఁట! ఇదే నీకు కులబహిష్కారశాపము! కులమునకు బాహిరుఁడవై - బంధుగులకు దూరుఁడవై - ఆపాండురంగనిపూజ కనర్హుఁడవై—

జిజి—ఏమయ్యా! బెదరింతువా! ఎప్పుడు బ్రాహ్మణులు స్వధర్మములకు దత్తాంజలి యొసంగి, పరకీయధర్మములు నాశ్రయించిరో యానాఁడే వారితేజశ్శక్తియు, వాక్శుద్ధియు నంతరించెను. సర్వప్రాణులకును నాపాండురంగఁడే జనకుఁడు! దైవము. అందఱిని యా పాండురంగఁడే సృజించెను!

రోహి—(సమీపించుచు) అమ్మా! చండాలురనుకూడ నా పాండురంగఁడే సృజియించెనా?

మహా—ఛీ! ఛీ! చండాలాధమా! ఇలుసొచ్చితివా! యింత యహంకారమా! అధమా—

రోహి—క్షమింపుఁడు. స్వామీ!—

ఉ. ఎవ్వఁడు పాండురంగవిభుఁ? డెచ్చట నుండు? జగంబునంతయున్
నివ్విధి పెంప నోంపఁ గత మెయ్యది? బంధుగు లెవ్వ? రాతనిన్
యెవ్వరు బ్రోచువారు? కుల మెయ్యది? పంచముఁడో? ద్విజుండొ? తా
నెవ్వఁడొ? వేఁడువాఁడ వచియింపరె! రంగని చేరుమార్గమున్!

తుకా—ఓయీ! మందభాగ్యుఁడా! (విగ్రహమును చూపుచు) అతఁడే పాండురంగఁడు - కాని నీవంటరానివాఁడవు—

గంగా—భళి! భళి! ఇది బ్రాహ్మణేతరమతనిర్ణయచంద్రిక! చచ్చినశవములనుండి నేర్చిన జ్ఞానముకాఁబోలు! బ్రాహ్మణు లేమి యధికులని యధిక్షేపించుశూద్రునకు పంచముఁడు పనికిరాఁడు.

మహా—ఓరీ—పోయెదవా! లేదా?

తుకా—మహాదేవా! ఆనిర్భాగ్యు నేలబాధింతువు?

మహా—నీ వేమి చెప్పునది ? పడియుండు మావల !—ఉఁ -

రుక్మి—కుమారా ! తండ్రి నవమానింతువా !

మహా—ఆహా ! యేమితండ్రి !—

గీ. ఆత్మకులగౌరవాదుల నట్టె వీడి,
స్వాభిమానంబు త్యజియించి, బంటుకరణి
పరులదాస్యంబు సలుపుచు, స్వత్వమెల్ల
ధరణి పాడుఁజేయు నితఁడు తండ్రి యగునె ?

రోహి—(విగ్రహమును గొని) ఇతఁడేనా రంగఁడు !

మహా—అఁ ఆఁ - చండాలాధమా ! పాండురంగవిగ్రహమును తాఁకితివా ! ఉదయమున నీవెక్కడ దాపరించితివిరా ! (మీఁదికిబోవ)

రోహి—అయ్యో ! అయ్యో ! క్షమింపుఁడు. మీశిక్షల భరించు శక్తియైన నా కీనాఁడు లేదు.

గీ. నాల్గుదినములనుండి యాహార మెఱుఁగ
పీడనున్నవి ప్రాణముల్ వేఁడికొందు;
క్రిముల పశు పక్షి మృగ కీటకములఁ గాంచు
కరుణ నావంతనను చూడ కలుష మగునె?

మహా—(కొట్టుచు) పారవేయు మావిగ్రహము నందు.

తుకా—(రుక్మను వీడి నిలిచి మనోసంఘర్షణాయాసమున) దుర్భరము, దైవమా! ఈమరంతావలోకనము దుర్భరము.

రోహి—అయ్యో! అయ్యో! (అని పోవుచుండ మహాదేవుఁడు కొట్టుచుండును)

తుకా—మూర్ఖా! (మహాదేవుని పట్టుకొని) నీవు నాతనయుఁడ వేనా, (త్రోయును. మహాదేవుఁడు క్రింద పడును. రోహిదాసు నిష్క్రమించును)

జిజి—ఆఁ ఆఁ! అవివేకీ! మూర్ఖా! కన్నకుమారునే చంపుదువా. (ఉత్తరీయమును బట్టి మెడ నులుముచు) నిన్నేమిచేసినను పాపము కలుగునా.

మహ—అబ్బ! అయ్యో! బాధ! పదులకై కుమారుల చంపు తండ్రులుందురా! కఠినాత్మా! సంతోషమాయెనా! నీకన్నులు చల్ల వడియెనా! అందఱిని చంపి సుఖముగ నుండఁదలఁచితివా?

గంగా—తుకారామ్! ఇది చచ్చినశవములశాస్త్రములో నేపరి చ్ఛేదము?

తుకా—ఇదియా! స్వామీ! సంసారభ్రాంతివిచ్ఛేదనపరిచ్ఛేదము! దారసుతాదు లనుమమకారలతలు ప్రుంచుపరిచ్ఛేదము.

గంగా—ఏమీ! యీతాడనములా?

తుకా—అవి తాడనములా! స్వామీ! తనువుపై నాకుఁగల మమకారరూపరోగమును బాప దయామతి నాసర్వేశ్వరుఁ డొసంగిన దివ్యౌషధరాజములు! మామకవిశ్వసేవామహోద్యమమున దేశమందలి ప్రజలబాధలఁ బాప ప్రయత్నించుటకుముందు బాధాస్వరూప మిట్టిదని యాసాధ్వి కల్పించిన యుపదేశసాధనములు. ఆత్మ శుద్ధికై దేహశుద్ధితో ప్రారంభించి నాతనయుఁడే నామోక్షసౌధమునకు నిర్మించిన సోపానములు!

జిజి—చాలు చాలు! ఈయుపన్యాసములు చాలించి యిఁక దుకాణమునకు వెడలవలదా? ప్రొద్దెక్కినది. (రుక్మతో) నిలిచితివేల దయ్యమా! ఊఁ—

రుక్మ—నాథా! పాపము! మీదేహ మెంత—

జిజి—అబ్బో! యెంతపతిభక్తి! అపరసావిత్రీదేవి! చాలు జగజంతా! గైకొమ్మాంబిందెను! ఊఁ! తీసుకొనవేల?

తుకా—రుక్మా!—

రుక్మ—నాథా!—

జిజి—(అనుకరించుచు) 'రుక్మా! నాథా.' ఏమిసరసము.

(అనుబంధము 3.)

య వ ని క ప డు ను.

దృశ్యము ౨.

సమయము: సూర్యోదయానంతరము 2 ఘడియలు.

(దేహూగ్రామమునందలి యొకవీధి—ప్రవేశము: పాండురంగ విగ్రహముతో రోహిదాసు.)

(అనుబంధము 4)

రోహి—రంగా! నన్ను తాఁకుటచే నీవు మైలవడితివి! అంటరానివాఁడ వైతివి! రంగా! నిన్నిఁక యెవ్వ రాదరింతురు? ఎవ్వరు పూజింతురు?

(ప్రవేశము; గంగాధరపంత్)

గంగా—ఓరీ! అధమా! యిదియేమి? యుదయమున నూరి వీథుల నూరేగుట కుపక్రమించితివి.

రోహి—స్వామీ! నామిత్రుఁడు చలికి తాళఁజాలక వణఁకు చుండ నిచ్చట వస్త్రములిచ్చు తావున్నదని విని వచ్చితిని.

గంగా—నీమిత్రుఁ డెవఁడు?

రోహి—నారంగఁడు?

గంగా—మూర్ఖా! నీరంగఁ డెవఁడు?

రోహి—నామాలరంగఁడు స్వామీ!

గంగా—అధమా! పాండురంగని మాలవానిఁ జేసితివా!

రోహి—క్షమింపుఁడు స్వామీ! మానవులే నన్ను తాఁకిన మాలవారగుదురని మీరనుటచే మిమ్ముల సృజించిన నీపాండురంగఁడు నన్ను తాఁకిన మాలవాఁడు కాఁడా?

గంగా—చాలు నిఁక! ఆవిగ్రహముతో నేమిచేసికొందువు?

రోహి—ఆడుకొందును. మాట్లాడుకొందును. కష్టసుఖముల చెప్పుకొందును. ప్రేమింతును. కోపింతును. మానవులందఱు నన్నేవగించినను, మానవాకృతినున్న యీపాండురంగఁడే నా మిత్రుఁడు. నాబంధువు నాస్వామి నాసేవకుఁడు—

గంగా—నీమొహము! నీతల! మూర్ఖా! పోమ్మావల! అదే! తుకారాం శేటుదుకాణము. (నిష్క్రమము)

రోహి—(పోవుచున్న గంగాధరునిఁ జూచుచు)

గీ. దేవుఁ డని నిన్నుఁ గొల్తు రీద్విజులు, రంగ!
ద్విజవరేణ్యులకే నీవు దేవుఁ డగుదొ?
ధరణి చండాలురకు కూడ దైవ మగుదా?
పంచములకు దైవమె లేఁడొ? పలుకుమయ్య!

(నిష్క్ర-మము.)

దృశ్యము 3.

తుకారాం దుకాణము.

(దుకాణమున నధివశించి తుకారాము పాడుచుండును. ప్రవేశము: పౌరులు కొందఱు దుకాణమునందలి వస్తువుల వెలనడిగియు తుకారాము పాడుచు ప్రత్యుత్తర మివ్వనందున తమకుతోఁచిన దండు పడవైచి కొందఱును, యేమియు నివ్వకయే కొందఱును, వస్తువుల గైకొని పోవుచుం దురు. దూరమున రోహిదాసు దీనిని చూచుచుండును)

తుకా— (అనుబంధము 5)

(ప్రవేశము: జోకాబాయి)

జోకా—శేటుగారూ!

తుకా—(త్రాసును తదేకదృష్టితో చూచుచు మౌనమున నుండును)

జోకా—తుకారామ్ శేటుగారూ!

(ప్రవేశము: గంగాధరపంతులు)

గంగా—తుకారామ్!

తుకా—(నిట్టూర్పువదలి) మఱియొకదినము! అల్లదే బాలభానుఁడు మానవజీవితగ్రంథమందలి మఱియొకపుట సుకృతమునకో సుకృతేతరకార్యాచరణోల్లేఖనమునకో సంసిద్ధముగ నున్నదని చాటుచున్నాడు! (క్షణము నిశ్చేష్టుఁడై తల పంకించి) చిత్రము! మాయ!! ఊహాతీతము!!

గీ. జననమందిన ప్రాణులు చావ నేల?
చచ్చువారుండ మఱియు నీజనన మేల?
త్రాసుగతి సృష్టిభేదంబు దాల్ప నేల?
శౌరి కీవిశ్వసంసారభార మేల?

జోకా—శేటుగారూ! మాకీపట్టువస్త్రములు కావలసియున్నవి.

తుకా—ఈపట్టువస్త్రములా?

గంగా—తుకారామ్! ఆపట్టువస్త్రములు మాగురువుగారికి కావలయును. వానికై యే స్వాములవారు నన్నంపిరి.

జోకా—వీలులేదు. వానికై నేను నిన్ననే వచ్చాను. అదీగాక మా కితఁడు బాకీ—

గంగా—ఏమీ! విధవకు విలువగలవస్త్రములు కావలయునా?

జోకా—కాదు - కాదు - సన్న్యాసికి జలతారువలువలు కావలయుకాఁబోలు! బ్రాహ్మణా! నే నెవ్వరో యెఱుఁగుదువా! కోటీశ్వరుఁడగు గోపీచందు తల్లిని!

గంగా—నే నెవ్వరో యెఱుంగుదువా! జగద్గురుమాస్వాజీ బాబ గారి మఠమున కాస్థానవిద్వాంసుఁడను.

జోకా—మీమఠము లన్నియు మముఁబోలు కోటీశ్వరుల దానధర్మాలపై నాధారపడియుండుట జ్ఞాపకము లేదుకాఁబోలు!

గంగా—మీభోగభాగ్యము లన్నియు మముఁబోలుభూసుర శ్రేష్ఠులయాశీర్వచనములపై నాధారపడియుండుట జ్ఞాపకము లేదు కాఁబోలు!

తుకా—ద్విజసత్తమా! అమ్మా! శాంతింపుఁడు! స్వామీ! భూసురులకు సత్వగుణముకదా యుండవలయు! ఎన్నిశాస్త్రములు చదివిననేమి? ఎన్నియజ్ఞయాగాదికర్మల నాచరించిననేమి? కామ క్రోధాదుల జయింపలేనివాఁడు—

గంగా—ఆఁ - ఆఁ! ఏమంటివి?

తుకా—అయిన - విలువగల వస్త్రధారణవిషయమున విధవ లును, సన్న్యాసులును సమానులే!

గంగా—మూర్ఖా! స్వాములవారిని విధవతో పోల్చితివా?

తుకా—ఆర్యా! ప్రాపంచికవిషయభోగములయం దంతియే కదా!

(ప్రవేశము: యిరువురు రాజభటులచే నీడ్వఁబడుచు, శృంఖలాబద్ధుఁడైన రామేశ్వరభట్టు)

రామే—ధర్మాత్ములారా! దాన మొనర్పరా!

తుకా—స్వామీ! అభివాదనములు! ఈశృంఖలము లేమి? తమ కీదుస్థితి యేల?

రామే—అయ్యా! ఈదీనునిచారిత్రము మిక్కిలి విషాదకరము. మాదిదక్షిణదేశము సంసారసాగరమున మునిఁగి, కన్నుఁ గానక, నేను పదివేలరూప్యముల ఋణపడితిని. ఋణదాత లాధనముకై రాజుచెంత నభియోగమును దెచ్చిరి. రాజాజ్ఞచే మాస్వత్వమంతయు ఋణదాతల యధీనమయ్యె. అప్పటికిని ఋణము తీఱనందున నన్నీ యయోమయశృంఖలముల బంధించి రాజభటుల కప్పగించిరి. ఈరీతి తిరిగి యాచనావృత్తిచే లభించిన ధనమును ఋణవిముక్తికై వీరి కొసంగుచున్నాఁడ! ఋణవిముక్తియగువఱ కిట్లే "గ్రామే కరాత్రిం, దిన మేకభుక్తం" మ్మనునట్లు భార్యాపుత్రులతో తిరుగుచున్నాఁడ!

తుకా—అయ్యో! వృద్ధులే! ఎంతకాలమునుండి యిట్లు తిరుగుచున్నారు?

రామే—పంద్రెండువత్సరములనుండి.

తుకా—అయ్యో! ఎంతకష్టము! (ధనపేటికను గొని)

గంగా—ఆఁ - ఆఁ! - తుకారామ్! నీకు పిచ్చివట్టినదా యేమి? ఆధనము నీయది కాదు. గోపీచందుగారిది గోపీచందు అప్పు తీర్చుటకై దుకాణమునందలి ధనము చాలకున్న - అభిమానైకధన యగు నీభార్య జిజియాబాయి తనపుట్టినింటివారిచ్చిన భూషణము లన్నియు నమ్మి నీ కిచ్చినధనము.

తుకా—అయిన?

జోకా—అయినా ?—నీకు మతి లేదా ? ఈదినము మా ఋణము తీర్చువాయిదా ! ఆఁగుము ! నే నిప్పుడే పోయి నీభార్యను పంపెద. నాకుమారుఁడును రాఁగలఁడు !

(నిష్క్రమము.)

గంగా—తుకారామ్ ! గోపీచందుబాకీపైక మిప్పు డివ్వకున్న మీవస్తువులన్నియు నమ్మియైనఁ గైకొనుదును ! తెలిసినదా ?

తుకా—అయిన ?

గంగా—మూర్ఖా ! పిదప నీవర్తకమునకు పెట్టుబడి నిచ్చువారు?

తుకా—స్వామీ ! లోకమున వర్తకములేనివా రందఱును చచ్చుచున్నారా !

గంగా—అయిన నో వైరాగ్యశిరోమణీ ! రేపు మీయంతటి గతి ?

తుకా—రేపా ?—ద్విజచంద్రమా !

గీ. తనువు, తనవారి వదలి, నిత్యంబు ప్రాణు
లెందొ ? యెచ్చటికో ? యెట్లొ ? యేగుచుండ
'రేపు రే' యంచు పలికెదు 'రేపు' వఱకు
బ్రదుకఁగలవార లెవ్వరో ? పలుకఁగలవె ?

గంగా—ఈ వేదాంతవచనములు కుక్షి నింపునా ?

తుకా—నిక్కమే. కాని - అదిగో !—

గీ. ఆకసంబున తిరుగు విహంగతతులు
మఱుదినంబున కని దాచుమంచసములు
కలవె ? వానికి ఋణ మిచ్చు ఘనులు కలరె ?
భుక్తి లేక చచ్చెడివారు భువినిగలరె ?

భటులారా ! ఇదియే మీ ఋణధనము. ఇఁక బాకీలేదుకదా ! పాప మీపాఱునివెంట తిరుగుచు చాలశ్రమ గైకొంటిరి ! ఇదియే యీధనము బహుమానముగఁ గైకొనుఁడు ! పాపము ! మీవస్త్రములు జీర్ణములైనవి. ఇవిగో యీనూతనవస్త్రములఁ గొని యథేచ్ఛఁ జనుఁడు. మీకు శుభం బగుఁగాక ! (భటులు రామేశ్వరభట్టుసంకె

లలఁ దీసి నమస్కరింప) ద్విజచంద్రమా ! మీ అప్పు తీఱినదికదా ! ఇదిగో యీ నూతనవస్త్రముల ధరింపుఁడు. ఈ ధనము గైకొని కుటుంబపోషణ మొనర్చికొనుఁడు.

రామే—అయ్యా ! నాయుదరపోషణకు—

తుకా—ఆఁ - నిక్కమే - మీరు నాకార్యభారము నంతయు నిర్వహించుచు మాసమున కిరువదినిష్కముల వేతనము గైకొనుఁడు.

రామే—ఆర్యా ! మీయుపకార మెన్నిజన్మములకుఁ దీర్పఁ గలను !—

తుకా—స్వామీ ! యిది యీపాండురంగని ధనము. పాండురంగస్వరూపులగు మీరు గైకొంటిరి. ఇందు నాయుపకృతి యేమున్నది ? ఉపకారమే యున్నదందురా ! యేదీ ? ఆశృంఖలముల నాకొసంగుఁడు !

రామే—(ఆశ్చర్యమున) ఏల ? (సంకెలల నొసంగును.)

గంగా—ధరించి యున్మాదవైద్యశాల కేగుటకు ! నీ కెందుకయ్యా !

(శృంఖలముల పేటికయందుంచుచుండ రామేశ్వరభట్టు పోవుచుండును.
వేఱొక వైపునుండి ప్రవేశము: జిజియా గోపీచందులు.)

తుకా—(పోవుచున్న రామేశ్వరుని చూచుచు) ఇఁక నేమియు బాకీ లేదుకదా ! ఋణము తీఱినదికదా ! ఇఁక సుఖముగ పోయి రండు !

గోపీ—జిజియాబాయిగారూ ! నేఁడుమాత్రము మాధనము సంపూర్ణముగఁ నిచ్చితీఱవలయు. తరువాత—

జిజి—అయ్యా ! సంపూర్ణముగ నాఱువేలనిష్కములను నిచ్చెదము !

గోపీ—అదీమాట ! వ్యవహారములో నెప్పుడు 'కరతలామలకన్యాయ'ము శ్రేష్ఠము.

జిజి—ఇదిగో! నాథా! యేదీ! ధనపేటిక!(చేతినుండి గ్రహించి) చందుగారూ! ఇదిగో! మీధనము! (చూడకయే సంకెలల నిచ్చును.)

గోపీ—ఆఁ- ఆఁ- యిదియేమి? (సంకెలలు క్రిందఁబడును.)

జిజి—ఆఁ- నాధా! నాథా!! ఏదీ! ఏదీ ధనము!

తుకా—(క్రిందపడిసంకెలలఁ జూచుచు) ధనమా! బంధనమా! దియే పశ్న!

గోపీ—మోసము! మోసము! ఇదియంతయు మాధన మపహ ంచుటకై పన్నినతంత్రము! అంతయు 'పయోముఖవిషకుంభన్యా య"ము! నమ్మము. ఏవీ పద్దుపుస్తకములు! (అంగడినంతయు చూచి) లేవు! చిఠాఆవర్జపుస్తకములు లేవు. తుకారామ్! పద్దుపుస్తకముల నాచి దివాలాతీయుటకు యత్నించుచున్నాఁడవా?

తుకా—సోదరా! నీ కేపద్దు కావలయును?

గోపీ—నాకా? నీలాభముపద్దు-ఖర్చుపద్దు- నిలువధనముపద్దు.

తుకా—ఇవిగో—

సీ. సంసారమను పణ్యశాలలో దినమెల్ల
జనులుసంపాదించు 'ధనము' పద్దు!
పాపపుణ్యంబులన్ వస్తు లమ్మిన వచ్చు
ప్రతిఫలరూపలాభంపుపద్దు;
మ మ్మెందు సృజియించి మమతనారయుతండి
హరి, పెట్టుబడి కిచ్చు నప్పుపద్దు;
తుదిపయనంపు నయ్యెదనున ప్రాణులు
వెనువెంటఁ గొనిపోవు ధనముపద్దు;

గీ. నాకు, నీకును, సర్వజీవాళి కవని
కర్మఋణశేషమును దీర్చుగతినిఁ దెల్పు
భవ్యరోజు, చిఠాయు, నావర్జ యగుచు
పొల్చు శ్రీభగవద్గీతపొత్త మిదియె!

(భగవద్గీతపొత్తమును చూపును.)

గోపీ—మూర్ఖా! నిన్నున్మాదవైద్యాలయమున కంపవల యునా? కారాగారమున కంపవలయునా? నీవు చోరుఁడవు! నీజన్మమే ఋణమయము!

తుకా—సత్యము!

గోపీ—నీవు పుట్టిపెరుఁగుట ఋణమునందే- నీనిలువెల్ల ఋణమయము!

తుకా—నిక్కువము.

గోపీ—నీవు- నీవంశము- అంతయు ఋణమయమే!

తుకా—సత్యమే. కాని, సోదరా! నీకుమాత్రము ఋణము లేదా?

గోపీ—ఏమీ! కోటీశ్వరుఁడనగు నాకు ఋణమా?

తుకా—ఔను. నీకు, నీవారికి- నీవంశమున యందఱికిని ఋణము లేదా?

గోపీ—నీకు మతి లేదా? "స్వదీపచుంబనన్యాయ"ముననాకు ఋణమున్నదందువా!—

తుకా—గీ. జనన మందుచే తొలిజన్మఋణముఁ దీర్చ!
మనుట, గురు మాతృ పితృ దేశఋణములందు
నరయ మరణంబు ఋణశేష మనుభవింప;
ఋణము లేకున్న జన్మమే మనకు లేదు!

గోపీ—మూర్ఖా! "పాటచ్చరయామికన్యాయ"మున యేమి చేసినను చెల్లునని తలఁచితివా? మనది 'వాలకర్కటకన్యాయ' మని యెఱుంగవా?

తుకా—కోపింపకుము! నీఋణధనము నాపాండురంగని కిచ్చితివి. ఆ పాండురంగఁడే నీ కొసఁగఁగలఁడు!

గోపీ—ఆపాండురంగఁ డొకదొంగ - నీవొకమోసగాఁడవు!

రోహి—(ప్రత్యక్షమునకు వచ్చి) కాఁడు స్వామీ! మారంగఁ డెన్నటికిని దొంగ కాఁడు! సాక్ష్య మేల? అడుగుఁడు! మా రంగఁడిందే యున్నాఁడుకదా! అడుగుఁడు! (రంగని విగ్రహమును క్రింద

నుంచి) రంగా! నిన్ను నిందించుటమాత్రము విని నే నైపఁజాలనయ్యా! నీవు దొంగవఁట! కాదుకదా! చెప్పుము. ఆతనిధనము గైకొనియేయున్న యిచ్చివేయుము. మోస మొనర్పరాదు! తప్పు సుమా! అయ్యా! మారంగఁడు దొంగ కాఁడు - అడుగుఁడు!

తుకా—అడుగుఁడు!

గోపీ—అడుగవలయునా? చండాలాధమా! ఏమిచేయుదమా యని 'దధిబ్రీహి' న్యాయమున తల్లడిలుచుండ, మాకు 'దగ్ధపదమార్జాల'న్యాయమున తీర్పుచెప్పెదవా? నీవును నీరంగఁడును (విగ్రహమును చేతపట్టుకొనును) ఆఁ - ఆఁ - అబ్బా! యిదియేమి! అయ్యో, జిజియాబాయిగారూ!

జిజి—గోపీచందుగారూ! ఏమి? మీధనము!—

గోపీ—అబ్బా! నాహస్తము - విగ్రహము - నాప్రాణముల హరించుచున్నది! - బాధ!—

రోహి—అడుగుఁడు!

తుకా—అడుగుఁడు!

జిజి—ఇదియు మీపనియేనా? ఆగుఁడు! చందుగారూ! నే వదలించెద (విగ్రహమును పట్టుకొని) ఆఁ - ఆఁ - యిది యేమి యద్భుతము! అబ్బ! బాధ! కరము విగ్రహమును వదలి రాకున్నది.

తుకా—హే లీలామానుషవిగ్రహా! యిది నీలీలయా! లేక యైంద్రజాలికమాయామహిమయా?

రోహి—అడుగుఁడు! అయినదా!

గీ. కలుగ దావంతకలుష మీఘనునియందు;
చాలు, సంతసించితి, కోప మేలనయ్య!
ద్విజుల కైవడి నోరుల బాధింపరాదు;
వదలి రావయ్య! నను చేర పాండురంగ!

(జిజియా గోష్ఠీ చంగులహస్తములు విగ్రహమును వదలి బాధా విముక్తము లగును. అంద ఱాశ్చర్యచకితు లగుదురు.)

తుకా—హే తుకారామనామకభక్తశేఖరా! త్యాగమూర్తి యనియు, విశ్వసేవాపరాయణుఁ డనియు గర్వించు నీకు, చక్కని యుపదేశమే లభించినదా! మూర్ఖునకు - శాస్త్రపరిచయగంధమైన నెఱుంగనిజడు నకు, దుర్గంధపూరితుఁడగు నీయంటరానివానికున్న దృఢభక్తియందు శతాంశమైన నీకు లేదుకదా! బ్రాహ్మణేంద్రా! 'గురూపదేశ మంది తివా?' యని ప్రశ్నించితిరి! గర్వాంధకారమున కన్నుఁగానక గురూప దేశ మనవసరమంటిని! అపచార మొనర్చితి! క్షమింపుఁడు!

గంగా—ఇపుడు బుద్ధిమంతుఁడవు! గురుపూజ యొనర్తువా? మా మాస్వాజీబాబాగారి కేనా?

తుకా—కాదు స్వామీ! యిదిగో - (రోహిదాసుచెంతకు పోఁబోవ)

జిజి—(ఆఁపుచు) ఆఁ - ఆఁ! మతి లేదా? చండాలునకు నమస్కారమా!

తుకా—బేలా! భక్తబృందావనమున జాతిమతవివక్షుతలకు తావు కలదా? ఆశంకరభగవత్పాదాచార్యుఁడే—

"శ్లో. బ్రహ్మైవాహ మిదం జగచ్చసకలం చిన్మాత్రవిస్తారితం
సర్వం చైత దవిద్యయా, త్రిగుణయా, సేయం మయాకల్పితం
ఇత్థం యస్య దృఢామతిస్సుఖతరే నిత్యే పరే నిర్మలే
చండాలోస్తు సతుద్విజోస్తుగురు రిత్యేషా మనీషా మమ!"

(రోహిదాసుచెంతమోకరిల్లును. రోహిదాసు స్తబ్ధుఁడగును. గంగాధరాదులాశ్చర్యకోపచకితులై చూచుచుందురు.)

యవనిక పడును.

శ్రీ రాజరాజేశ్వర్యైనమః — శ్రీ సుబ్రహ్మణ్యాయనమః.

భక్తతుకారామ్.

ద్వితీయాంకము

దృశ్యము: ౧

సమయము:—అపరాహ్ణము.

(గోపీచందు గృహసమీప ప్రదేశము. ప్రవేశము: శంభాజి)

శంభా—లోకమున కొందఱు తమకార్యకరణమునెడ నెట్టి ప్రాజ్ఞతను ప్రకటించినను తమకాంతలయెడ మాఱువలుక నోడుచుందురు. అందును నాకాంత రూపవతియు విద్యావతియు నగునేని, పురుషుఁడు తనవ్యక్తిత్వమును తొలఁగి యాతన్విపాదదాసుఁడగు ననుటకు సందియము లేదు! దీనికి కోటీశ్వరుఁడగు గోపీచందే తార్కాణము అదిగో చందుగారింట నున్నారు!

(నిష్క్రమము)

(యవనిక నెత్త చందుగారిగృహమునందలి యొకగది. గోపీచందు తనవిలాసము నద్దములో చూచుకొనుచు నుపవేశించియుండును.)

(ప్రవేశము: శంభాజి)

శంభా—శేటుగారు!

గోపీ—(ముఖభావమును మార్చుటకు ప్రయత్నించుచు) అది ప్రణయకోపమున గంభీరభావమును సూచించుచున్నది. అందును, కనుల నించుక యరమోడ్చి, క్రేఁగంటిచూడ్కులు, పెదవులదర పరిఢించిన శృంగారరసము వెల్లివిరియుననుటకు సందియములేదు. దీని

నేన్యాయ మనవలయు! సుధార్ద్రహరిద్రాన్యాయమా! ఊఁ- అయ స్కాంతసూచీన్యాయమా! ఛీఛీ! కాదు- ప్రణయనీప్రియానురాగ న్యాయమా!

శంభా—చందుగారూ!

గోపీ—ఆఁ! శంభాజీ! బాకీమొత్తము నిచ్చుటకా? ఆఁ- అది యుకాదు- దీని నేమిన్యాయమనిన బాగుండును? దర్వీపాకరసన్యాయమా! కాదు- కాదు!

శంభా—ఇదిగో చందుగారూ! మీఋణధనము! ఒక్కయుప కారము- వడ్డీ యించుక—

గోపీ—వీలులేదు. వడ్డీ మానుట మాజాతకములో వ్రాయని పని! మనదంతయు శార్దూలహరిణన్యాయము! కృపణధనన్యాయము! పోయి మాగుమాస్తాకు చెల్లింపుము. (ముఖభావమును మార్చును) ఇది విప్రలంబశృంగారమును సూచించుభావము. ప్రతాపరుద్రీయము. వెడలుము, శంభాజీ! ఆఁ-మాట! నీకు సందేహన్యాయము తెలియునా?

శంభా—(ఆశ్చర్యమున) ఎందుకు?

గోపీ—నమాతుః పరదేవతా! మనదేశమున తల్లియే గృహమున కధికారిణి! ఔనా? అందును తల్లియే స్వత్వమున కంతయు నధికారిణి యైనచో కుమారునివిషయము సంపూర్ణముగ నంగనాపూర్వన్యాయమే! ఇఁక రెండవకష్టము: విద్యావతియగు భార్య! వింటివా! శంభాజీ! పద్దులు వ్రాయుటకును, పద్యములు వ్రాయుటకును కల యిక తక్కువ. ఈరెండును నొకనికే సంప్రాప్తమైన నేన్యాయమగును?

శంభా—చందుగారూ!

గోపీ—మతిభ్రమణన్యాయమా? లేక గేహేశూరన్యాయమా.

శంభా—చందుగారూ! విద్యావతియగు భార్యతో విమలసరస సల్లాపముల నానందింప శాస్త్రజ్ఞానాభావమునతన విద్వత్కవుల

యుపదేశమున, విశేషపరిశ్రమచే కంఠస్థమొనర్చిన యీన్యాయశస్త్రములనాపై ప్రయోగించిన భరించుశక్తి యుండవలదా? ఇదిగో మీ ద్రవ్యము! ఇంచుక వడ్డీ—

గోపీ—మూర్ఖా! పొమ్ము! తెలియదా? మనది భల్లూకముష్టి న్యాయము!

శంభా—చందుగారూ!

గోపీ—లాభము లేదు. వంధ్యాపుత్రన్యాయము-

శంభా—మహాశయా!

గోపీ—మాట్లాడితివా? గగనకుసుమన్యాయము.

శంభా—ఆర్యా!-

గోపీ—ఇంకను మాట్లాడిన సందిగ్ధన్యాయము. గతజలసేతుబంధనన్యాయము. పిష్టపేషణన్యాయము. ఆరంభశూరన్యాయము. అప్రసక్తనిషేధన్యాయము. కాకతాళీయము. అవ్యాపారవ్యాపారన్యాయము. కంబళభోజనన్యాయము. రండాగర్భన్యాయము!

(శంభాజీ వెడలును. న్యాయముల చదువుచు గోపీచందాతని వెంట వెడలును.)

(ప్రవేశము: జోకాబాయి)

జోకా—(వత్తులబుట్ట ముందిడుకొని—అనుబంధము 6)

(పునః ప్రవేశము: గోపీచందు)

జోకా—అబ్బాయీ! గోపీ! నే నీకాంపురము చేయలేను ఏమికాంపుర మిది నామొహంకాపురం!

గోపీ—అమ్మా! చిన్నతనము. పెద్దదానవు. ఏదో 'మణిసూత్రన్యాయ'మున—

జోకా—అదికాదురాగోపీ! ఆడదాని కింతయీరడియేంటరా? అబ్బో! రాణీసాహేబాగారికి తెల్లవారింది మొదలు సాయంత్రందాకా అలంకారముతోనే సరిపోతుంది. దానమ్మకడుపుచల్లగాను—అదే

మలంకారమురా నాయనా! ఇది సంసారి కాని సాని కాదే. అదిగో వస్తోంది. రానీ—యీాదిన మేదోయొకటి తేలితీరాలి—

(ప్రవేశము: నీళ; పుస్తకమును చూచుచు - యోచనతో)

నీళ—గీ. లలితశ్రీరాగకళల కోయిలలు పాడు
మహితగీతార్థమాధురీమహిమ యేమొ?
తనువు మఱపించి, సుప్రేమ జనుల నెల్ల
మోహసమ్మోదజలరాసి ముంప నేల?

గోపీ—నీళీ! ఏ మాపుస్తకము?

నీళ—(ఆఁపి - మగని చూచుచు) నాపేరు నీళాబాయి.

జోకా—ఆఁ - అల్లాగా! చివరకు 'శ్రీమతి' 'గారు' 'రాణీ సాహేబా' అనికూడా లేదూ?

గోపీ—నీళా! అది యేమిపుస్తకము? చిత్తాయా! ఆవర్జయా? కార్యార్థిన్యాయమున నడుగుచున్నాను.

నీళ—ఇదియా! నేను రచించుచున్న 'శృంగారమోహసుధాంబుధి' యనుగ్రంథరాజము.

జోకా—అమ్మబాబోయి! అంట్లుతోముకొను ఆడాళ్ళకు గ్రంథాలే! కవిత్వాలో అది యే వల్లకాడు అత్వాలో? అమ్మయొ్యా! యింకేమైన ఉందా?—

నీళ—(మందహాసమున) 'పంది బురద మెచ్చు పన్నీరు మెచ్చునా!' యని వేమన నుడివినట్లున్నది. కాని - నాథా! మీారిపుడు పండితులు కదా!

గోపీ—ఆఁ - విద్యార్థిన్యాయమున—

నీళ—దీని నేన్యాయమనిన సరిపోవును?

గోపీ—దీనినా?-'గర్దభచందనన్యాయము'; 'దివాంధన్యాయ' మనినకూడ సరిపోవును.

నీళ—అందఱికిని యిష్టమైనపవలు గుడ్లగూబకుమాత్ర మయిష్ట మనునట్లుకదా ! ఔను. సంతోషము. కాని వింటిరా ? ఇది పద్దులు వ్రాయుట కాదు - భవ్యతరగంగాలహరినిబోలు యనర్గళకవితాధార-విందురా ?

గోపీ—విందును - కాని - 'బధిరశంఖన్యాయ'ముననా ?

నీళ—వినుఁడు.

శా. రంగోజ్జృంభదనంగరాజ్యకలితారంభుల్, సురంభోరు, లా
పాంగాకల్పితభక్తిచే విభుల తా భావించి సేవింతు రా
శృంగారాంచితసుందరీత్వరమ నాస్తిక్యంబుచే స్వీయహృ
ద్రంగంబందున పూజసేతు రువిదల్ దైవంబుగా భర్తలన్ !

జోకా—పొయ్యాయిరాబాబు!—మన్నుగొట్టుకపొయ్యాయి, మనవంశమర్యాదలన్నీ—

గోపీ—ఆఁ - 'కరికపిత్థన్యాయముననే'—

జోకా—దీనిమూలాన్ని.

నీళ—అదిగో ! 'దాన్ని - దీన్ని' అని యనవలదని నే నెన్ని మాఱులు చెప్పలేదు ? నేను పశువును కాను; పక్షిని కాను—కవయిత్రిని - జమీందారుపుత్రికను.

జోకా—అదేరాబాబూ ! మాకొంప ముంచేది. జమీందారు యింటిపిల్ల వద్దురాబాబూ అని మొత్తుకుంటే విన్నావూ ? "వియ్యమునకు, కయ్యమునకు, నెయ్యమునకు సమత వలయు" నని యూరక నెట్టివెంగళప్పై వ్రాశాడా ! ఏ జమీందారుపుత్రికతోనో చీవాట్లు తిని మఱీ వ్రాసుంటాడు, (నీళ సుఖాసనమున నుపవేశింప) ఆఁ-ఆఁ!-మగనియెదుట కూర్చోటమే !—గోపీ !—మాట్లాడవేం ? అడుగు—ఊఁ—

గోపీ—అమ్మా ! అడిగెదను. యిదిగో - హుమ్ ! (గొంతుక సవరించుకొనుచు) నీళా ! ఆఁ- ఆఁ - నీవు - ఆఁ - ఆఁ - అట్లు—

జోకా—(గోపిని అనుకరించుచు) ఆఁ - ఆఁ - నీళా! - నీవు- ఆఁ - ఆఁ - అట్లు.

గోపీ—అతిపరిచయాదవజ్ఞత యనున "ట్లతిపరిచయన్యాయ" మున గర్వించి "యణకులాచలన్యాయ"మున యంతర మెఱుంగక, "అంధగోలాంగూలన్యాయ"మున—

జోజా—నీమొహం న్యాయమున - చచ్చు పెద్దమ్మ! ఈ వెధవ న్యాయా లెక్కడ దాపరించాయిరా నీకు ?-ఏదీ! చక్కఁగ నిలుము. గోపీచం దట్లొనర్చ) నే చెప్పినట్లు చెప్పుము. నీళా!

గోపీ—నీళా!

జోకా—నీకు మర్యాద తెలియునా?

గోపీ—నీకు మర్యాద తెలియునా?

జోకా—నీకు బుద్ధి లేదా—

గోపీ—నీకు బుద్ధి లేదా—

(ప్రవేశము: రామేశ్వరభట్టు)

జోకా—నాకు కాదు నీకు.

గోపీ—(దాని నేయనును)

జోకా—ఛీ!—నోరుమూయుము

రామే—అపూర్వపాత్రక్రమము! నీళాబాయిగారు! గ్రంథము సంపూర్ణమైనదా? ఏదీ? ఒక్క పద్యరత్నము—

నీళ—(గ్రంథమునుండి చదువును)

మ. "లసదుద్దీపనతావలం బనఘనోల్లాసంబుమై, మన్మథా
నిశపక్వాంచితమై, విలాసవికసచ్ఛృంగారుభృంగాదున
ద్రసభూయిష్ఠము నై, మనోజసుఖమోదానందసామ్రాజ్య మీ
వసుధన్ గూర్చినభర్తృభక్తి యదియే బ్రహ్మైకసాయుజ్యమౌ!"

రామే—భళి! భళి! అమృతోపమానమైన కవిత! ఆహా! మిముఁబోలువిదుషీమణిని, సాధ్వీలలామను, కవయిత్రిని, సౌందర్యవతిని గాంచుటచే భరతమాతయే! ధన్య యయ్యె!

జోకా—బాబూ! నాకోడలిసౌందర్యము, సాధ్వీత్వముయొక్క ప్రసంగము నీకెందుకు నాయనా? నీవేమి అర్చేవాఁడా? తీర్చేవాఁడా?

రామే—ఆగ్రహింపకుఁడు. ఈ మహిళారత్నమును నే నెఱుంగుదును.

గోపీ—ఆఁ - స్థాలీపులాకన్యాయముననా! - కార్యకారణ న్యాయముననా?—అదియే ప్రశ్న?

రామే—ఆయమ సౌజన్యము—విశ్వప్రేమ -

జోకా—చాలు బాబూ! చాలు. ఊరియాఁడవాండ్ర సౌశీల్యము సౌందర్యము బట్టిపట్టి పొగడుటయేనా నీయుద్యోగం? అందఱి సంసారపుగొడవలు నీకేకావాలీ? నీయింటనీ కాఁడాళ్ళు లేరూ!—

నీళ—ఏమిమర్యాదయిది?—

రామే—అనవింపకు నీళాబాయిగారు! నాకు కోపముకలుగదు. శాంతమే నాకు లేకున్న యుద్ధవాంశసంభూతుఁడని జనులెల్ల పొగడుచున్న తుకారాం శేటు చెంత దివానుగనుందునా? జగద్గురుమాస్వామీ బాబాగారి యనుగ్రహపాత్రుఁడనై "రాజమాన్య, సనాతనధర్మప్రతిష్ఠాపనాచార్య" బిరుదాంచితుఁడనై, లోకోద్ధరణమే దీక్షగా హైందవ మతోద్ధరణమహాకార్యభారమును వహింతునా? జోకాబాయిగారూ! మీమూర్ఖ్యమునకు నాకు నవ్వువచ్చుచున్నది.

జోకా—ఆఁ ఏడుపు కాదూ?

రామే—ఏడుపుకూడాను. ఏమందురా? మనదేశమున స్త్రీలందఱును యెన్నఁడో నాగరకతలేని పూర్వకాలమున నేర్పఱుపఁబడిన యాచారములఁ బట్టుకొని దేవులాడుచున్నారు! సాక్షాత్ వసిష్ఠులవారేమన్నారు? 'ఇమే ధర్మాః మయా ప్రోక్తాః దేశకాలపాత్ర విరోధేనయా" జోకాబాయిగారూ! ఆఁడువారన నేమనుకొంటిరి?—

గోపీ—పురుషులకు భార్యలని—బీజాంకురన్యాయము—

రామే—వినోదము లేక, విహార మెఱయక, విద్య నెఱుంగని పురుషులసేవకై నిర్మింపఁబడిన దానిసలని తలంచితిరా?

జోకా—కాదు బాబూ! అలంకారం చేసుకొని, పనిపాటలు మాని, ప్రణయగీతాలు చదువు పసిఁడిబొమ్మలు—

నీళ—కారు- వారు మృగములు కారు- పశువులు కారు- వారు గృహలక్ష్ములు!- అర్ధాంగినులు- సహధర్మచారిణులు- స్వార్ధత్యాగైకశీలలు- వారిహృదయములు మిక్కిలి కోమలములు- మనోజ్ఞములు! పుత్రపుత్రికలకు విద్యాసద్గుణముల బోధించి, శౌర్యసాహసాదులఁగఱపి, దేశమాతపాదారవిందములకు, శౌర్యధైర్యసాహస విద్యానిపుణులగు పుత్రుల, ధీరచారిత్రలగు పుత్రికల నర్పించి, దేశమును, సంఘమును నుద్ధరించువారు—

రామే—ఆఁడువారే—

నీళ—పరమేశ్వరు సృష్టిసౌందర్యచాతురిని చాటుచు, ప్రేమ పరోపకారత్యాగముల కాచారిణులై. సంపూర్ణవికాసమున నలరారు దివ్యతరకుసుమరాజములఁ బోలె, ధరించువారికిని, చూపఱకును, మనోహరసౌశీల్యసద్గుణసౌరభమకరందబిందుసంసేచనమున నానంద మొసంగువారు—

రామే—ఆఁడువారే—

జోకా—అమ్మతల్లీ! గ్రుక్కతిరుగకుండ యెంతయుపన్యాసము చదివితివే!—

రామే—అదియే యాదర్శము. మానవతీమణీ! అదియే యీ రామేశ్వరభట్టు జీవితరహస్యము. అదియే—

జోకా—చాల గొప్పవారు స్వామీ! తెలియ కడుగుతాను. కోపము వలదు. శాంతమున మీ రా శ్రీరాముఁని చంపిపుట్టితిరి కదా! అయితే, స్వామీ! కాన్పించినకాంతలవెంబడినెల్ల కాలుసేతు లరిగేలా తిరగటం మతోద్ధారానికే? అత్తమామల ధిక్కరించి, మగనిముఖము

నకు మసిబూసి పరమానిసివెంట తిరగటం ఃసతోద్ధారానికే? చాలు బాబూ! మీకొక నమస్కారము—మీమతోద్ధారాని కొకనమస్కారం—

గోపీ—అదీమాట. ఇంకొక పదినమస్కారముల నిమ్ము-నష్ట మేమున్నది? శుష్కోపచారన్యాయము.

జోశా—మీమతోద్ధారధర్మదీక్ష మాకక్కఱలేదు— మీ ధర్మమూ మాకక్కఱలేదు—దానికొఱకు మీరు మాయింటికి రావటం అక్కఱలేదు.

నీళ—చూచితే ద్విజచంద్రమా! ఈమార్గ్యమునకు మేఱయున్నదా? 'విద్వానేవ విజానాతి విద్వజ్జనపరిశ్రమం"—

గోపీ—"నహి వంధ్యా విజానాతి గుర్వీం ప్రసవవేదనాం"—

నీళ—అందును గొప్పవారింటి యాఁడుపడుచునగు నా కెంత యవమన?-

జోశా—వెధవగొప్పతనము మండిపోను—ఇదెక్కడి గొప్ప తనమే? మగఁడు లేదు, మర్యాద లేదు—మంచిలేదు, చెడ్డలేదు—నీయిష్టంవచ్చినట్లు చేయటం గొప్పతనమా? రమ్మను నీతల్లితండ్రుల్ని ఇదేనా గొప్పయింటియాఁడుపడుచు లక్షణమని సాగతీసి అడుగుతా! నీతల్లి యిలా చేసిందా? నీ అప్పచెల్లెండ్లు—

నీళ—అక్కటకటా! నేను చాలక నాతల్లిదండ్రులు సైతము నిందకు పాత్రులగుచున్నారే!- రండు- పంతుగారూ!—

గోపీ.—నీళా! ఎక్కడికి?

నీళ—నిరంతరకవితారణ్యసంచార సంజనితమనోఖేద మపనయింప యుద్యానవనవిహారమునకు—

జోశా—అమ్మో! అమ్మయ్యో! విహారమే? ఒరేయి మొద్దు పీనుఁగా! పలుకవేరా? అనాదిగ వచ్చు యాచారములన్నీ మట్టిలో కలిపి, యలంకారము చేసుకొని యూరివీధుల యాఁడుది కన్నవారిలో

యూరేఁకుచుండ, మగఁడు ముసుఁగువేసుకొని మూల కూర్చొ్చివ
సిందే! ఊఁ- అడగవేం?

గోపీ—అమ్మా! యిదిగో అడిగెద! యిరువదిన్యాయములతో
నడిగెద!

నీళ—రండు పంతుగారూ!

జోకా—ఓసీ! గడప దాఁటితివా నుళ్ళా నాఁయమ్మం తొక్క
టానికి వీలులేదు.

నీళ—ఔనా! నిక్కమా! యింట యీయమ యాజ్ఞయేనా

జోకా— కాక నీదా? ఆస్తి అంతా నాది—

గోపీ—నీళా! అత్తయాజ్ఞాపింపఁదగినస్థానమున నున్నది ఏదో
మనము 'ఘటీయంత్రన్యాయమున'—

జోకా—మాట్లాడకుము వెఱ్ఱిపీనుఁగా! (నీళతో) అధికప్రసంగ
ములు మాని కుక్కినపేనులా పడియుంటివా సరి—

నీళ—ఔనా! నేను మఱల రాకూడదా?

గోపీ—చూడు- నీళా! నాస్థితి "తులాదండన్యాయము". వి
లేక "విపరీతిషేధన్యాయము"న—

నీళ—నేను మీయర్థాంగిని కానా?

గోపీ—ఔను- 'చంద్రచంద్రికాన్యాయము?

జోకా—తల్లియే పరదేవత కాదా గోపీ?

గోపీ—నిక్కము, నిక్కము. వేదప్రమాణన్యాయము.

నీళ—నామాట పాటింపరా?

గోపీ—తప్పక- అడుగవలయునా? కరతలామలకన్యాయవ
కాదా?

జోకా—తల్లియాజ్ఞ గోపీ!

గోపీ—చెప్పవలయునా? అది సంపూర్ణముగ పరివేషనా
యమే!

నీళ—అయిన మీాప్రేయసి?-

—ఔను- ఔను- నీరక్షీరన్యాయము.

—అన్నిటికిని ఔనేమి సీతల? రక్షించుటకి—

—(పోవుచు) పోవుదునా?

—(వలదని సంజ్ఞచేయు)

—పడియుండు మూరక-పొమ్మా! రా గోపీ!- (లోని

—'నమాతుః పరదేవతా!' అని తల్లి యిటు! 'భార్యా శరీరపోషణం' అని భార్య యిటు— యిపు డేమన్నను విచిత్రన్యాయము" కావున కర్తవ్య మిపుడు "భిత్తిబిడా ం'? లేక- అమ్మా! యిది యేమిన్యాయము?

—నా మొహంన్యాయం, చచ్చుపెద్దమ్మా! రా! ఓసీ-

—ఆః- ఈః- అబలలనిన యింత యూరడియా?

(అనుబంధము 7) (నిష్క్రమణము.)

యవనిక పడును.

దృశ్యము: ౨.

సమయము: సూర్యాస్తమయము.

(మోహాంతవనము: పచ్చికపైపరుండి, రెండుచేతులపై శిరముంచి నేలపైనున్న పాండురంగవిగ్రహము నొక్కమాఱును,యస్తం గడగు భానుని యొక్కమాఱును పరికించుచు రోహిదాసు.)

క్రమముఁ దప్పక మింట ప్రతిదినంబును భానుఁ
డుదయాస్తమయముల నొందనేల?
గగనంబునకు కాంతి కైసేయుతారకల్
పవలుమాత్రము దాఁగుభంగి యేల?
క్షణమైన విశ్రాంతి గనక తా పవనుండు
జీవకోటిని బ్రోవ పీవ నేల?

అనిశంబు కలకలధ్వనుల నవ్వుచు నదీ
సలిలముల్ ప్రవహించుచంద మేల?

గీ. ప్రకృతిలో నెందుఁ జూచిన ప్రాణులందు
ధనవిభవమతజాతిభేదంబు లేల?
ఎవనియాజ్ఞానుబద్ధమో? యెవఁడు ప్రభువొ?
హేతు వున్నదో? సృష్టి నిర్హేతుకంబొ?

కడుపార భుజించితివా? రంగా! ఆఁకలి లేదుకదా. సిగ్గువలదు; తినుము! ఎంతదొంగవు- నాయనా! ఇంతవఱకును పెట్టనివెలుఁగై, బంగరుకిరణములచే నీకు నూతనగాంతి నొసంగిన యా సూర్యుని నీవే సృజించితివఁట! కాని, యాఁకలియున్నదని వచింపఁజాలవుగా? నేఁడు దయమున పాప మాతఁడు ధనమడుగ పట్టువదలక బాధించితివి. నేను వారు నిన్నేమైన శిక్షింతురేమో యని పిలిచినంతనే యేమియు తెలి యని వానివోలె నాచెంతకు వచ్చితివి—ఎవ రావచ్చినది? రమ్ము! రంగా! వారికంటఁ బడితిమా! నీకును నాకును దేహశుద్ధి తప్పదు. అది నీతప్పే-వెఱ్ఱివాఁడా! అంటరానివారి నేల సృజించితివి?

(మఱుఁగున దాఁగును. ప్రవేశము: నీళ. రామేశ్వరభట్టు)

రామే—నీళాబాయిగారూ! మీ కీతుకారాంశేటుభజనల యందు భక్తి యుదయింప నేమికారణము?

నీళ—అతఁడును కవియగుటయే- మఱచితి- భజనకై నేను కుసుమముల సేకరింపవలసియున్నది—

రామే—కానిమ్ము! నీళాబాయి! నాకును పనియున్నది. (పోవుచు- జనాంతికముగ) నీళా! నీ వాతుకారాముని ప్రేమించి రామేశ్వరభట్టు నింతచులకనఁ జేతువా? నే నిందే యుండి పరికించెద. (మఱుఁగున దాఁగును)

నీళ—'నీళాబాయిగారూ!' యని సంబోధించి, మూర్తీభవిం చిన ధర్మమూర్తియో యన నలరారు నీరామేశ్వరభట్టు "నీళాబాయి! యని సంబోధించె! పతిగృహమును వీడినంతనే మరియాదయు సతు లను వీడి చనునా? అదే—

సీ॰ మధుకరద్విజులు పద్మగృహాళి నిమరింప
నెంచి తల్పులు మూయు కుంచెకోల;
సురపాళి వినువీధి కరమాల ద్రాల్చు బల్
సరసంపు నమృతంపు చల్దిముద్ద;
చిరకాలపర్యటదవ్వరచకోరార్థుల
కాతిథేయ మొసంగు నన్నదాత;
గురుకాముకాళికి కొంగుబంగారంబు
కుముదినీసతి కోరుకోర్కె విటుఁడు;
గీ॰ కుందు జారచోరుల కెంపు గుండె దిగులు,
తలిరుసానుల గిలిగింప, చలువదీవి,
పొగరుపొలఁతిపద్మినిపాలి పొరకచుక్క
చుక్కగమిసామిఁ దోఁచె ప్రాగ్దిక్కునందు!

(లోన—అనుబంధము ౭ లోని చరణము.)

అదే! తుకారామ్ వచ్చుచున్నాఁడు!

(ప్రవేశము: తుకారామ్—పాడుచు)

(అనుబంధము ౭)

నీళ—(తల వంచి) భళి - భళి! ఏమి మాధుర్యము! గీర్వాణ ఌషయం దింతకన్న మధురతరశబ్దమే లేదు. భళి!-"మనోహరా!"

తుకా—(ఉలిచ్చిపడి) ఏమంటివి కలవాణీ?

నీళ—"మనోహరా!" యంటిని. తప్పేమున్నది? సర్వజనా ౹దకరము లగు నీయక్క ఱములు నీ చెవులకుమాత్రము కఠోరములుగ న్నవా?

తుకా—అది కాదు కలవాణీ!

నీళ—అబ్బ! 'కలవాణీ' యని నీవే యంటివి! కలవాణు తో వాదించి జయింపఁగలవా? "మనోహరా!"

తుకా—మఱల నదియేనా ?

నీళ—'తుకారామ్' యనునక్క అయులకన్న నివి బాగుగ లేవా! వీనిని చూడుము. ఉపవేశింపుము. తొందఱ యేల ? చూచితివా యీ కుసుమములను ! నిలిచితి వేల ? నా కానందమును గూర్పక పోఁ గలవా ? నాచేఁ జిక్కితివి. లోకమున నీకుసుమములను నినుఁబోలు కవులు కోమలులకు పోల్తురు !

తుకా—ఔను. పరమేశ్వరు సృష్టిచాతుర్యమునంతయు వా రిరుపురియందే చూడనగును.

నీళ—సూక్ష్మగ్రాహివి. ఈ కుసుమముల మనోహరసౌరభ మును గాంచితే ? ఇవియు దైవముచే సృజింపఁబడినవే ! ఔనా ?

తుకా—ఆఁ - నిక్కమే !

నీళ—సమంజసము. వీని నెవ్వరు ధరించినను, యొందఱు ధరిం చినను, యెప్పుడు ధరించినను, వీనిసౌరభమనోహరతలకు కుందు కల్గునా ?

తుకా—కలుగదు—

నీళ—ప్రేమసూత్ర మొక్కటి యుండవలయుఁగాక ! కోమలు లును—

తుకా—ఆఁ - ఆఁ - కామినీ ! నీయర్థము ?—

నీళ—చక్కఁగ లేదా ? అయిన నది నాదోసమే !- కాని - ఆఁ - అందుచూడుము ? ఆ కోయిలదంపతుల ! అవియు దైవముచే సృజింపఁబడినవే.

తుకా—సందియ మేల ?

నీళ—ఔనా ? అయిన నో కవిశిరోమణీ ! వాని కాపాండు రంగసాన్నిధ్యము కలదా ?

తుకా—ఏల కలుగదు ?

నీళ—అయిన వానికి వైరాగ్యము లేదే—భక్తి శూన్యమే—భజనలు కాన్పింపవే ?—సమయాసమయములు లేక, వావివరుసనైన గణింపక, యనురాగమే ప్రధానముగ నెంచి, లోకమునే శృంగారమయముగ నొనర్చుచున్నవే ? వానికి వివాహ మెవ్వరు చేసిరి ? వేద మంత్రముల పఠించి యెవ్వరు ముడివైచిరి ?

తుకా—తరుణీమణీ !

నీళ—నాపేరు నీళ ! నా తలిదండ్రులును, నన్ను ప్రేమించు వా రందఱును నీళ యనియే పిలుచుచుందురు.

తుకా—అయిన?

నీళ—నాపై నీకు ద్వేషము కలదా?

తుకా—లేదు ప్రేమయే కలదు!

నీళ—అయిన నాయానందమున నీకేమైన నష్ట మున్నదా లేక నీవార్జించిన పుణ్యమంతయు నశించునా?

తుకా—నీ కానందమే కలుఁగునెడ 'నీళా!' యని—

నీళ—ఆఁగుము—నీవు భక్తుఁడవు కావా?

తుకా—(ఆశ్చర్యమున) ఏల?

నీళ—నా కిటీవల భక్తి యుదయించినది—ఆఁ- చాలభక్తి: నీవు భక్తుఁడవు- నేను భక్తురాలిని; నీవు గురువు- నేను శిష్యురాలిని నీవు కవి- నేను కవయిత్రిని—పూజింపనిమ్ము. (చెంత మోకరిల్లి-కర మిడి) అబ్బ! సంశయ మేల? మన యిరువురికిని భేదము కలదా? నా గురుపూజావిధానము వేఱు. మనోహరా! బిచ్చవడియెద వేల? భేదము లేదని నేను తొలుతనే వచింపలేదా?

(పుష్పముల నలంకరించును. అనుబంధము 9)

పూజయైనది. గురూత్తమా! యిఁక గురుదక్షిణ- యిదే శిష్యురాలు, తన అధరామృతముతో, సౌశీల్యధన మర్పించుచున్నది. (ఆలింగన మొనర్చుకొనఁబోవ)

తుకా—(క్రోసి) తొలఁగు మావల! కామినీ! యిదియా నీ గురుభక్తి?

నీళ—అయ్యో! విరసహృదయ! ఎంతగ క్రోసితివి! అకటా నవనవోన్మేషకుసుమరామణీయకమును భ్రమరంబుబోలె, పాటలాధరాధరసుధారసమును గ్రోలి, మన్మథకళాపాండితి వెలయించి, కందర్పసామ్రాజ్యము నేలుమన్న వలదని నిరసించుపంద లుందురా?

తుకా—అయ్యో! కామినీ! ఎట్టి దురితమునకు మనమున తావొసంగితివి? నీవు భారతీయాంగనవుకావా?

సీ॥ వరత్రిమూర్తులనైన పసిపాపలుగ చేసి
తనరారు నన్సూయ ధనమదేది
కామాంధుడై తన్నుఁ గవయగోరెడి వ్యాధు
దహియించు దమయంతి ధనమదేది
అగ్నిగుండముఁ జొచ్చి యలయక దరహాస
మున పొల్చుజానకి ధనమదేది
ధవునకై పరులిండ్ల దాసియై ముద మొంద
ధరణి చంద్రమతి సద్ధనమదేది?
గీ॥ ధవుని బ్రదికించు సావిత్రి ధనమదేది?
ధరణియఖిలార్థసాధక ధనమదేది?
తరుణి! యట్టి పాతివ్రత్య ధనము వీడి
పశుసుఖంబును కాంక్షింప భావ్యమగునె?

నీళ—నిక్కమము. వారందఱును పుణ్యచరితలె! అనుకూలదాంపత్యమున, ప్రేమస్వరూపులగు పతుల సాంగత్యము కలిమి వారెంతయు వాసికెక్కిరి నీవుమాత్ర మంగీకరించితివా మనమును నట్లే—

తుకా—హరి! హరి! కామినీ! దైవస్వరూపుఁడగు పతియెడ ద్రోహమా?

సీత—ఆగుము. దాంపత్యమునకు ప్రేమ ముఖ్యముకాదా! వెఱ్ఱివాఁడా? ప్రేమ బలవంతమున జనించునా? నేనజ్ఞానావస్థనున్న తఱిని, యెవ్వఁడో యొకఁడు- అపరిచితుఁడు- బ్రాహ్మణులేవో కఠో రస్వరమున మంత్రములు చదువుచుండ- నాగళమున సూత్రమొకటి కట్టినమాత్రమున- యావజ్జీవము నాకు దైవమగునా?

సీ. భారతసతులకే పతి దైవభక్తినే
దేవుండు నొసట విధించెనయ్య?
కఠినుఁడై తనయ నీగతి దాన మొనరింప
తండ్రి కర్హత యెట్లు తనరెనయ్య?
అర్థంబు నరయక యతిబాల్యమున సేయు
పరిణయంబది యెట్టిబంధ మయ్య?
ధవున కెందఱుసతుల్ తనరిన కలుఁగని
కలుషంబు సతి కెట్లు కలుగునయ్య!

గీ. జగతి నానంద మొకరి స్వత్వమయ్య?
అవని సౌఖ్యమే సృష్టిరహస్య మయ్య
గ్రంథమున కాక, కలుషంబు కలదఁటయ్య!
వలఁచి వచ్చినసతిఁ దోసియ పాడియయ్య!

తుకా—మానినీ! మానమువహించిన ట్లంతయుదుర్మద క్రోధ పిశాచావేశిత వై కన్నుఁగానక భవ్యతర భారతీయపరిణయవిధులనే దూషింపసాఁగితివా!

సీ. స్త్రీపురుషులమోహాసిద్ధియే పరిణయం!
బను టార్యదోషమం చరయుమమ్మ!
ప్రణయమే పరిణయపరమార్థ మగునేని
మృగమానవవిభేద మేలనమ్మ!
బడుగైన పతి రోగబాధితుం డైనను
కలకాల మీప్రేమ నిలుచునమ్మ!

ధర్మార్థములనెల్ల ధవున కర్థాంగియై
తనరుటే వేదార్థతత్వ మమ్మ!

గీ. కామ్యతుచ్ఛేంద్రియాసక్తి క్షణికమమ్మ
లలన! ప్రేమ మొదును స్వార్థరహితమమ్మ!
ధవుని దైవముగా నాత్మఁ దలఁపుమమ్మ!
శాశ్వతానంద మదియె యొసంగునమ్మ!

నీళ—ఆఁగుము. నీవాహరిభక్తుఁడవు కావా! ఆ శ్రీహరిప్రేమఁ బడయఁగోరెదవా?

తుకా—త్రికరణపూర్వకముగ ఏల?—

నీళ—లోకమున తండ్రిప్రేమఁ బడయవలయునన్న తొలుత కుమారులప్రేమఁ బడయవలయు. ఔనా! కావున - తొలుత మా కుమారునిపూజ - పిదప మాధవునిపూజ—

తుకా—హరి! హరి! కామినీ! క్షణికసౌఖ్యమునకై ముక్తి సౌధమునే, నేలపాలొనర్తువా?

నీళ—ముక్తియా? వెఱ్ఱివాఁడా?—

గీ. ముక్తిసౌధంబునకు రక్తి మొదటిమెట్టు;
హరికటాక్షమందు; మనోహరికటాక్ష
మిందు; ఫలమందు యిందు నానందమొకటి!
రక్తి ననుభవించినగాని ముక్తికలదె?

తుకా—చక్కని యుపన్యాసవైఖరి! అసదృశకార్యకరణ ధౌరేయతాసూచకమేధాశక్తి! అయినవా! ఓ లోకోత్తరసమ్మోహనదేవతా! నినుగాంచి, భారతదేశమున నబలలు విద్యావతులగుటకు సంతసింతునా? విద్యావతులగుటచే. సనాతనాచారముల!మంటఁగలపి, మను పరాశరాదిస్మృతుల వీటఁబుచ్చి స్వైరిణులై వ్యభిచారిణులగుటకు దుఃఖింతునా?

నీళ—అబ్బ! ఎంతమాటాడితివి. కాని, స్మృతులంటివి. లోకమున స్త్రీ పురుషుల ప్రేమ నామోదింపని స్మృతు లున్నవా?

తుకా—ఏమి? మను పరాశరాదిస్మృతులా?

నీళ—చూడుము. నాకు- మనోజరసలాలితమైన మానసిక మోహమే- మనుస్మృతి! ఇఁక నీకు- సుమశరబాధా ప్రతప్తనయనుఁడవై పరావిద్ధుఁడవగుటయే- పరాశరస్మృతి! త్వదధీనావశిష్ట చైతన్య నగుటయే వశిష్టస్మృతి. మన యిరువురికిని, యనంగకర్మమర్మశృంగార విజ్ఞానేశ్వరులౌటయే విజ్ఞానేశ్వరస్మృతి!

(సమీపింప)

తుకా—నిలుము దూరమున, సరసవాణీ! నేఁడు నీవు విరసవాణివై, భవదీయ శృంగారచాతుర్యముల ప్రకటించి, నీవు దిగనున్న నరకకూపమున నన్నుసైతము దింపఁజూచెదవా?

నీళ—అయిన- నన్ను ప్రేమించితినంటివే!

తుకా—నేనా?-

నీళ—ఆఁ- నీవే-

తుకా—ఆఁ- ఔను. ప్రేమించితి- అయిన కుమారిగకాని, సుకుమారిగకాదు. బేలా! ప్రేమ పరమపవిత్రము. భవ్యతరగంగాల హారిఁబోలె యనర్గళము. దానియందు పశుపక్షిక్రిములకుసైతము సహజమగు తుచ్ఛేంద్రియసంతృప్తిలేదు. నీచతరకామేచ్ఛలేదు. అంగీకరించితి మగువా! నీనిర్మలప్రేమను. నీమగనినే నారూపముగ ధ్యానింపుము. నీ కా సర్వేశ్వరుఁడు సద్బుద్ధియొసంగుఁగాక-(పోఁబోవ)

నీళ—ఆఁ- బాధ- (పోవుచున్న తుకారామ్ ఆఁగి నీళవైపు చూచుచుండ) బాధ (శిరమును పట్టుకొని) తల- బ్రద్దలగుచున్నది.

తుకా—ఎక్కడ? ఏమి బాధ (సమీపించును)

నీళ—(కనులు మూయుచు- కైతవబాధ నభినయించుచు) ప్రాణము- పోవు- చున్న- ది.

తుకా—(చెంతమోకరించి- ఉపచారము సేయుచు)ఏమిబాధ.

నీళ—హా! (ఆలింగన మొనర్పఁగొనఁబోవ)

తుకా—దురితాత్మురాలా! (త్రోసి) మోసమునకు సైత మియ్యకొంటివా! ప్రకృతవిద్యావిధానమున గాక, జ్ఞానార్థకమగువిద్య యందు దోసముండదనియు, విద్యావతియగుటచే బుద్ధి పెడదారి త్రొక్కనున్నను జ్ఞానగరిమ దాని మఱలింప సమర్థురాలవనియు నెంచి శాంతమువహించినకొలందియు కన్నుగానవా! నీమోము చూడఁజాల. (పోఁబోవ)

నీళ—పొమ్ము! అవశ్యము పొమ్ము. అనాయాసముగ లంభించిన ప్రేమలతికను చేతులార ఛేదించిన నీయట్టి ఘనుని- భక్తిభూషితుని- దయాదాక్షిణ్యబంధములు మాత్రము బాధించునా! పొమ్ము- నిలచితివేల? సంతోషమున పొమ్ము. ఈ సంతోషము దుఃఖముగ మాఱిన మాత్ర మీతన్వంగిని దూరకుము. ఈతన్వంగి యిఁక నీపాలి కాలభుజంగినియైన నది నీదోసమేయని భావింపుము. నేకోరినది మదీయాధరసుధారసపానము:-నీవుఁ గైకొననున్నది. మద్వైరహాలాహల పానము. ఓభక్తశేఖరా! క్రిమికీటకాదులు సైతము వైరనిష్కృతినపేక్షించుచుండ- సకలేంద్రియపాటవసమర్థయగు- "నీస్వైరిణి"- తన ప్రత్యవయవము నుండి యుబికి వెలివడనుంకించుచున్న పరితాపాగ్ని ప్రేరితయగు- 'నీస్వైరిణి'- నీవొనర్చిన మహాపచారమును సైఁచి యూరకుండునని తలంచితివా!

తుకా—(మందహాసమున) సంతోషము సోదరీ! సంతోషమున నంగీకరింతును. నాప్రాణముల హరింతువా? (మోకరించి) కైకొమ్ము! భారతపురంధ్రీమణుల సౌశీల్యమునకై వాని నతిసంతోషముగ నర్పింతును. చెలా! సహస్రాశనులు శిరమునఁ బడినను, సకల హింసాయంత్రము లొక్కపెట్టున నాప్రత్యవయవమును తుత్తుము రొనర్చినను; నే ననంతజీవములతో- అనంతమానసములతో- సంతోషమున భరింతును?—కాని భీతిల్లను!

నీళ— అయిన దేనికై భీతిల్లెదవు?

తుకా—నీకై - సోదరీ! నిజపాతివ్రత్యమున లోకోన్నతకీర్తిని గడించి, మాతృదేశభక్తిప్రబోధితలై వాపోవు పసికూనలనైన సరకు గొనక - సముద్దండదండహతుల ప్రశాంతభావమున సైచు నారీమణుల సుత, భ్రాతృ, పుత్రుల - భర్తల వైరికృధాగ్నికి చేచేత నర్పించినను, మోమున మందహాసమును మానని ధీరచారిత్రిలజన్మచే పవిత్రత నందిన భారతమాతకే నీయొక్క-తె కతన యపయశము కల్గునేమో యని భీతిల్లెద!

(అనుబంధము 10)

(నీళ - పశ్చాత్తాపభరమున నిశ్చేష్టయగును. తుకారామ్ - నిష్క్రమించును.)

యవనికపడును.

దృశ్యము: 3.

సమయము: సూర్యోదయానంతరము 10 ఘడియలు.

(దేహూగ్రామమునందలి యొక బయలు; అలంకృతములైన గోవులుండును. పౌరులుపవేశించియుందురు. సువాసినులును నుందురు. ఒక వేదికయు, దాని చెంత సమున్నతాసనములు సమర్పబడియుండును. గంగాధర, రామేశ్వరభట్, శంభాజీ, గోపీచంద్ మున్నగువారుందురు.)

గంగా—విషయముల నెఱుంగుదురుకదా! మహాజనులారా! హైందవధర్మసంస్థాపనకై శ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజుగారు దేశమునందంతటను గోపూజామహోత్సమును, ప్రత్యేకముగ నొక్క దినమున జఱుప నియమించినారు. ప్రతాపఘుర్ దుర్గమును జయించి, సింహగడమున కేగుచు, మహారాజుగారు నేటి యుత్సవమున కిందే తెంచి, స్వయముగ గోపూజామహోత్సవమును ప్రారంభింతురు. కార్యక్రమము తెలసియేయున్నదికదా! తుకారామ్! ఏడీ?

రాలేదా ? రాజ్యశాస్త్రపండితుఁడు. భక్తిజ్ఞానములచే, మహారాజు సహాయము లేక హైందవమతస్థాపనచేయు విశ్వాసేవాపరాయణుఁడు. ఏలవచ్చును ? (లోన భేరీధ్వానములు) అదే మహారాజుగారు వచ్చుచున్నారు.

(ప్రవేశము: సైనికపరివేష్టితుఁడై శివాజీ మహారాజు.)

జయతు హైందవధర్మపునరుద్ధరణ దీక్షాబద్ధకంకణా ! విజయీభవ !

వేదాశీర్వచనప్రవచనములు: స్త్రీలు మంగళహారతి నొసఁగుదురు.)

(అనుబంధము 11)

గంగా—శ్రీ జగద్గురు మాస్వామీజీబాబాగారి మార్గదర్శకత్వమున హైందవసామ్రాజ్యసార్వభౌముని గోపూజామహోత్సవమును ప్రారంభింపవేడెద ! రాజేంద్రా ! యివియే పరికరములు !

ద్విజులు మంత్రములుచ్చరించుచుండ - శివాజీ గోపూజయొనరించును)

గంగా—భక్తులారా ! ఎవ్వాని భవ్యతరజన్మచే పారతంత్ర్య శృంఖలాబద్ధయై, తేజమువాసి, తానురత్నగర్భయైనను, నిజనందనులు కడుపార యొకపూట తినుటకన్నములేక, జీవచ్ఛవంబులై చెలంగు దుస్థితిగాంచి, యశ్రుధారాభిషేచనల విలపించు భారతజననికి వీరసూనామము కలిగెనో ? ఎవ్వాఁడు జననమాదిగ శ్రీరామ భీష్మార్జునాది లోకైక కర్మవీరులచారిత్రశ్రవణముచే, నిజధీరచారిత్రమున, పురాణయుగములయందేగాక కలియుగమునను, దేశబాంధవమహాత్ములకు తావుకలదని నిరూపించెనో- ఆయాదర్శకర్మయోగి ఛత్రపతి శివాజీ మహారాజు నొక్కపరి జయజయధ్వానముల కీర్తింపుఁడు.

(అందఱును "జయ్" ఛత్రపతి శివాజీ మహారాజునకు-జయ్)

శివా—సోదరులారా! సోదరీమణులారా! మహమ్మదీయ ప్రయత్నవజ్రసంఘాతమున నామమాత్రావశిష్టమై, చావనున్న హైందవ

మతధర్మ సస్యమునకు నిజప్రతాపవహ్నిచే బాహుబలమును ప్రకటించి, శాత్రవుల కసిదీరచక్కాడి, తద్రుధిరజలాభిషేకమున మఱల జీవకళనొసంగి, తనుమానప్రాణసర్వస్వముల ధారవోసినదై యెన, కర్మయోగినై, సుస్థిరమై, సునిశ్చలమై వెలశాయునట్లుచేయుటయే యీ శివాజీ జీవిత ముఖ్యోద్దేశము. మేమిప్పుడే కొలఁది దినములక్రిందట బీజాపూర్ సుల్తానుల పరిపాలనమున నున్న ప్రతాపఘర్ దుర్గమును సాధించి- అందు- హైందవధర్మప్రతిష్ఠ- గోబ్రాహ్మణ వేదచోదిత వర్ణాశ్రమధర్మప్రతిష్ఠల నొనర్చితిమి. అది సుస్థిరముగనుండ మీయాశీర్వచనమును వేఁడువారము.

గంగా—సార్వభౌమా! విప్రాశీర్వచనము లెప్పుడును భవదీయప్రయత్నవిజయమునే కాంక్షించుచున్నవి. అయిన- ప్రకృతము- త్వదీయధర్మపరిపాలనమున నున్నను వర్ణాశ్రమధర్మముల కించుక భేదముకల్పించుచు, బ్రాహ్మణాధిక్యత నధిక్షేపించుచు- శూద్రుఁడొకఁడీగ్రామమున మహాత్ముఁడై ప్రజలకెల్ల వేదరహస్యముల వెదజల్లుచున్నాఁడు. నేను జగద్గురు శ్రీ మాస్వాజీబాబా మతాస్థానవిద్వాంసుఁడనగుటచే- యీప్రాంతమున సనాతనధర్మమును పాలింపవలసిన గురుస్థాన మలంకరించినకతన- తమకు విన్నవించు బాధ్యత నాశిరమున నుండుటచే- విధిలేక- నీ నిండుసభయందు- యిట్టిసంతోషసమయమున విన్నవించు సాహసమునకు పూనుకొనవలసివచ్చెను.

శివా—ఏమీ- భారతదేశమున- నస్మదీయపరిపాలనమున- వర్ణాశ్రమధర్మభంగమునకు తావుకలదా? ఈవిషయమై మాకిదివఱకే విన్నపమేల రాలేదు?

గంగా—క్షమింపుఁడు. అతఁడు భక్తుఁడో యున్మత్తుఁడో తెలియకుండుటయే కారణము. అంతియఁగాక కేవల పశుబలసహాయమున కర్మయోగమున, కరవాలబలమున సంపాదించిన రాజ్య మెన్నటికిని సుస్థిరము కాదని, ప్రజలలో ప్రచారమొనర్చుచుండుటచే, యతని

యపరాధస్వరూప మిట్టిదని నిర్ణయింపజాలమి నావచింపమికి కారణము!

శివా—ఏమీ! మాయుద్యమమును సైత మధిక్షేపించుచున్నాఁడా! అయిన నిది నిక్కముగ విమర్శనీయమే కాని- ద్విజేంద్రా యతనివాదము?—

గంగా—దేవా! పశుబలమున; కర్మయోగము చే సంపాదించిన రాజ్యలక్ష్మి బలవంతమున ప్రజలశిరములపై స్థాపింపఁబడినను, నయ్యది వారి హృదయాగారముల సుస్థిరనివాస మొసర్పవలయునన్న భక్తి జ్ఞానకర్మసమ్మేళన మావశ్యకమని—

శివా—కాదు- భక్తిజ్ఞానములు మోక్షైకసాధనములైన నగుగాక, రాజకీయకార్యరంగమున వానికి తావులేదు. రాజ్యస్థాపన-ధర్మప్రతిష్ట- యిట్టిమహత్తరకార్యసాధనకై కర్మ బలపరాక్రమములపై నాధారపడవలయు- ఇంతవఱకేల? మొన్న ప్రతాపఘర్ దుర్గము- మహారాష్ట్ర శూరాగ్రేసరుల రక్తజలాభిషేకమున లభించెగాక- భజనలచే- పురాణపఠనములచే లభించెనా! బ్రాహ్మణేంద్రా! చలిచీమనైన బాధింపని యహింసాప్రేమమూర్తులగు బౌద్ధాశోకాదుల ప్రసవించిన భారతజననియే లోకైకకర్మవీరులగు భీష్మార్జునాదుల ప్రసవింపదా? కాదు - ఎన్నఁటికిని కాదు. వృక్షచ్ఛాయల - పర్ణకుటీరముల నివసించి ప్రపంచమున కాధ్యాత్మిక బోధసల్పు భక్తులకు వేదాంతోపనిషదూహాప్రపంచమున కాని కర్మరంగమున తావులేదు. కర్మయోగివై, శాత్రవకళేబరసోపానములనధిరోహించి శౌర్యపరాక్రమహర్మ్యమున - మహారాష్ట్రదేశజననిని రక్తసిక్తాంగముల గొల్చిన కాని, యమ్మాత సుస్థిరయై, సునిశ్చలయై, యానంద మొందఁజాలదు.

(ప్రవేశము: శీఘ్రయానమున—చారుఁడు)

చారు—విజయోస్తు. ప్రభూ! ప్రతాపఘర్ దుర్గము—

శివా—ఓయీ! ఉదంతమేమి? శీఘ్రముగ వచింపుము.

చార—శాత్రవులు ప్రతాపఘర్ దుర్గమును ముట్టడించిరి. దుర్గముదక్కుట సంశయాస్పదము.

శివా—లక్కోజీ యేమయ్యెను!

చారు—లక్కోజీ వీరస్వర్గమున!—

శివా—భవానీ! అంబా! నీలీలపరమాద్భుతము. ప్రభువుకై-దేశస్వాతంత్ర్యమునకై ప్రాణమర్పించిన యావీరవతంసునికా పరమేశ్వరు ప్రసాదభాగ్యముకలుగుగాక! ఓయీ! నీవీక్షణమునపోయి మేము సైన్యముల సమకూర్చుకొని నాల్గుదినములలో నంపుచేరఁగలమని జయదేవునితో వచింపుము. మొన్ననే వేలకొలఁది దేశభక్తిపూరితులగు మహారాష్ట్రశూరుల పవిత్రతరరక్తధారలు యథేచ్ఛముగ ప్రవహించెను. ఆత్యాగమున దుర్గము మాయధీనమయ్యెను. కాని - మఱల యాదుర్గమునే శాత్రవులు ముట్టడించిరి - సేనలకై సింహగడమున కేగవలయునా? అయిన మిగిలినదెయ్యది? శూరశేఖరుల రక్తధారాభిషేచనమున నే సాధించిన మహత్తరకార్యమెయ్యది?—

చారు—దేవా!—

శివా—ఆఁ - నేను గతించిన? ఇకెన్నిపర్యాయము లీ దుర్గమును సాధింపవలయు? సుస్థిరవిజయమునకు భక్తిజ్ఞానములును యావశ్యకములా? (చొక్కానుండి భగవద్గీతనుదీసి) 'కురుకర్మైవ తస్మాత్త్వం' కర్మణ్యే వాధికారస్తే మాఫలేషు కదాచన' లేదు - కర్మరంగమున భక్తిజ్ఞానములకు తావులేదు - ఆఁ - రఘుదేవ్! నీవీక్షణముననే సింహగడమునకేఁగి యందుండు సేనల ప్రతాపఘర్ దుర్గమునకు కొనిరమ్ము. తానాజీతో నాయాజ్ఞవచింపుము. పొమ్ము. (చారుఁడు - నిష్క్రమించును)—కురుకర్మైవ' కర్మాచరణమేనా విధి - 'మాఫలేషుకదాచన'! ఫలాసక్తి నాకు దూరము. (మఱల భగవద్గీతను చూచుచు) ఔను.

శ్లో. "మయిసర్వాణి కర్మాణి సన్న్యస్యాధ్యాత్మచేతసా
నిరాశీర్నిర్మమోభూత్వా యుధ్యస్వవిగతజ్వరః."

భగ. అధ్యా: 3 శ్లోకం: 30.)

ఔనౌ! ద్విజేంద్రా! ఆశీర్వదింపుము (వె
జయమును!

గంగా—(వేదాశీర్వచనములు) మహిళామ
యకన్యాకాకరగ్రహణకుతూహలాయత్తచిత్తుండగు
పతి' శివాజీమహారాజు నలంకరింపుఁడు.

(స్త్రీలు తిలకమునుంచి - హారతి యొసం

శివా—అనుగృహీతోస్మి! భూదేవోత్తము
తల్లులారా! భవదీయ పవిత్రతరమంగళాశిషములు
చుండ పరికించెద కర్మయోగమునకు నేఁడె ట్లాపరా
యోగమును ఘటిల్లఁజేసెడినో? ఆకర్షించెద రి
విజయకన్యాకాకరకమలమును మామకతను మానస
ధారవోసియైన! నిలువరించెద నరిసందోహ కర
ముల మాపు కానూనపటుశౌర్యవహ్నిప్రసరణముగ
దవధర్మసామ్రాజ్యలక్ష్మిని! రిపుసందోహకంఠ కం
చేసి, కర్మయోగవిభూతి మామకబాహుపీఠిని. జయ్

(అనుబంధము 12 కరవాలముల నె

యవనిక దిగజారును.

దృశ్యము ౨.

సమయము: మధ్యాహ్నము.

(దేహూగ్రామమండలి బయలు; ప్రవేశము: రోహిదాసు పాండ

(అనుబంధము 13)

రోహి—మొత్తముమీద నీవును నేనును
యున్నాము. రంగా! నీకును 'నా' యనువారు లేరు
యనువారు లేరు. ఎవ్వరికిని నినుచేరజాలమిచే, నీవు
నేనును, యిరువురమును నంటరానివారమే. ఇదియే
టికి కొనితెచ్చితివి. మఱల యే నాటకమాడఁద
నాయనా! పంచముల కష్టముల నేనుహాత్మ్మఁడు
యిదియేమి రంగా! పలుకవైతివి?

(అనుబంధము 14 పాడుచు నిష్క్రమించు

యవనిక పడును.

శ్రీ రాజరాజేశ్వర్యైనమః—శ్రీ సుబ్రహ్మణ్యాయనమః.

భక్తతుకారామ్.

తృతీయాంకము

దృశ్యము ౧.

సమయము: ఉదయము.

(శ్రీమాస్వాజీబాబా మఠప్రాంతము; దేవతార్చన- మంగళహారతి.
భక్తులుకొంతమంది- శంభాజీ- గంగాధరులుందురు.
అందఱికిని తీర్థప్రసాదము లైనపిదప.)

శంభా—స్వామీ! అందఱికిని తీర్థప్రసాదము లైనవా! నేఁ డేల తీర్థఁపుకానుకలింత యల్పముఁగ నున్నవి?

గంగా—భక్తబృందము స్వాములవారిసన్నిధికి చనుదెంచిన కదా! తీర్థఁపు కానుకలు వచ్చుట! శంభాజీ! తుకారామ్ వైరాగ్యప్ర బోధలు ప్రజలలో ప్రబలుకొలందిని స్వాములవారిచెంతకు శిష్యకోటి యరుదెంచుటయు సన్నగిలుచున్నది.

శంభా—వ్యాపారమునను నంతియెస్వామీ! అడుగనివారిది పాపము- కాని- యతనికి "ఆంక్ష" పత్రిక పంపిన—

గంగా—కులమునుండి బహిష్కారమా? అది యిదివఱకే యొసంగబడినది. దాని నాతఁడు సఱకుగొనినకదా? యిఁక సనాతన ధర్మప్రతిష్ఠాపనాచార్యుఁడగు శ్రీఛత్రపతి శివాజీమహారాజునకు నివే దించుటమాత్రము మిగిలినది.

(ప్రవేశము: రామేశ్వరభట్టు)

రామే—అభివాదములు! గురుపాదసరసీరుహములకు—

గంగా—కళ్యాణమస్తు! ఏమయ్యా! నీయప్పు తీఱినదా?

రామే—చిత్తము. తుకారామ్ శేటుగారి పుణ్యమున—

గంగా—ఏమిపుణ్యమయ్యా? గోవునుచంపి చెప్పులుదానము చేసినట్లు గోపీచందు బాకీ నివ్వక నీకిచ్చుట పుణ్యమా!

రామే—చిత్తము. అదే నేనును యోజించుచున్నాను. అప్పు తీఱినదన్నమాటయేగాని, యాతని దివానుగానున్నప్పటినుండి యతని భార్య జిజియాబాయిచే, దినమున కొకకోటి మంగళాష్టకములు కలుగుచునేయున్నవి.

గంగా—వింటివా! శంభాజీ! శూద్రస్త్రీ బ్రాహ్మణుల నిందించుటయా! బ్రాహ్మణజాతి కెంతయవమానము!

రామే—భాగ్యము. దానికి తగినప్రాయశ్చిత్త మొనర్చుటకైయే నేనాతని యుద్యోగము నంగీకరించితిని. చీడపురుగువోలె చెట్టునంటియే చెట్టును నాశన మొనర్పవలయుకదా?

శంభా—భళి! అది కార్యలక్షణము.

గంగా—ఏమయ్యా! తుకారామ్ స్వాములవారి దాసుడై సమాశ్రయణమందునట్లు చేసితివా! రాజమాన్యసనాతనధర్మప్రతిష్ఠాన్ నాచార్యబిరుదములును, మఠవిద్వాంసపదవియు లభింపగలవు ఏమందువు?

రామే—వెఱ్ఱివాడా! 'సిరిరా మోకాలడ్డువారుం'దురా?

(లోన - అనుబంధము 15 లోని చరణము.)

శంభా—అదే - తుకారా మీవైపునకే వచ్చుచున్నాడు.

రామే—శంభాజీ! అయ్యాడియేకదా నీపొలము. నీవెట్లయిన తుకారాము నాపొలమునకు కాపరిగ నియోగింపుము.

శంభా—నియోగించిన?—

గంగా—అంతమాత్రము తెలియవా! నే నంతయు వచింతును గమ్మ.

(వెడలుదురు. ప్రవేశము: తుకారామ్
యవనిక నె త్త శంభాజీ పొలము కాన్పించును.)
(అనుబంధము 15)

తుకా—నిర్జనప్రకృతికిని సాధకుని మానసమునకును గల సంబంధమతిమధురము - అనిర్వచనీయము - అనుభవైకవేద్యము - ఔరా! సంసారభారమును భరింపఁజాలక నీవనమున కేతెంచినను - యిచ్చటనూ - విశ్వసంసారభారము - భళి - మాయ - ఇదియే కవనమునకు సమయము—

(ఉపవేశించి వ్రాయుట కుపక్రమించును: ప్రవేశముః శంభాజి)

శంభా—శేటుగారూ!—

తుకా—(క్షణమాత్రతనిచూచి) వ్రాసిన దానిని చదువుచు)

సీ. శివునివిల్ విఱచుచో సీతనుఁగాంచుచో,
పీరశృంగారముల్ వెలయుమోము;
అలవిరాధుని గూల్చు నపుడు మానులఁబిల్చు
నపుడు కినుక—ముదంబు నరయుమోము;
ధరణిజఁబ్రణయింప ఖరదూషణుల నొంప
యనుర క్తి ర క్తిమ లలరుమోము;
భానుజుతిలకింప వాలినిపరికింప
కామమోక్షదకాంతి కనెడుమోము;

గీ. క్షితి కబంధుని ముక్తునిఁ జేయుమోము;
జలధిగర్వంబు నణఁచిన చెలువుమోము;
విశ్వమోహన శుభదమై వెలయుమోముఁ
గాంచి ముదమొందు భాగ్యంబు కలుఁగఁగలదె?

శంభా—తుకారామ్‌గారూ!

తుకా—అబ్బ! గట్టిగ మాట్లాడకుము- (చదువును)

"మాయాజాళనాసే యానామేకరూసీ। ప్రీతిచక్రపాణీఅసోంధ్యావీ!
అసోంధ్యావీప్రీతీ సాధూచాపాయాసీ। కథాకీర్తనాసీసోడూనయే!
సోడూనయే పురాణశ్రవణకీర్తన। మనననిజధ్యానసాక్షాత్కార!
సాక్షాత్కారఘ్రాతీయాసహజసమాధీ!తుకాహ్మణేవుపాధిగేలీత్యాచీ"

(మహారాష్ట్రభాషయందలి తుకారామ కృతాభంగము)

శంభా—ఇదియేమి? యిచ్చట నేమివెదకుచున్నారు!

తుకా—ఆఁ- నేనా? అపారసంసారపారావార సంఘాతము నుండి దరిఁజేరుటకై చక్కనిపొలము నన్వేషించుచున్నాను.

శంభా—ఇచ్చట నెంతకాలముందువు?

తుకా—ప్రకృతిరమణికి నాపై విరక్తి కలుగువఱకు.

శంభా—నీ కాహారమునకు దారి?

తుకా—కవితాకన్యకాకరకమల సమర్పిత పాండురంగ సంకీర్తనామృతపానమున!—

శంభా—బాగున్నది- అదే! అందున్నదే నాపొలము. చూచితివా! ధాన్యమంతయు కంకులపై సిద్ధముగనున్నది. అవియే పక్షులు కనిపించుచున్నవా! ఏమందువు? నీవిందేయుండి యాపక్షులను చూచుచుందువా! నీయాహారమును నేనమకూర్చెద!

తుకా—తప్పక చూచుచుండెద!

శంభా—నిక్కమా! నీపైభారముంచి నేవెడలవచ్చునా? ఇందేమైన పొరబాటుగలిగెనా సకుటుంబముగ నేనాకలిచే మాడిచావవలసివచ్చును. ఏమందువు? అర్ధనిమేసమైన కనులు మూయరాదు.

తుకా—వెఱ్ఱివాఁడా! పక్షులనుమాత్రమేల? పశువుల,రాళ్ళ గుట్టల ప్రకృతినంతయు చూచుచుండెద! (కనులు బాగుగ తెఱచి) ఇట్లుచూచుచుండెద! చాలునా! ఇఁకపొమ్ము! (శంభాజీ-నిష్క్రమించును) హేచిద్విలాసా! శ్రీనివాసా! ఆగర్భశ్రీమంతునింట జననమొసంగితివి, వ్యాపారమే వృత్తిగ సంఘటనమొనర్చి శేటు తుకారా

౹. పొలమునందలి ధాన్యమునకును, నాకును, నెట్టిసం
ము నిప్పు డీపొలమునకు కాపరిగ నియోగించి, 'దాస
నొనర్చితివి. సంసారమహాక్షేత్రమునను సుఖదుఃఖఫలా
తతటస్థునిగనుండునట్లుఁజేసి 'వైరాగ్యదాసతుకారామ్"
వాకదా? ఆహా! యిదియేమి? పక్షులు. తండోపతండ
ఎన్నవి రండు- పులుఁగులారా! రండు! (ఆనందసూచి
ముల పక్షులెగిరిపోవును- దీనముగ) ఆఁ- ఆఁ! పోవ
గమతతులారా! యేలపోయెదరు? మీకిలకిలారావము
డింతురు? నేను నిరపరాధిని- ఓ! నాకరతాళధ్వను
వెత్తితిరా? ఎంతవెఱ్ఱివారలు! తుకారామ్ ప్రాణికో
కలిచీమనైన బాధింప నసమర్థుఁడు రండు! ఆఁ- వచ్చి
యిదే స్వామియాజ్ఞానుసారినై క్షణమైన నే కనులు
ార చూచుచునేయున్నాను. ఉ—

కడుపారనిపుడె? సందేహమేల
అల లభించునొ? లేదొ? నరుల
ాలోన కలహింపవలదు; ప్రాప్త
సంతృప్తి జ్ఞానిలక్షణముకాదు.

ు- ఆనందము- ఈతిర్యగ్జంతుసంతానమునకున్న యీ
మానవసంతతికి లేదుకదా!—

(ప్రవేశము: గంగాధరుఁడు)

:డు. ప్రొద్దుగ్రుంకకమునుపే కడుపార భుజించి, మీ
లకు చనుడు. లోకబాంధవుఁ డస్తమించిన, పాపము
యుటెట్లు?

ప వేశము: రామేశ్వరభట్టు దూరమున)

—పతిగృహమను పంజరమునుపీడి, నాకరకమలమలంక
ంక్షీరరాజమును తప్పించితివి. ఆకర్షించితివి - నావైరి

పద మలంకరించితివి. తుకారామ్! నీవైన దానిమురిపెముల నానం దించితివా ? పాతివ్రత్యమను యౌషధమున దానిని విరూక్ష మొనర్చితివి.

తుకా—ఆనందము - ఆనందము. ఈభూస్వామి యెంతటిపుణ్య శాలి. ఈ పక్షిగముల పరమాద్భుత భూరిభోజనమునకు సాక్షీభూతుం డనైయుండ నియమించి యెంతయుపకార మొనర్చెను. తినుఁడు ఆనందము !

గంగా—తీరినది. సంపూర్ణమైనది. ఈభావోన్మత్తునకు పొలము నప్పగించిన శంభాజి ననవలయుఁగాక! తుకారామ్! నీకు జ్ఞాన మున్నదా ?

తుకా—అభివాదములు. స్వామీ! నాకూ-(తలగోకికొనుచు) జ్ఞానమా! లేదుకాఁబోలు !-కాని భూసురేంద్రా! కామక్రోధాదుల మాని దైవసంప్రాప్తమైన సంపల్లాభమునకై, సంతసించుచు, యనా రతపరమానందమున కాలక్షేప మొనర్చు నీపక్షిసముదాయమునకును పరమవైరాగ్యధనులకు మీకును భేద మేమి ?

గంగా—అవివేకీ! పక్షులతో మముఁబోల్చితివా ?

తుకా—అదికాదు. (పశువులచూచి ఆనందమున) రండు రండు! ఆనందము! నిలచితి రేల ? ఓ! కంచె యడ్డముగ నున్న దనియా ? ఆగుఁడు. నేఁదీసెద. ఇఁక నేమియు నడ్డులేదుకదా! తినుఁడు. ఆనందము. ఆ! ఆ! పక్షులారా! పోవకుఁడు. పోవకుఁడు. స్వామీ! నీర మెందున్నది ?

గంగా—ఏల ?

తుకా—అబ్బా! శీఘ్రముగ వచింపుఁడు.

గంగా—మూర్ఖా! మాతోట ముండ్లకంచియ నంతయు తీసి పశువులకు దారిఁ జేసితివా ?

(ప్రవేశము: జిజియ ఆహారముతో)

తుకా—తొలుత నీ రెందున్నదో వచింపుఁడు! నీరు త్రావకున్న పాపమాపత్తులకు బాధకలుఁగదా? బాధకలిఁగిన మందిచ్చు వైద్యులుఁగలరా!

గంగా—నీరుకావలయునా? అవివేకీ! యిదిగో! కన్నీరురాఁగలదు (కొట్టుచు) శంభాజీ! శంభాజీ!

జిజి—ఆ! ఆ!! యిదియేమి?

(ప్రవేశము: శంభాజీ)

శంభా—అయ్యో! అయ్యో! యిదియేమి? నాధాన్యమంతయు నాశనమైనదే? ఓరీ! అధమా!

జిజి—నోరుబిగియబట్టి మాట్లాడుము.

శంభా—మూర్ఖా! నాధాన్యమును నాశనమొనర్చితివా? (కొట్టును జిజియా అడ్డగించి)

జిజి—ఆఁ! ఆఁ! మీరు మానవులేనా? అయ్యో! రక్తముసైతము కారుచున్నదే? పొండావల—నాథా!

(గంగాధర, శంభాజీలు నిష్క్రమము.)

జిజి—నాథా! మీకేల యీయనవసరబాధ! ఊరక కుడిచి యింట కూర్చొనుమన్న వినక యిచ్చటికిరానేల? ఇతరులచే బాధపడనేల? నాకును మీకును యవనుతి నాపాదింపనేల?

తుకా—బేలా! సర్వమునకును మానవుఁడు కర్తయని తలఁచితివా?

(అనుబంధము 16)

యవనికపడును.

దృశ్యము: ౨.

సమయము: మధ్యాహ్నము.

తుకారాము గృహము: శ్రాద్ధపరికరములన్నియు సమకూర్పఁబడియుండును. బ్రాహ్మణుఁడును, తుకారామును నుపవేశించియుందురు. మహాదేవుఁ డొకపర్యంకమున పరుండియుండ_ చెంత జిజియా నిలిచియుండును. వైద్యుఁ డొకఁడు మహాదేవుని పరీక్షించి_ విన్నఁదనమున జిజియాకు సంజ్ఞచేసి వెడలిపోవును. (ప్రవేశము: రుక్మ. కొన్నియడుగులు నడచి_ ఆయాసమున)

రుక్మ—ఈదినమే, నాకును- యీప్రపంచమునకును ఋణానురూపబంధము తీఱునట్లున్నది. ఈహతభాగిని జీవితచారిత్రముననిఁక "రేపు" యను దానికి తావులేదు. శ్రీహరీ! పాండురంగా! నాప్రత్యక్షదైవమగు నాథుని సేవ యీనాఁడైన మనసార చేయనిమ్ము (సమీపించి) సోదరీ! జిజియా? నాథుఁ డేమిచేయుచున్నాఁడు?

జిజి—నీశ్రాద్ధము బెట్టుచున్నాఁడు! వెధవపీనుగా! కనిపించుట లేదా మహాదేవుఁడు బాధపడుచుండుట?

రుక్మ—జిజియా! మహాదేవునిపై నాకు మాత్రము ప్రేమ లేదా? కాని- నేఁడేలకో నేనెంత ప్రయత్నబలమున నణంచుకొన్నను నాకాయాసమధిక మగుచున్నది. ప్రాణములు- నిలచుపరిపాటిలేదు-

జిజి—ఏమీ? నేఁడింట మామగారి యాబ్దికము జరుగుచుండ నీకు మరణమా? చావనేవలయునన్న సంవత్సరమున నెన్నిదినములు లేవు? చచ్చినను మమ్ములను బాధింప శ్రాద్ధదినమునే యేర్పఱచుకొంటివా?

రుక్మ—జిజియా! అది నాయత్నమా?

జిజి—అధికప్రసంగములు మాని చావనేవలయునన్న రేపటివఱకును చావకుము! ఈదినమే చత్తునందువా మూలకూర్చొనిక్రిక్కురుమనకుండ చావుము.

రుక్మ—బాధ- దుర్భ- రము- దైవమా!

జిజి—ఏమా దొంగవేసము! నీకు సామవచనములు పనికి వచ్చునా? (కొట్టును)

రుక్మ—అయ్యో! జిజియా! (క్రిందపడి నోరుమూసుకొని) బాధచే నణచిన నాథుని ప్రశాంతమునకు భంగముకలుగదా?

జిజి—బాధ- గీధ- గయ్యాళీ! మఱల నాటకమా (కొట్టును రుక్మ క్రిందపడును. తుకారాము చెంతకే తెంచును.)

తుకా—జిజియా! జిజి- యా! జి జి యా!

జిజి—నాథా! పతి దేవా! జీ వి తేశ్వరా? (అనుకరించుచు)

తుకా—చావనున్న దానిపై కోపమా! జిజియా! రుక్మా! రుక్మా! ఒక్క-మాటాడుమా! నామాట కెన్నడు మాఱువలికి యెఱుగవే? వేడికొనినను కరుణకలుగదా? ఏలపలుకవు? నీవు దైవసము నిగ పూజించు నిర్భాగ్యుడగు నీనాథునిపై యనాదరణమా?

మహా—అమ్మా ! పురాకృతకర్మవశమున నాజనకుడైన ఆ హంతకుడేడి ?

తుకా—కుమారా ! (సమీపించును) యిదే నీజనకుడు—

మహా—(పర్యంకమునుండి లేవబోవుచు) ఔనా ! నీవు నా జనకుడవేనా ? నోరార, మనసార 'జనకుడ' నని నీవే వచించు చున్నావా ?

తుకా—(తలవంచి) మహాదేవా ! నీవాక్యములందలి యక్షరమును యనేకమహాగ్నిగోళములై. నానిలువెల్ల నిర్దహించుచు, కంఠమును స్తంభింపచేసి, ప్రేమరూపమున వెలివడనుంకించు, నశ్రు ధారాజలాశయమును మొదలంట నింకించి నోరార "తనయా"యనుట కైన యసమర్థునిచేయుచున్న సంతాపమే నీవు వలదన్నను, నిరసించి నను, హింసించినను, యీ హతభాగ్యుడు నీజనకుడే యని చాటు చుండ లేదా ?

మహా—కావు - కావు. నీవు నాజనకుడవుగావు. నేను నీకు తనయుడనుకాను. ఇంకను సిగ్గులేక నోరారజనకుడనని వచింతువా?

కావు ! నిక్కముగ కావు ! నాఁడు నిర్దయుఁడవై పంచమునిత్రోసినం దున కాదే నాకీదుర్భరబాధ ఆనలువ మనసార నానొసటలిఖించిన యీయుఃపరిణామమును చేతులార తుడిచివైచి బాధించి - హింసించిన న్నీయకాలమృత్యుదేవత కర్పింపజనించిన నా పురాకృతపాపసర్వస్వదేవతవు.

తుకా—(తలపట్టుకొని) హా ! శ్రీహరీ ! దీనశరణ్యా !! చాల-భరింపజాల - యీసంసారదవాగ్ని భరింపజాల !

రుక్మ—నాథా ! నాథా ! ఉన్నాఁడవా ?

తుకా—ఉన్నాఁడు తన్వీ తన్వీ ! అందఱి నిందావాక్యశూలములనైచి, యందఱి ప్రలాపములకు, యందఱి శాపోదకములకు గుఱియై యందఱిబాష్పనీవాపాంజలులకు శిరమొడ్డి చచ్చియు చావక జీవచ్ఛవంబువోలె నీనాథుఁ డింకను బ్రదికియేయున్నాఁడు. చావలేదు. ఇందేయున్నాఁడు.

రుక్మ—(తుకారామ్ సమీపింప) నాథా ! ఆయాసము—క్షమాపణ—

తుకా—క్షమాపణయా ? దేనికి ? నాయట్టి నిష్కరుణకఠిన కిరాతకచండాలున కర్ధాంగినివైనందుకా ? అయ్యో ! దేవీ ! ఎట్టి దుర్భరబాధల ననుభవించుచున్నను, యెంతటి మహత్తరకార్యకరణ సంతాపమున మునింగియున్నను, నేను చెంతకేతెంచి "రుక్మా" యని పిలచినంత నీవొక్కతెవైన మందహాసమున "నాథా !" యని పలుకుచుంటివే ? నన్నిక యాదరించువా రెవరు ? మాటాడించువా రెవరు? దైవమా ! యీసంతసముక్కైన యీనిర్భాగ్యునకుండరాదా ? రుక్మా ! నీవు సాధుచారిత్రవే ? పరమపతివ్రతాశిరోమణివే ? నీకా యీయకాలమరణావస్థ ! నీకా యీఘోరహింసాయుక్తసంస్మరణము.

(ప్రవేశము: శంభాజి)

శంభా—ఓరీ ! దొంగా ! తుకారామ్ ! ఎందుడాఁగితివి ?

జిజి—(కోపమున) పాపాత్మావల. దురాత్మా! యింట మేమే చచ్చుచునుండ నీబాధయొక్కటియా ?

శంభా—చచ్చినను సరియే- మంటగలిసినను సరియె. మీా రేయేట మునింగిన నాకేమి ? (తుకారామ్ స్తబ్ధుఁడైయుండ మెడబట్టి) ఓరీ ! తెమ్ము! నాధాన్యమును!

తుకా—నీధాన్యమా ? సోదరా ! "నీవి" యను ధాన్యము నా పశువులును పక్షులును నారగింపలేదా ? భుజింపఁబడినవాని మఱల తెమ్మన్న నే నివ్వగలనా ?

శంభా—ఇవ్వకున్న నీవొనర్చిన ధాన్యనాశనమునకై నేను సకుటుంబముగా చావవలయునా?

తుకా—వలదు. సోదరా? మీాయందఱిప్రాణము లా ధాన్యముపైననే యాధారపడియున్నవా? నిక్కమా? రాజాధిరాజులనైన సరకుగొనని మృత్యుదేవత నీధాన్యముపైననే యాధారపడియున్నదా? కానిమ్ము! యీగృహమునందున్న వస్తువులలో నీయిచ్చవచ్చినవానిని గైకొని విక్రయించి సుఖముగ స్థిరజీవులైమనుఁడు.

జిజి—ఆ! ఏమిత్యాగము. దానకర్ణులు! యింట నేమూాల చూాచినను ధనరాసులు మూాల్గుచున్నవనియా యిచ్చవచ్చినరీతి దాన మొనర్చుచున్నారు.

తుకా—దేవీ-

జిజి—చాలునిఁక. పడియుండుమూావల. నీయట్టి చేతగాని వానికి పెత్తనములు కూడనా? ఓరీ! అధమా! ఊరక పోయెదవా లేదా?

శంభా—కదలను. నేఁడు నాధాన్యమైనరావలయు. లేకున్న నాప్రాణమైన పోవలయు.

తుకా—దేవీ! వేడికొందును. సాకొఱకుగాకున్న యనాదిగ నీవంశమునకే విమలయశశ్చంద్రిక నార్జించిన పతిభక్తికొఱకైన-నీ

వింకను కొంతకాలము సుమంగలీత్వమును కోరుదు వేని యీవిషయ మున మాత్ర మడ్డురాకుము.

జిజి—బెదరింతువా? వలదు. అడ్డమువచ్చిన నీకు పాదరక్షా ప్రయోగము తప్పదు.

తుకా—(తలవంచి) శ్రీహరీ! రంగా!

జిజి—కన్నవారి పాదరక్షాప్రయోగముఁ సైచుటకన్న భార్య పాదరక్షాప్రయోగమధికమా!

తుకా—రంగా! పాండురంగా! నీకరుణ- నీదయార్ద్రభావము- నీభక్తజనపరీక్షామసీమయప్రతిమానము-అనిర్వచనీయము. నేదుర్బలుఁ డనే? పాపపంకిలనిమగ్నుఁడనే? మమకారబాధితుఁడనే? యీవిషమ పరీక్ష భరింపగలనా? అయ్యో! ఈసంసారదవాగ్ని యంతకంతకుదుర్భ రమగుచున్నదే? దేవీ! కృతజ్ఞుఁడ చక్కని యుపదేశమొనర్చితివి. ఆ జన్మముఁ దీని మఱువను నీయుపకార మీజన్మమునతీర్పజాలకున్నను ముందుజన్మముననైన తీర్తును.

మహా—అమ్మా! (తుకారామ్ సమీపించును)

తుకా—ఏమి నాయనా?

మహా—వలదు. నాచెంతకురావలదు. ఈకొన్ని ఘడియలైన జీవించియుండుట నీకిష్టములేదా? ఏమీ! అవినిక్కంపు కన్నీటిధార లేనా?

తుకా—కావు. తనయా! యివి కన్నీటిధారలుకావు. శోక భరంబునను నీనిందావాక్యభరంబునను కఱిగి కన్నీటిరూపమున ప్రవ హించు నాపంచప్రాణసర్వస్వ ధారలు. మహదేవా! నీవొక్కమరణ బాధ ననుభవించుచున్నాఁడవు కాని, యీలోకమున నేవైద్యులచే కాని, యే యోషధీరాజములచే కాని యెన్నటికిని శాంతినందని వేద నాయాతహింసాగ్ని నిర్దహించుచుండ క్షణక్షణమున కీ నిర్భాగ్యుఁ డనేక శతసహస్రమరణవేదన లనుభవించుచుండ లేదా?

జిజి—నిక్కమే? అయిన చావ రేల?

తుకా—దేవీ!

జిజి—ఔను. కష్నవారి పాదరక్షాప్రయోగములు సైంచు నీకు సతిగా నుండుటకన్న విధవనైయుండుట మేలు.

తుకా—(మోకరించి రెండుకరముల శిరమును పట్టుకొని జిజియాను చూచుచు) ఓ తుకారామ్ నామకజీవచ్ఛవమా! యిందఱిన్ని విధములనీమృతికై శాపోదకములొసంగుచున్నను నీవ్యర్థతరజీవితగ్రంథమున కానలువ 'సమాప్తి" యని వ్రాయనేలేదా? లోకమున ప్రాణులందఱి సుఖదుఃఖముల నేగాక యందఱి యాయుః పరమాణములును యాపరమేష్టి నీకేయొసంగెనా? (గొంతుకబట్టి నులుముకొనుచు) నిన్ను బాధించి హింసించినను నీకు మృతి-

రుక్మ—(కనులు తెఱచి) నాథా! జీవితేశ్వరా!

తుకా—(చేతులు నేలపైనాని క్రిందచూచుచు) లేదు. జిజియా లేదు. ఈనిర్భాగ్యునిపై యామృత్యుదేవతకును కరుణలేదు (తలయెత్తి) ఈకలుషాత్ముడింకను నెందఱిని హింసించి వధింపవలయునో? ఎన్ని వేదనాహింసల ననుభవింపవలయునో!

రుక్మ—బాధ! ఆయాసము. నాథా!

తుకా—అనుభవింపుము. దురదృష్టదేవతా! యీనిర్భాగ్యుని కర్ధాంగి వైనందున కలుగు ఫలమును సంపూర్ణముగ ననుభవింపుము. నన్నేలపిలచెదవు? బ్రతికియున్న యీనిమేసమేని శాంతిలేక నాస్పర్శచే లోకాతీతవేదనల ననుభవింపనెంచితివా?

శంభా—తుకారామ్!

తుకా—గైకొమ్ము యీఇంటియందలి వస్తువుల-

జిజి—వలదు. ఒకట-వస్తువునుతాకితివా శిరము బ్రద్దలగును. (యిక్షుదండమును ధరించి)

తుకా—సంతోషము. నేనేయొసంగెద. యీపాండురంగని యమేయమాయామహిమ (పోఁబోవ జిజియాకొట్టును చెరుకు, రెండు ముక్క లగును.)

జిజి—మూర్ఖా! అయినదా?

తుకా—(క్రిందనున్న చెరుకుముక్కల చూచుచు) ఈకఠిన కర్ముని శిరస్పర్శచే రూపుమాసిభూపతితవైనను యీదీనునకు ధర్మో పదేశమునే చేయుచున్నదానవా? ఔను! జిజియా! ఇక్షుదండము రెండుతునకలైనను నీనాధుని శిరము బ్రద్దలు కాలేదని చింతింపకుము అది నీదోషముకాదు. కాంతా! యీదీనుని శిరముమాత్రమే గాక హృదయముసైతము కఠినశిలాసదృశమగుచుండ నీవేమిచేయగలవు. (శంభాజీవైపుచూడకయే) సోదరా! మనవివాద మీయిక్షుదండమే పరిష్కరించె. ఇందలి వస్తుసమూహమునం దర్ధము కుటుంబముపాలు రెండవయర్ధము నాపాలు కావున (మెడనున్నహారముతీయుచుండ)

(ప్రవేశము: గోపీచందు ఉద్యోగితో)

గోపీ—వలదు. వలదు. యీఆస్తియంతయు నాయధీనమైనది. ఇందలి చిల్లిగవ్వయైన తాకవలదు.

జిజి—చందుగారూ! ఏమి యీయాగడము.

గోపీ—ఇదియా? బాకీనివసూలుచేయు యాగడము. అయ్యా ఉద్యోగిగారూ! నిలచితిరేల?

జిజి—అయ్యా! యిదియా మమ్ము బాధించుటకు సమయము. మేము పారిపోపువారమా! ఆస్తిలేనివారమా?

(ప్రవేశము: రామేశ్వరభట్టు వేరొకవైపునుండి)

రామే—తుకారామ్! ఏదీ నాజీతము.

జిజి—ఏమయ్యా! బ్రాహ్మణా! నీకు కనులు తలకెక్కినవా? నీయజమానిని, దయాపూర్వకముగ నినుఋణవిముక్తునిచేసి నిన్ను పాలించి పోషించుచున్న నీస్వామిని నేకవచనమున సంబోధింతువా? ఏదీ! ధనము. గోపీచందుగారి బాకీకై కావలయును.

రామే—ఎందున్నది ధనము ?

జిజి—ఏమీ! నీవు మావ్యవహారములన్నియు చూచు దివానువుకావా? ఏది! మూలధనముగా దాచియుంచిన మూడువేల వరహాలు?

రామే—నష్టము. వ్యాపారమున నంతయు నష్టము!

జిజి—నష్టమా! అంగడియందలి వస్తుసమూహము?

రామే—అప్పులవారిపాలు.

జిజి—పరిహాసములుకావుసుమా! పేటికయందు—

రామే—చిల్లిగవ్వయైన లేదు

గోపీ—మోసము. మోసము. అయ్యా! ఉద్యోగిగారూ! నిలచితిరేల?

తుకా—ఆగుఁడు. చందుగారూ! ద్విజచంద్రమా! ధనమేమియు నిలువలేదా? కానిమ్ము. నాపైతృకమగుస్వత్వమంతయు విక్రయించియైన యీచందుగారి బాకీధన మిప్పింపుము.

రామే—నమ్మకుఁడు. చందుగారూ! ఆస్తియేమియు లేదు.

జిజి—మూర్ఖా! మాపొలము—

రామే—గోష్పాదమంతయు లేదు.

జిజి—ఏమీ! యీయూరనున్న మాగృహములు-భూములు తోఁటలు—

రామే—అప్పులవారిపాలు అందర్థము నాబాకీకై - విక్రీతము లైనట్లు నీనాథుని స్వహస్తలిఖితపత్రము లున్నవి.

జిజి—ఆఁ - ఆఁ - దురాత్మా! నీవు బ్రాహ్మణుఁడవేనా? నీవు మానవరక్తముననే జనించితివా? (సమీపింప)

రామే—మరియాదగ దూరమున నిలుము. ఎవరికికావలయు నీయుద్యోగము? కావలసియున్న నీపతినే నాచెంత—

జిజి—ఆఁ! బ్రాహ్మణహంతకా! నీవేమనెదవా! అయ్యా! రాజకీయోద్యోగిగారూ! బంధింపు మీస్వామిద్రోహచండాలుని—

యిదియే—యిప్పుడో—యిఁక క్షణమునకో చావనున్న నాకుమా రుని యాన - యీపాఱుఁడు స్వామిద్రోహి - కృతఘ్నుఁడు - చోరుఁడు- లేకున్న వచ్చినరెండుమాసములకే యీగోచిపాతరాయుఁడు రెండు వేలనిష్కములస్వత్వమును సంపాదించునా! ఊఁ - బంధింపుఁడు - (ఉద్యోగి బంధింపఁబోవ)

తుకా—ఆగుఁడు—వదలుఁడు బ్రాహ్మణుని పోయినది నా ధనముకదా! నే క్షమించుచుండ - నాకులేనికోపము మీకేల? ద్విజ చంద్రమా! ఏదీ నన్నొకతూరి చక్కఁగ పరికింపుము. మీకంతధన ముపై నాశయేయున్న నాతో నేలవచింపవైతివి? నేనే మనసార— చేతులార - నాస్వత్వమునంతయు - పరమసంతోషమున నొసంగు చుంటినే! ఔనా! నిక్కమా! నాధనమంతయు పోయినదా! నా స్వహస్తలిఖితపత్రములున్నవా? ఔను. సత్యదేవత కావాసస్థానమైన నాలుకయే యిచ్చవచ్చినరీతి తిరుగుట కుపక్రమించిన పత్రములు మాత్ర ముదయింపవా! మఱచితి - కావలసిన మీచెంత నొఖరు పదవి నిత్తురా! సంతోషము! ఇప్పుడు నన్నావరించిన యాపద లిం చుక తొలఁగిన - సంతోషమున నంగీకరింతు.

రామే—ఏమీ! ధనమునకేనా!

తుకా—ఆఁ - ఔను - మీరెంత నిర్నామమొనర్చినను యిం కను చచ్చియు చావక పరితపించు మీమానససాక్షిణీదేవత నుద్బో ధించి—మీకును - నాకును - యామోక్షధనమును సంపాదించు టకై - కానిండు - ద్విజేంద్రా! ధనమేమో యార్జించితిరి - కాని -

గీ. ధర్మభంగి మావార లాధనముఁ గూర్చ,
చనిరె, నదియు, చెప్పకయె నఱా వనట ముంచి;
ధర్మహీనత గూర్చి తద్దాని నెచ్చ
రికనినున్ గూడ వంచించి యేగునేమొ!

పోయిరండు! ద్విజేంద్రా! నాభార్య క్రోధమానస! ఆయమ మిమ్మేమియు ననకమునుపే పోయిరండు!

ఉద్యో—(మహాదేవుని శవముపట్టి) తీసివేయుము—

తుకా—ఆఁగుము- నిలుము దూరమున! నీవు భారతీయుఁడ వేనా! మానవజనసామాన్యములైన దయాదాక్షిణ్యపశ్చాత్తాపములు నీయందుమాత్రము నేఁ డట్టె విధ్వంసితములయ్యెనా? ఈ బాలకుని తుదియుచ్ఛ్వాస మింకను తనవేఁడిమిని బాయలేదే! నీకు పాపభీతి లేకున్నను- వీనిమోమున తాండవమాడుచు- తుద కంద ఱును నా బారిఁ జిక్కుట తప్పదని చెప్పకచెప్పుచున్న మృత్యుదేవతను గాంచి ననైన భీతికలుఁగదా?

గోపీ—(ఉద్యోగి సందేహింప) పోయెదవా? ఉద్యోగమునకు దత్తాంజలి యొసంగెదవా! (ఉద్యోగి సమీపింప)

తుకా—మానవా!- మానవరూప ఘోరకఠినపిశాచమా! (రెండుచేతుల నుద్యోగికంఠమును బట్టి) తనువుపై నీకాసలేదా?—

రుక్మ—(ఇంచుక లేచి) శాంతము- శాంతము- జీజీ!— శాంతము-

తుకా—(స్తబ్ధుఁడై- చేతులు తమంత యుద్యోగికంఠమును వీడ) ధన్యవు- రుక్మా!- ధన్యవు! దుర్భరమరణావస్థనుండియు నీయర్ధాంగినీత్వమును సార్థకపఱచి, నేను దురంతక్రోధ పిశాచమునకు బానిసనగుటఁ గాంచి- యజ్ఞానావస్థనైన- "శాంత" మనెడిమంత్ర రాజము నుపదేశించితివా ! ధన్యవు! రంగా ! వైనతేయతు రంగా ! నీ వపూర్వకరుణాసముద్రుఁడవు ! అయినదా ! యింకేమైన నున్నదా ! చూడుము. వెదకుము. భక్తచారిత్రములనెల్ల - క్రొత్త క్రొత్తబాధల క్రొత్తహింసల వీనికై సృజింపుము. అపుడు నీ వార్త రక్షకుఁ డగుదువు. దీనశరణ్యుఁడ వగుదువు.

జిజి—చంపుగారూ ! మమ్మిట్లు బాధించుట న్యాయమా ?

తుకా—బేలా ! నీ కింకను పిచ్చి వదలలేదా ? అయ్యో నా కార్య పొరపడితె ! ఆతన్వి మీరింకను సువివేకమానవజాతికి చెందిన

వారనియె భావించుచున్నది. క్షమింపుఁడు - కాదు - పాపము - మీహృదయములమాత్ర మాపరాత్పరుఁడయోమయకరాళ శిలలచే నిర్మించెననుట యాతన్వంగి యెఱుఁగదు. ప్రపంచమున నందఱు గతిం చినను, మీరుమాత్రము, మీయన్యాయద్రోహకార్యములచే నార్జిం చిన ధనరాశిని సింహాసనముగఁ జేసి, కలకాలమిట్లే మనియుందురని యెఱుఁగరు కానిండు; నిరపరాధియగు నొక్క-బాలకునియొక్కయు, నబలయొక్కయు ప్రాణము లున్ననేమి! చన్ననేమి! లోకమున ధనమేకదా ప్రధానము. ఆఁ - జిజియా! మహాదేవుని - కాదు - మహాదేవునిశవమును - దుఃఖింపకుము. బేలా! దుఃఖించుటకు మనకు వ్యవధియేదీ - ఆవలనుంచుము - వలదు—

గీ. చనుచునున్నారు ప్రీతిని మేనంబు, ప్రాణు
లెంద, తెందఱో వారికై యేడ్చి రబల!
మఱల రా రొక్క-రును, కృపామతిని, బేల!
మృత్యుహృదయంబు కన్నీట మెత్తపడునె!

లేక యేడ్చెదనందువా? బిగ్గరగ నేడ్వుము! నీరోదనధ్వానములే రోదసీకుహరము నిండి, యీయజాండభాండమును భేదించి, యందెందోయుండెడి యా వేదండవరదుని హృత్పుండరీకమున దాఁగి యున్న కరుణ, దయ, వాత్సల్యమణుల వెలికి లాగఁగలవేమో చూచెద! రుక్మా! రమ్మా! పరలోకమున కేగుచు, పరమపాతకియగు నీపతితోడపై నించుక విశ్రమింపుము! మరణించుదానికి మంచమైన నేమి—మండునగ్నియైన నేమి,

జిజి—నాథా!—

తుకా—శాంతము! మృత్యుదేవతా! నీకపుడే యొక ప్రాణమునుబలియొసంగితి. నీవిపుడు గ్రహించుచున్న యీయమూల్యరత్నము విల యెఱుంగుదువా! ఇది లోకాతీతపతిభక్తిసమేత! రుక్మా! నన్నిఁక యాదరించువా రెవరు? మాటాడించువా రెవరు? దైవమా?

యీసంతస మొక(-టియైన యీనిర్భాగ్యున కుండరాదా! పరుండు ము రుక్మా! యిదియే నీనాథుఁడు నీకొసర్చు కడపటియుపచారము. ఈనిర్భాగ్యునియంక పేటికయే నీమరణశయ్య! వింటివా! పీని కీవిశాల ప్రపంచమున యీ శరీర మొక(-టితప్ప నాయనునదేదియును లేదు.

(ప్రవేశము: రాజభటుఁడు.)

జిజి—ఇదియేమి మఱల క్రొత్తయనర్థము!

రా. భ—శేటుగారూ! మీ దివాను రామేశ్వరభట్టు నేరా రోపణచే మిమ్ము బంధింప రాజాజ్ఞయైనది.

తుకా—అయినదా! ద్విజచంద్రమా! ఈశరీర మొక(-టియైన 'నాది' యని భావించియుంటిని. దానిని సైతము ఛేదించి, దాసున కీ యుపకారమును మీరే యొనర్చితిరా! సంతోషము. (భటునితో) నిలిచితివేల? బంధింతువా! కానిమ్ము! రుక్మా నీ కీయాశ్రయమును కూడ దైవము తీసివైచెను. నే నేమిచేతును. అనుభవింపుము! శృం ఖలములఁ దెచ్చితివా! బంధింపుము. కావలసినదే! తుకారామ్! పాండురంగఁడనియు, భక్తియనియు విశ్వసించినందుల కీప్రతిఫలము నీకు కావలసినదే!

బ్రాహ్మ—శేటుగారూ! శ్రాద్ధకర్మ యున్నదా! లేదా?

తుకా—సందేహమేల? దయాపూర్వకముగ నీబ్రాహ్మణో త్తముఁడు బ్రదికియున్న మాకందఱికిని నొక(-నిముసమున శ్రాద్ధమును చేయించుచుండ చచ్చినవారికి కొఱఁతకల్గునా!

శంభా—ఓరీ! దొంగా! నాధాన్య మేదీ? నాగతి యింత యేనా?

రామే—నాజీతము తుకారామ్!

తుకా—దాసుఁడు - అభివాదన మొనర్చుట కైన యసమర్థుఁ డైన - దాసుఁడు - ఈనిర్భాగ్యునిచెంత నేమియు లేదే - తనువు రాజభటుల యధీనము; ఆస్తి - గోపీచందుగారి పాలు; భార్యాపుత్రు

లు - ఆపరేతపతియధీనము; మానసమన్ననో - సకలాంగముల నుడికించు క్షణక్షణప్రదహ్యమానదుర్భరసంతాపాగ్ని పాలు! అయ్యలారా! మీకు తృప్తియేకలుగునేని - వీనిచెంత - యింకను రక్తమాంసములున్నవి - మీయిచ్చవచ్చినరీతి పంచుకొనుఁడు !

రుక్మ—నాథా ! మాకేదిదిక్కు ?

తుకా—మృత్యువు—రుక్మా !

జిజి—ఛీ - ఛీ - అందఱిని చావమందువా ?

తుకా—ఔను - అందఱికిని మరణమే శరణ్యము ! చావుము రుక్మా ! నీ కీలోకమున తావు లేదు బేలా ! కలికాలమున - యీ లోకమున - నినుబోలు సాధ్వీమణులకు తావు కలదా ? చావుము - మీ యిరువురివరలోకప్రయాణమును, నా కారాగారప్రయాణమును నొక్కతూరియే ప్రవర్తిల్లితీరవలయు. చావుము - మీ యిరువురిమరణమును కనులార చూచినకాని నాకు సంతసము కలుగదు.

రుక్మ—నాథా ! - నాథా !-

తుకా—చచ్చితివని తలంచితినే ! రుక్మా !- యింకను చావలేదా ! బేలా ! స్వార్థభూయిష్ఠమగు నీప్రపంచమును వీడి - యేలోకమునకో యేగుచు, నింకను "నాథా" యని సంబోధించి యేల పాపమార్జింతువు ? వీఁడు నీకు నాథుఁడా ! పరేతనాథుఁ డగుఁగాక ! చావుము. (హృదయమును కొట్టుకొనుచు) చూచితివా ! బాధలేదు- యీహృదయ మిపుడు కఠినశిలాసదృశము. హాహ్హాహ్హ - చావుము. జిజియా! నీవును చావుము. బ్రాహ్మణా ! నీవును - నీవు - అందఱును చావవలయు, రుక్మా ! చావుము. శీఘ్రముగ - ఆఁ - ఒక్కక్షణము. తొలుత పైతృకర్మ - పిదప నీమారణకర్మ ! కానిమ్ము ! బ్రాహ్మణా! పిలువుము పితృదేవతలను—

(బ్రాహ్మణుఁడు మంత్రము ప్రారంభింపః—

ప్రవేశము: గంగాధరుఁడు.)

గంగా—వీలులేదు - గురుధిక్కారమునకై యితనికి కులబహిష్కార శిక్ష విధింపఁబడినది.

బ్రాహ్మ—స్వామీ !—

తుకా—వీలు - లేదు - హాహాహా ! వినిపించుటలేదా ? వెఱ్ఱి బ్రాహ్మణా! నాకు శ్రాద్ధము జరిగినకాని, నాచే శ్రాద్ధకర్మ చేయించుటకు వీలు - లేదు. నీకును సంతియే రుక్మా ! బ్రాహ్మణోత్తముల వేదమంత్రముల సాయములేకయే నీవు స్వర్గారోహణ మొనర్ప వలయు. చావుము. శీఘ్రముగ - పాపము మనయింటి కేతెంచుటకై - విమానారూఢులై పితృదేవతలు సిద్ధముగ నుందురు కాఁబోలు ! నీవు - రుక్మ శీఘ్రముగ మరణించి - స్వర్గమున కేగి - యోవెఱ్ఱి పితృదేవతలారా ! మీకు శ్రాద్ధము లేదు - మంత్రములేదు - పిండ ప్రదానము - లేదు - తర్పణము - లేదు -

శంభా—నాధాన్యము తుకారామ్!

తుకా—లేదు- లేదు.

రామే—నాజీతము?

తుకా— లేదు-

గోపీ—నాబాకీ?-

తుకా—

ఉ. లేదు ధరిత్రి ధర్మకళ- లేదు జగంబున సత్యశక్తియున్
లేదు ప్రపంచసంభరణలీలయు, నీశ్వరభక్తి చిన్మయా
మోదవికాస మెందులనులే దదె లోక మలోకమయ్యె నా
వేదము, రంగఁడున్, స్మృతులు, విప్రులు, భక్తులు లేరు-లేరిలన్.

గంగా—అయినదా! తుకారామ్! కులక్రమాగతమగు గురువుల పూజమాని, రాళ్ళనుండియు, చెట్లనుండియు నేర్చినవిద్యచే, పంచముని పాదదాసుఁడగుట కిదియే ఫలము! ఇదిగో నీరంగఁడు! (విగ్రహమును చేతికిచ్చుచు) గురువుగారేల? రక్షింపనీపాండురంగఁడు కలఁడుకదా!

తుకా——కలఁడా? పాండురంగఁడు కలఁడా? ఏఁడీ——ఎక్కడ? ఎందున్నాఁడు? చూచితిరా! యిదియా? మట్టిబొమ్మ! స్వార్థపరులగు జడదారులు లోకవంచనార్థము నిర్మించిన మృణ్మయ విగ్రహము. లేఁడు- పాండురంగఁడు లేఁడు- వేదములు లేవు. భక్తులు లేరు లేరు. హే సనకసనందనవందననందనా! నీవు కలవా? లేవు- లేవు- కల్ల- అసత్యము- అంతయు భ్రాంతి—— ఓపండరినాథా! నీవు పరమపద సనాథుఁడవా! కావు. కావు నీవుండుటయే నిక్కవమైన, వేదములు సత్యములైన ప్రపంచమున హైందవమతమే యథార్థమైన- యేదీ రమ్మ! (విసరి నేలపై) హహ్హహ్హా! ప్రసందితివా! చూర్ణమైతివా! హహ్హా ఎందుచనియె నీయమేయమహామహిమ ! నన్ను రక్షింపఁజాలకున్నను తుదకు నిన్ను నీవైన రక్షించుకొనఁగలిగితివా! నీమహిమయంతయు నింతయేనా? హహ్హహ్హా! యిదిగో నిన్ను కాలిరాచి——

(లోన- వీథిలో- రోహిదాసు- అనుబంధము)

(తుకారామ్ చకితుఁడగును- మానసికగగనవీథినావరించిన ప్రబలసందేహగాఢతామిస్రమును భేదించు ఆశాపూరితవికాసము మందమందముగ నాక్రమించుచుండ- భటులచే నీడ్వఁబడుచుండ-)

యవనిక పడును.

దృశ్యము 3.

సమయము: సాయంకాలము.

తుకారాము గృహసమీపప్రదేశము: రోహిదాసు కొఁదలు రాళ్ళురువ్వుచుండ_ కొఁదలు కసరుచుండ)

(అనుబంధము 18)

రోహి——అకటా! పంచములబాధలు- భరింపరానివే- ఏమి చేతును? రంగా?

గీ. ఏల సృజియించినాడ వీమాలజనుల?
నెవ్వ రేవేళ నిందించి హింససేయు
మారువలుకక తలవంచి బ్రదుక నీవె
వ్రాసితో నొసట? విధియొ? ప్రాప్తియేమొ? (నిష్క్రమము)

శ్రీ రాజరాజేశ్వర్యై నమః — శ్రీ సుబ్రహ్మణ్యాయ నమః.

భక్తతుకారామ్.

తురీయాంకము

దృశ్యము: ౧

సమయము: ప్రాతఃకాలము

(గోపీచందుగృహమునందలి యొకగది; అద్దమును చూచుచు- నీళ- నిట్టూర్పు విడచి)

(అనుబంధము 19)

నీళ—(పాట నాపి) లేదు- భారతీయసారస్వతమున పాతివ్రత్యము- పతిభక్తియను సువర్ణాక్షరములే కాని ప్రణయము, సౌందర్యము లనునవి గగనకుసుమాయమానములు- వినుము. భక్తి-అంతయు భక్తి స్వార్థభూయిష్ఠమగు భక్తికాదు- నిర్మలభక్తి- దాని యందే ప్రేమ.

(అనుబంధము 19 యందలి చరణము)

(ప్రవేశము: గోపీచందు)

గోపీ—నీళా! నీళా!

నీళ—(చూడకయె పాడుచుండును)

గోపీ—(సమీపించి భుజముపై కరమిడి) నీళా!

నీళ—(పాట నాపి మగని నవలోకించుచు- మోకరించి)

నీళ—జన్మజన్మాంతరకృతపాపపరిహారణములఁట!—

జోకా—నీ మొహమఁట—

గోపీ—అబ్బో! అంతగొప్ప వేకాని - గేహేశూరన్యాయ మునకా?

నీళ—అనురాగభక్తిసుధావాహినీనిలయములఁట!-(అనియంత పీఠినుంప చరణముల లాగును. గోపీచందు క్రిందఁబడును.)

గోపీ—అమ్మా! - అమ్మా!-

జోకా—ఆఁ - ఆఁ - వెధవపీనుగా! యిదెక్కడివల్లకాటి భక్తియే?

నీళ—(నిశ్చేష్టయై యిరువురిని చూచుచుండును.)

జోకా—నీకేమి దయ్యముపట్టినదా! భూత మావేశించినదా? (కొట్టఁబోవ)

గోపీ—(క్రిందనుండియే) జననీ!—

జోకా—(ఆగి - గోపీచందును చూచుచు ఆఁ - ఏమి పుత్ర రత్నమా?

గోపీ—హాం (గొంతుక సవరించుకొనుచు) నే చెప్పున దేమనిన—

జోకా—ఆఁ - నే వినున దేమనిన—

గోపీ—నీళ యేమియు తెలియని ముగ్ధ. 'భస్మచ్ఛన్నాగ్ని న్యాయము.

జోకా—నీవు సర్వమును తెలిసిన పండితుఁడవు. మూర్ఖ న్యాయము—

గోపీ—అది కాదు మాతా!

జోకా—అది కాకున్న నింకేమి పుత్రకా?

గోపీ—మఱీ - యేదో - యథారాజీన్యాయమున—

జోకా—నీ మోహంన్యాయము - మూర్ఖా! (నీళతో) అలా చూస్తున్నావేం?—

నీళ—శాంతము. భవ్యతరప్రేమవాహినియం దీర్ష్యాక్రోధములకు తావులేదు - పతిదేవా! ఈ దాసికి భవదీయచరణములే ముక్తి సౌధసోపానములు—

గోపీ—కావు - కావు - దూరమున నుండుము - అమ్మా!-

జోకా—అమ్మోయ్యా నాయనా! ఇదెక్కడి విలక్షణపుపెండ్లము దొరకిందిరా బాబూ నీకు?

(ప్రవేశము: రామేశ్వరుఁడు)

గోపీ—బాబూ! మళ్ళా తయ్యారైనారా? మే మేదైన మాట్లాడుకుంటూంటె సరి - తాము "హాజరు"

జోకా—గొప్పపండితులు కదా స్వామీ! విద్యాసద్గుణాలు ఒక్కచోట యుండవా యేమి?

రామే—అదికాదు జోకాబాయిగారూ! మీకోడలిపుడు తుకారామ్ చెంత క్రొత్తవిద్య నభ్యసించినది. దాని నిచ్చట యనుభవపూర్వకముగ నేర్చుకొనునఁట—

గోపీ—ఏమివిధ్య? కార్యార్థిన్యాయమున అడుగుచున్నాను!

నీళ—నిర్మలప్రేమవిద్యను!

జోకా—అదేమిటి? నీళా!

నీళ—ఔను - మాతా! రాగద్వేషాదిదుర్గుణవిధానమై, పశుపక్షులకు సైతము సహజమగు యన్యదేశీయాంగనల తుచ్ఛేంద్రియ సంజాతమగు మోహవికారము కాదు - భారతీయప్రేమ. తైలధార వోలె నిశ్చలమై నిరుపమానమై జాగ్రత్స్వప్నావస్థలయందును మానక, నైహికాముష్మికముల సతీపతుల నైక్యమొనర్చి, యేగురువరేణ్యులచేకాని, యేరాజమార్తాండులచేకాని, తుదకు ముడివైవగలిగిన యావేదమంత్రములచేకాని—ఛేదింపరాని బంధమై, వివాహానంతరమున జనించి - మరణించినను బాయని ప్రేమబంధము—

గోపీ—నిత్యమై, నిర్మలమై నిరుపమానమై, నిర్వికారమై, అబ్బా! ఎంతపెద్దమాటలు - చిట్టాఅవర్జాలలో యివి లేవు.

జోకా—అయితేనీళా! మళ్ళా యింటి కెందుకొచ్చావు?

నీళ—ఆ ప్రేమవిద్య నిచ్చట నేర్చుకొనుటకు - యీపాఠశాలలో—

జోకా—నయమే బాబూ! నాయింటిని బడి అన్నావుకాని-యింకా సత్రమనలేదు-

నీళ—కాదా తల్లీ! యిదియే భారతీయగృహముల యుత్కృష్టతరపూర్వాచారములని నిరసింపబడుచున్న హైందవధర్మముల కావాసస్థానమైన పతిగృహమే—

సీ. తల్లికైవడి నన్నితప్పుల సైచి పు
ణ్య మొసంగు సతుల దేవాలయంబు;
వలదన్న, సద్గ్రంథపఠసకష్టము లేక
పలుశాస్త్రముల నేర్పు పాఠశాల,
శ్రమలేక, తనయంత, సర్వంబు సమకూర్చి
యానంద మొసఁగు విహారభూమి;
హరిహరాదులనైన నాడింపఁగల భవ్య
మహిమ చేకూర్చు సన్మంత్రశాల;

గీ. సతులయనురాగసర్వార్థసాధకంబు
కాంతసౌభాగ్యకల్యాణకల్పకంబు
ప్రణయత్యాగోపదేశవైరాగ్యశాల
పతిగృహం బెందు, సతులకు పాఠశాల.

జోకా—అమ్మగయ్యాళీ! ఎంతచదువుచదివితివే! గడపదాటితె మళ్ళా నాగుమ్మం తొక్కటానికి వీల్లేదని చెప్పలేదూ! ఎందుకొచ్చావు సిగ్గులేక - నడూ యీపాటికవతలికి—

నీళ—అమ్మా! గురూపదేశ మయినపిదప తండ్రియింటికి వెళ్ళిన నచ్చటను నాకు తావు లేదఁట!- యీగృహమును వీడ నాకు ఆజ్ఞ లేదు.

జోకా—ఇదిగో చీపురు ఆజ్ఞ - పోయెదవా! లేదా?—

(ప్రవేశము: రోహిదాసు మేన రక్తము స్రవించుచుండ)

జోకా—దయచేయండి బాబూ! లోపలికి దయచేయండి.

రోహి—అమ్మా!

జోకా—సందేహ మెందుకు నాయనా! శూద్రుఁడు మహాత్ముఁడై యగ్రజన్మాలవారి కాచార్యుఁడైనప్పటినుండీ కడజాతివారికి కనకాభిషేకాలు జరుగుతున్నాయి. బాబూ - దేవతాగృహంలో పీట వేయమందువా!

రోహి—అమ్మా! మారంగనికి దాహమగుచున్నది.

గోపీ—అమ్మా! వాన్ని యేమీ యనకుము. వానివ్యవహార మంతా "పయోముఖవిషకుంభన్యాయం"

జోకా—దాహమా! దేవునికి తీర్థము కావలయునా?

రామే—అధమా! దాహమని యిలు చొచ్చెదవా! నూతికడ కేగ లేకపోతివా?

రోహి—అయ్యో! పోయితిని- కాని- యందున్నవారు నన్ను కసరితిట్టి పొమ్మనిరి. బాలకులు రాల రువ్విరి. నదికి పోవ- కొందఱు పుణ్యాత్ములు కుక్కల నాపై ప్రేరేపించిరి.

నీళ—అయ్యో! పాపము! ఎంతదారుణము ? భారతదేశమునకు కుక్కలకున్న స్వాతంత్ర్యముసైతము సజాతీయమానవునికి లేదా ఓయీ దీనుఁడా ! ఆగుము నేనిచ్చెద నీరమునిని—(లోని కేగును)

గోపీ—అమ్మా! రక్తముకూడ కారుచున్నదే!—

జోకా—ఏం- అయితే!

గోపీ—అబ్బే! చెప్పాను- అంతే- అంతే- అప్రసక్తనిషేధ న్యాయము!

రోహి—స్వామీ! మీకును యేదైన దెబ్బ తగిలిన రక్తము వచ్చునా ?

గోపీ—రానుమతీ?—

రోహి—నిక్కమే! అగ్రవర్ణములవారి శరీరములును నంట రానివారి శరీరములవలె రక్తమాంసములతోనే నిర్మింపఁబడినవా?

గోపీ—ఆఁ- అర్ధజరతీన్యాయ మటరా?

రోహి—స్వామీ! మీరక్తము బంగరువర్ణము కలిగియుండునా?

గోపీ—ఓరి బుద్ధిహీనుఁడా! మా రక్తమును యెఱ్ఱగానుండును.

రోహి—అయిన నంటరానివారికిని నగ్రవర్ణములవారికిని భేద మేమి?

గోపీ—ఇదియా నీప్రశ్నలకు కారణము- బాగున్నది. స్వదీపచుంబన న్యాయమా! అది నీకర్మ.

రోహి—నాకర్మ నన్ను బాధించును కాని, నన్ను తాఁకిన మిమ్ములను కూడ బాధించునా?

(పునఃప్రవేశము:—నీళ- నీటిచెంబుతో)

నీళ—ఇదిగో నీళ్ళు.

జోకా—ఇదేమి పోగాలమే! కడజాతివారికి దాహ మిత్తువా!

నీళ—అమ్మా! దాహముచే వాఁడు ప్రాణములు బాసినన?

జోకా—మఱీమంచిది- ఒకఁడు కాదు వేయిమంది చండాలులు చస్తే మాత్రం మేంమతం పూర్వాచారాలకోసం?

రోహి—అమ్మా! చావనున్న వానికి నీరిచ్చిన మతమంతయు పోవునా?

జోకా—పోదూ మఱి- మన్నుగొట్టుక మఱీ పోతుంది—

నీళ—అకటకటా! జగదేకజనకుఁడగు నాపరమేశ్వరునిచే సృజియింపఁబడిన, యాసర్వేశ్వరస్వరూపుండగు నొక్కసజాతీయ మానవ జీవితముకన్న మత మెక్కుడగునా? అమ్మా! మతములు- ఆచారములు - మానవకల్పితములు. మతములను- ఆచారములను

మఱల కల్పింపవచ్చు కాని. అమ్మా! ఒకప్రాణి తన జీవితమును బాసిన- యీలోకమునను న్న మతములన్నియు కలిసినను ఆచార ముల యావచ్ఛక్తిని వినియోగించినను, నొకక్షణమైన చనిన జీవి తమును మఱల నొసంగఁగలవా?

గోపీ—వలదు నీళా! అమ్మమాట వినవలయు!

నీళ—భాగ్యము. పతిదేవా! ఓయీ నిర్భాగ్యుఁడా! తుకారామ్ నీమాహాత్మ్య మెఱింగిన నేమి? నీకు దృఢభక్తి యున్న నేమి? నీవంటరానివాఁడవు. నీవా దైవముచే సృజింపఁబడలేదు- నీవు మానవుఁడవు కావు. వింటివా! నీవు తపించి చచ్చిననుసరియే నీకిందు దాహశాంతికై యొకనీటిబిందువైన లభింపదు. మాబాధల- మాహింసల భరించుటకై యాసర్వేశ్వరుఁడు- కాదెవరో క్రొత్తదైవమో- దయ్యమో మిమ్ముల సృజించియుండవలయు—

రోహి—ఔనా! రంగా! అంతయేనా?

గోపీ—రంగా యేఁట! చవటపీనుగా! ఏదో మేము భార్యాభర్తలము. "అభావవిరక్తిన్యాయమున"- కాదు- "మార్జాలమూషకన్యాయమున"- అదియుకాదేదో- వెధవన్యాయమున- సరససల్లాపము లాడుచుండ- నీవు మేషయుద్ధన్యాయమున నడ్డువచ్చెదవా? నీరంగఁడు- (అని విగ్రహమును లాగి విసరిపారవేయును)

రోహి—ఆఁ- ఆఁ- నన్ను శిక్షింపుఁడు కాని- నారంగని మాత్రము—

జోకా—రంగఁడు- సీతల- ఒరేయి!- గెంటేయ్యండి వీనిని—

రోహి—అయ్యో! అయ్యో! రంగా! యీయంటరానితనమున కదా నీకును నాకును యెడఁబాటు గలిగె! యింత యధర్మమా!

(అనుబంధము 20)

(నిష్క్రమము- యవనిక పడును)

దృశ్యము ౨.

సమయము: ఉదయము.

(ప్రతాపఘుర్ దుర్గప్రాంతము—ప్రవేశము: తుకారామ్)

తుకా—

సీ. అనురాగసిరుల తా నలరించె నేకనుల్
జానకీప్రథమవీక్షణమునాఁడు;
వాత్సల్యలహరి తా ప్రవహించె నేకనుల్
అలవిభీషణు బ్రోచి యలరునాఁడు;
కనలున కెంజాయ తనరారె నేకనుల్
తోయధి పైనంబు తొడఁగునాఁడు;
కరుణను చాటె నేకనుదోయి, యొంగిలి
పండ్లిచ్చు శబరి కాపాడునాఁడు;
గీ. అలరి యేకనుల్ గజరాజు నార్తి బాపె
నట్టికన్నులు, శ్రుతిశిరోన్యస్తమణులు
మునిజనామృతధుని లీకతనునికతన
వగను బాష్పముల్ కార్పంగవలసె నకట!

(అనుబంధము 2)

(నిష్క్రమణము - యవనిక పడును.)

దృశ్యము 3.

సమయము: ఉదయము.

(ప్రతిపఘుర్ దుర్గమున - నొకవిశాలశాల - భవానివిగ్రహము చెంత
నుపవేశించి శివాజీ పూజించుచుండ దూరమున -
గంగాధరరామేశ్వరు లుందురు.)

గంగా—(రామేశ్వరునితో రహస్యముగ) భట్టుగారూ! ఏ
మట్లున్నారు?

రామే—దుర్భరము! స్వామీ! "నీకు హృదయవేదన"యని తుకారామ్ వచించినప్పటినుండి - దేహమున దుర్భర మగుచుంట - అంతయు మీబోధనపై యొనర్చితిని—

గంగా—వెఱ్ఱివాఁడా! అది యెంతసేపు - ఒక్క-సహస్ర నామార్చనతోసరి - అదిగో పూజ అయినది - రమ్ము.

శివా—

శ్లో. కర్మణైవహిసంసిద్ధిః మాస్థితా జనకాదయః
లోకసంగ్రహ మేవాపి సపశ్య న్కర్తు మర్హసి.

గంగా—

శ్లో. యద్య దా చరతిశ్శ్రేష్ఠ స్తత్త దేవే తరోజనాః
సయ త్ప్రమాణం కురుతే లోక స్తదనువర్తతే.
(గీతా)

శివా—అదియే సమస్య! అభివాదములు బ్రాహ్మణేంద్రా! శత్రుమస్తిష్కముల పూలబంతులవలె చెండాడుచు వీరస్వర్గమునకు సోపానముల నిర్మింపఁజాలు కరవాలమునకును చొరరాని తావులు కలవు నిక్కము. సందియము లేదు.

గంగా—రాజేంద్రా!

శివా—లేకున్న - మేము మఱల సాధించిన యీప్రతాప ఘర్ దుర్గమున నేఁబదికన్న నెక్కుడు సైనికులు లేరు - కాని, స్వామీ! ఆదుర్గమును సాధింపవలసిన యావశ్యకత మాకు కలుఁగలేదు. రక్తపాతములేక, శాంతముగ - తనయంత నాదుర్గము మాయధీనమయ్యె!

రామే—మహాప్రభూ! తమబలపరాక్రమములవలన—

శివా—కాదు - ద్విజేంద్రా! దానికికారణము మారఘుదేవు ప్రజలకు బోధించిన యుపదేశము. కరవారము ధరించు కేల చిఱుతలును, సింహనాదముల నుచ్చరించునోట పాండురంగసంకీర్తనాధ్వానములు. ఔను - అతఁ డిటీవల భక్తుఁడు. జ్ఞాన - ఆ తుకారాము విరచితాభంగముల నే—

(ప్రవేశము: భటుఁడు)

భటు—విజయోస్తు! దేవా! తుకారాముని కొనివచ్చితిమి, కాని, మార్గమధ్యమున నాతఁడు "రంగా, రంగా" యని వెదకుచు నటునిటు పోవుచున్నాఁడు. దేవరయాజ్ఞ?

గంగా—రంగ డింకున్నాఁడని పిలుచుకొనివచ్చిన?—

భటు—(శివాజీయాజ్ఞకై యొకక్షణము వేచి- యతఁడు మిన్నకుండుట పరికించి- మౌన మర్ధాంగీకారముగ భావించి వెడలి పోవును)

శివా—ఏదియు సవిమర్శగ పరిశోధించినపిదపకదా నిర్ధరింప వలయు!

గంగా—నిక్కవమే- కాని మహారాజ్! ద్రోహుల శిక్షింపక వదలిన యుపేక్షచే నాద్రోహాంకురము పెరిగి ప్రమాదమైన, మాన్పుట కష్టముకాదా!

శివా—సత్యమే రాజద్రోహమును- మతద్రోహమును నెందును సైపకూడదనివే.

(ప్రవేశము: తుకారామ్—సావేగముగ)

తుకా—

శా. చోరుం డీపురి నున్నవాఁ డొకఁడు; యీశుద్ధాంతమం దల్లదే!
శ్రీరామామణిచిత్తచోరుఁ డతఁడే శ్రీవేదచోరుండు త
న్నారాధించి భజించుమామకమనోహంకార చోరుండు మీ
రేరుఁ జూడఁగలేదె? వేఁడెద నతం డెందుండెనో తెల్పరే?

శివా—ఆనవనీతచోరుఁ డంతసులభముగ కాన్పించునా?

తుకా—

ఉ. ఆతఁ డసాధ్యచోరుఁడని యాత్మ నెఱుంగుదు; వేదశైలమం
దాతతచోరుఁడై విడిసి దాగిన, ధారుణి త్రవ్వి నిల్పినన్
ధాతను చేరి, జాపఁడయి ధర్మపుబిచ్చము నెత్తఁబోయినన్
పూతమనంబున న్నతని పోవక పట్టెన భక్తిరజ్జులన్

శివా—సంతోషము ఉత్తమాశయము. అయ్యా! నీ వెవరు?

తుకా—నేనా- పాండురంగభక్తుఁడను.

శివా—నీవు పాండురంగభక్తుఁడవా!

తుకా—కాదు- భక్తదాసుఁడను- ఎఱుఁగను మహాత్మా! ఎంతప్రయత్న మొనర్చినను నే నెవ్వరగుటయు యిదమిత్థమంచునిర్ధరింపఁ జాలకున్నాను ఆర్యా! దయయుంచి, నీవే నే నెవ్వరగుటయు వచింపవా?

శివా—బాగున్నది. నీ వెవ్వరగుటయు నీవే యెఱుఁగవా? పోవనిమ్మ- నీభార్యాపుత్రులైన నీ వెవ్వరగుటయు దెలుపరా?

తుకా—వారివలననేకదా నాసందియ మధికమగుట! నా భార్యలు తమసేవయే నీకిహపరార్థసాధకమని యనవరతము బోధించుచుందురు. తనయులు, బాంధవులు, నను జనకుఁడనియు, కుటుంబభారవాహకుఁడనియు భావింతురు. నా కుమారుఁ డొకఁ డిప్పుడే చిన్నతనమునుండి పెంచిన జననీజనకుల వీడి, గృహమును త్యజించి - యెచ్చటికో - యేటికో చనియె - "నా" యనువారిలో మఱియొక తెచననున్నది కాని చెంతనుండియు యీ "నేను" దుర్భరదుఃఖమును మాత్రము గైకొనఁగలిగెఁగాక !—వారిబాధయందు తుద కొక శతాంశమేని గైకొనఁజాలదయ్యె. అయ్యా! యీప్రపంచమూహసంసారమున, కామక్రోధాదిరోగములబారినుండి రక్షించుచు, జ్ఞానవైరాగ్యాదియాహారతృష్ణలఁ దీర్చు నాజగదేకజనకునకును యీ "నేను" యనుదానికిని గలసంబంధము నీవైన వచింపఁగలవా?

శివా—సమంజసము. నీపేరైన యెఱుంగుదువా?

తుకా—ఈ జన్మమున - యీదేహమునకు కారణభూతులైనవారు లోకవ్యవహారమునకై - యీయస్థిపంజరమున కిడినపేరు తుకారామ్‌మోరే!

శివా—సంతోషము - స్వామీ! యితని యపరాధమేమి?

రామే—దేవా! మహారాష్ట్ర రాజ్యప్రతిష్ఠాపకులై, సనాతన ధర్మసంస్థాపనాచార్యులై భూమి కవతరించిన యపరశివమూర్తియో యన నలరారు దేవరచిత్రభాను భానుమండలమండితమండలాగ్రసము ద్దండభుజాదండ మెల్లెడల జాగరూకమై యుండ, యీనిందితుఁడు రాజద్రోహియై—

శివా—ఏమేమీ! బీజాపురసుల్తానొకవంక, ఢిల్లీసార్వభౌముఁ డొక వంకను వెంటనంటి తమయక్షౌహిణీసేనాసముద్రముల మము ముంచుచుండ, స్వగృహముననే యిట్టిహాలాహల ముదయించునా? కల్ల - నీవు రాజద్రోహివా?

తుకా—నేనా? ఔను - ద్రోహినే - మారాజునకు—

శివా—సత్యమా?

తుకా—ఆఁ - సత్యమే! లోకమున "సత్యము" యనున దెంత సత్యమో యిదియు నంతసత్యమే!

గంగా—మూర్ఖా! లోకమున సత్యమే లేదా!

తుకా—ద్విజేంద్రా! లోకము సత్యమా! లోకాంతరస్థిత చరాచరవస్తుసముదాయము సత్యమా! లోకాలోకనదీనదతరులతాతా రాప్రకీర్ణమగు నీయనంతపృథ్వీమండలము సత్యమా! అంతయేల? నీవు సత్యమా! నీ వతిప్రియాసపడి యుద్ధరింపనెంచుచున్న నీమతము 'సత్యమా'?

గంగా—అవివేకీ! మహారాజుగారి సమక్షముననే—

తుకా—ఎవరు మహారాజు?

శివా—అయ్యా! ప్రకృత మీమహారాష్ట్రదేశము నంతయు జయించి, పరిపాలించు మహారాజును కానా నేను?

తుకా—ఔనా! నీవే వచించితివా! హహ్హాహ్హా! ఇదివఱకు నీవు మహారాజువేమో యని యించుకయైన సందియ ముండెను. దానినిసైతము నీవే తీర్చితివి. సోదరా! ఈ విశాలప్రపంచమున యీ

యనంతకోటిజీవరాసులలో, ముందు మిగిలి, యెద పైచేయిడి. 'నేను మహారాజు' నని నీవే వచించితివా! ఇతరులకు ప్రభువగుటకు ముందు తొలుత నీకు నీవు ప్రభువగుదువా! నిన్ను చేరి బాధించు కామక్రోధాహంకారముల జయింపలేదే! యన్యులను జయింపఁగలవా? పోవ నిమ్ము. మహారాజువనియే యంగీకరింతును. వెనుకటిజన్మమున?

గంగా—మూర్ఖా వెనుకటిజన్మమునను మహారాజుగారే!

తుకా—ఆఁ-మీరు చూచివచ్చితిరికాఁబోలు!-కానిండు. ఆ వెనుకటిజన్మమున?

గంగా—నీతలకాయజన్మమున—

తుకా—పోవనిండు- ఇఁక రానున్నజన్మమున?

శివా—సమంజసము- కాని- రాజద్రోహ మొనర్చితి నంటివే! యే రాజునకు?

తుకా—మారాజునకు- మానాథునకు.

శివా—నీనాథుఁ డెవఁడు?

తుకా—

మ. సిరికిన్ నాథుఁడు, సృష్టినాటకము తా చిత్రించునాథుండు, వే
దరమా మానసనాథుఁ, డాశ్రితమునీంద్రాత్మానునాథుండు, దు
స్తరసంసారనిమగ్నమానవమనోద్ధారార్తనాథుండు, పం
డరి(శ్రీ)నాథుఁడె నాకు నీకును మనోనాథుండు భూపాలకా!

శివా—బ్రాహ్మణా! నిదర్శనపూర్వకముగ నీమహానీయుని రాజద్రోహి యని నిరూపించుబాధ్యత నీపైఁ గలదు.

రామే—సామ్రాట్! యీనిందితుఁడు మహమ్మదీయుల నాశనము నుండి యూడిపడినట్లు జనులకు బోధించుచు, మహారాష్ట్ర జాతికే కళంక మాపాదించుచు—

తుకా—నిక్క-మా! స్వామీ! ఏదీ నన్ను కనులార పరికించుచు వచింపుఁడు.

రామే—(తలవంచి) శాత్రవులతో యుత్తరప్రత్యుత్తరముల-

తుకా—ద్విజచంద్రమా! తల వంచితివేల? దాసు నేలచూడఁ జాలకున్నారు? చేసులార యీదీనుని యురికంబ మెక్కించినకాని మీకు సంతసము కలుగదా?

శివా—(భటునితో) ఓరీ! నీవు పోయి- (యేదియో వచించి భటుఁడు నిష్క్రమింపజేసి) రామేశ్వరభట్! నీవు బ్రాహ్మణుఁడవేనా? ధనాశచే తోడిమనుజుని ప్రాణముల కెక్కువెట్టితివా? హెచ్చరిక. యీయపరాధమును ససాక్షికముగ, సప్రమాణముగ నిరూపింప వైతి వా యురికంబమున నీపాపములకై ప్రాయశ్చిత్త మనుభవింపఁ గలవు. నీకు మూడుదినములు గడు వొసంగితి. భటులారా కొనిపొండీపాపుని-

(ప్రవేశము: సేవకుఁడు. చిఱుతలు, తంబూరలతో- సువర్ణకలశముతో- వానిని తుకారాముచెంత నుంచును) గైకొమ్ము! భక్తశేఖరా! అదియే సువర్ణకలశము- దానినిండ బంగరునిష్కము లున్నవి. అవియే తంబూరయు, చిఱుతలును—గైకొమ్ము.

తుకా—నాకే. భళి! రాజేంద్రా! నీ విపుడు రాజేంద్రుఁడ వనుట యంగీకరించితి నాకివ్వఁదగినదాని నిచ్చితివి. (తంబూరనుచిఱుతలను గైకొని)- రంగా! రంగా! ఏమి నీకరుణ! (పోఁబోవ)

శివా—ఆగుము భక్తశేఖరా! స్వీకరింపు మాబంగరుకలశ మును భక్తిపూర్వకముగ నీశివాజీ సమర్పించుచున్నాఁడు.

తుకా—వలదు. రాజేంద్రా! ఆపెనుభూతమునకుమాత్రము న న్నప్పగింపకుము. నే భరింపఁజాల!

శివా—పరీక్షయందు త్తీర్ణుఁడ వైతివి బహుమానము వలదా! అనుగ్రహింపుము. తప్పదు.

తుకా—(అనుబంధము 22)

శంభా—దేవా! యితఁడు నాపొలమునందలి ధాన్యమునుపశు వులకును పక్షులకును సర్పించి నాశన మొనర్చెను.

తుకా—నేనా! కాదు సోదరా! పాండురంగఁడు.

శ్రీ రాజరాజేశ్వర్యైనమః—శ్రీసుబ్రహ్మణ్యాయనమః.

భక్త తుకారామ్

పంచమాంకము.

దృశ్యము: ౧

సమయము - రాత్రి

(శ్మశానప్రాంతము:—ప్రవేశము: సావేగమానసయై నీళ.)

నీళ—గురూజీ! మహాత్మా! ఎందున్నాఁడవు! అయ్యో! యిది యేమి? శ్మశానభూమి- ఔను- పతిగృహమును మనసార త్యజించిన సతు లెట్టిమణిమయమందిరములనున్నను నవి శ్మశానప్రాయములే కదా!- గురూజీ!

(ప్రవేశము: గంగాధరుఁడు)

గంగా—ఎక్కడికి? ఎందుకు?- మఠమును వీడి యీనిశాసమయమున యిం దేమొనర్చుటకు? గంగాధరా! యింతయే! తుద కంత యునింతయే- కర్మయోగమున కంతయు—నింత- యే- "కర్మణై వహి సంసిద్ధిః"

(ప్రవేశము: రోహిదాసు)

(అనుబంధము ౨౩)

రోహి—ఏఁడీ నారంగఁడు?

నీళ—ఏఁడీ నాగురువరేణ్యుఁడు?

గంగా—గురువు-తుకారామ్! రేపు సూర్యోదయానంతరము నాల్గుఘడియలకు యురికంబమున ప్రాణముల వీడినపిదప- గురువు-తుకా-రామ్- కర్మనైవ—

నీళ—(రోహిదాసుతో) మహాత్మా! నాగురుఁ డెందున్నాఁడో వచింపుమా!

రోహి—తల్లీ! నారంగఁ డెందున్నాఁడో వచింపుమా!

నీళ—అయ్యో! నాగురువును చేరుటకు నాకేదిదారి?

రోహి—అయ్యో! నారంగఁ డమాయకుఁడు. నిన్నటినుండి యాహారములేదు. అతని నెవ్వ రాదరించువారు? ఎవ్వ రన్నమిడు వారు? నాకేది దారి?

గంగా—ఉన్మాదవైద్యాలయ మిద్దటికిని. మూర్ఖా! కర్మభూమియగు నీదేశ ము గొడ్డువోయినదా! కడజాతివానికి-కమలాక్షుఁడట!

రోహి—స్వామీ! కమలాక్షుఁడో యెవ్వరో నాకు తెలియదు. నారింగని వదలిమాత్రము నేబ్రతుకఁజాల! మీరేమైన నారంగని చూచితిరా?

గంగా—ఆఁ- చూచితిని.

రోహి—(సంతసమున) ఎక్కడ? ఎప్పుడు?

గంగా—అదిగో! నీశిరమున—

రోహి—నాశిరముననా! నిక్కమే! హహ్హాహ! ఎంతవెఱ్ఱివాఁడను! రంగా! నిన్నటినుండియు నాతలయందే యున్నాఁడవా! అయ్యో! రక్తమాంసములతో నిండిన నాతలయం దెంత బాధపడుచున్నాఁడవో! ఆఁగుము నాయనా! వెలికిఁ దీసెద.(రాతిపై శిరముబ్రద్దలుచేయఁబోవ)

నీళ—ఆఁగుము. అందు లేఁడు.

రోహి—లేఁడా! అయిన నేఁడీ! ఆఁ- రంగా!—

గీ. తప్పులున్న దండింపుము, తాళికొంచు
సరికదా, కోప మిం కేల, చాలు, సైఁపఁ

జాల, రాఁగదే! దాసుని సంతరింప!
గజ్జెలందెలు చిఱుకాళ్ళ ఘల్లుమనఁగ!
(నిష్క్రమము-నీళయును)

గంగా—ధన్యుఁడవు. తుకారామ్! అదిగో! యిచ్చటికే వచ్చుచున్నాఁడు. ఏ మాతని తేజము! శారదచంద్రికఁబోలె తళతళచాలనంబు లేక, సర్వప్రమదావిర్భవమై, సరళమై, సాంద్రమై, సార్వజనీన సంతోషదమ్మునై, మామకహృదయమున నిదివఱకున్న మాత్సర్యాదుల మాయించి, నిర్మలప్రేమజ్యోతిని భక్తిరూపముగ మార్చుచు బలవంతమున నైన కరముల మోడ్చి జోహారొనర్ప సేయుచున్నది. ధన్యుఁడవు-కాని-'కర్మణైవహి'

(ప్రవేశము: తుకారామ్.)

తుకా—

సీ. పిలిచిన "నో" యంచు వెలఁది పుత్రుల వీడి
భృత్యునిగతి పరువెత్తవలయు;
తలఁచిన, పదివేసముల నైన నటకుని
మాడ్కిఁ దాల్చుచు రూపు మాయవలయు;
ధ్యానింప వెలిఁగంది మానిహృద్గుహాలలో
జారతో బంది వై దాఁగవలయు;
తినుమన భాగ్యమంచని యెవ్వ రేవేళ
యేమొసంగిన భుజియింపవలయు;
గీ. జాలిపడువారు లే రొక్కక్షణము హాయి
గ నిదురింపఁ గనవు; దైవ మని హసింప
నేమిసౌఖ్యమో నాయనా! యెఱుఁగనయ్య!
ప్రథితకరుణాంతరంగ! శ్రీపాండురంగ!

యిదియేమి? (మోకరించి-యెముకను గొని)

గంగా—తుకారామ్! అదియేమి?

తుకా—అభివాదనములు! యిడియా యెముక! కాయ మగ్నిపాలైనవేళ తనచర్మవస్త్రాచ్ఛాదనముఁ దొలంగి-బాంధవులకరముల సంచయన మందఁజాలక-మాటాడించువారు లేక-భూశయనమొనర్చిన యస్థిరాజము! స్వామీ! బ్రతికియున్నతఱి నిది యేప్రాణిదేహ మలంకరించియుండెనో?

గంగా—ఆఁ-నినుఁబోలు పిచ్చివానిదై యుండవలయు.

తుకా—(తల యూపుచు ప్రకృతి మిది యెంతజుగుప్సాకర ముగ నున్నది. ఇది యేసుందరీతిలకరాకాసుధాకరబింబమును మీరు నాననాబ్జము నలంకరించి విటహృదయభేదకాపాంగవీక్షణమాలికా పరంపరల ప్రసరించెనో మీ రేమైన నూహింపఁగలరా?

గంగా—అగుఁగాక-అయిన—

తుకా—లేక నిది యేభూసురోత్తమునిగళముననో—

గంగా—ఛీ-ఛీ-మూర్ఖా!

తుకా—నిక్కువమే! అంతయే-ద్విజచంద్రమా! మీరును నింతయే! నేనును నింతయే! అందఱును నింతయే-బ్రాహ్మణుఁ డగుఁగాక-పంచముఁ డగుఁగాక-మహామండలేశ్వరుఁ డగుఁగాక—పిడికెడన్నము లేని బీదయగుఁగాక-యింతయే-ఆశాపూరితహృదయమున నీప్రపంచమెల్లమ్రింగఁజూచుప్రాణియే-యసువు లించుక బాయ మూడడుగుల మేర కేని చాలఁడు. ఇదియే భ్రాంతిరహస్యము. ఇదియే జీవిత మాయానాటకమునందలి ప్రధానరహస్యము.

గంగా—నిక్కువమే-కాని—

తుకా—ఇది తరుణీమణీవదనేందుమండలాలంకృతాస్థిరాజము కాదు. ఇది యేపరమసుజ్ఞానికంఠసీమనో యలంకరించిలోకోద్ధరణముకై యొనర్చిన నిరంతరజ్ఞానోపదేశమున వినువారిని పవిత్రులఁజేసి తానును పవిత్రమై యుండవలయు.

గంగా—(ఆశ్చర్యమున) ఏల?

తుకా—కాకున్న నిప్పుడును చెప్పకయే మనకు జ్ఞానోపదేశ ముచేయునా! (ప్రవేశము: జిజియా)

జిజి—నాథా! నాథా! మహదేవుఁడును, రుక్మయు—

తుకా—మరణించితిరా! సంతోషము!

(ప్రవేశము: శివాజీ)

జిజి—మరణించిరన్న సంతోషమా! తుదకు నేనుకూడ—

తుకా—మరణింతువా! మఱియు సంతోషము.బంధములొక్కొ టొక్కటిగ వీడుటకు సంతసించుటకుమారు దుఃఖింపుమందువా?

జిజి—వానికి సంస్కారము?

తుకా—ఔను- రమ్ము-అగ్నికర్పించి కృతకృత్యులమగుదము.

(జిజియా- తుకారాములు నిష్క్రమను.)

శివా—ధన్యవు! భరతమాతా! భోగార్హవస్తునిర్మాణకౌశల్య మునఁ గాకున్నను, నీపుత్రు లాధ్యాత్మికాదర్శముల ప్రపంచముననగ్ర స్థాన మలంకరింపఁగలరు! చూడుము బ్రాహ్మణేంద్రా! రేపు ప్రాత కాలమునకు పొలము ఫలించుటొండె- ప్రాణములు పోవుటొండెయన కఠినశాసనము శిరమున నున్నను, భార్యాపుత్రుల నగ్ని కర్పించి-నిర్వి కారుండై- నిశ్చంచలుఁడై- యానందైకమూర్తియై- నృత్యము చేయు చున్నాఁడు. ఈదృశ్యము నేకవీంద్రుఁడైన వర్ణింపఁగలఁడా! ఏచిత్ర కారుఁడైన చిత్రింపఁ గలఁడా?

గంగా—కర్మణైవహి- మహారాజా!

శివా—ఆఁ- ఔను. కిరీటము నామస్తకమున నున్నది కాని భార్యాపుత్రులదహనసమయమున యీభాగవతవర్యునకు కలిగినయ ర్వచనీయానందమున నొక్కశతాంశమేని యీకిరీటధారణచే నాకు కలుఁగుచున్నదా? భళి! వేయిశతఘ్నులైనను నొక్కయాత్మత్యా ప్రేమపూరితహృదయమును భేదింపఁగలవా?

(ప్రవేశము: తుకారామ్ సావేగముగ- జిజియాతో)

తుకా—

శా. ఏఁడీ మామకదైవదైవము సఖుం డేఁడీ? మహోల్లాసియై
యేఁడీ? నాహృదయేశుఁ డెందు చనెనో? యెవ్వారిచేఁ జిక్కెనో?
లేఁ డీతావున పాండురంగఁ డకటా! లేఁ డందు రే?- కందు నే?
రాఁడే? ప్రాణము బాయనున్న యిదె చేరన్ బోదు నచ్చోటికిన్!

జిజి—(పట్టుకొని) నాథా! నాథా! యెచ్చటికి?

తుకా—రంగా! రంగా! చిక్కితివా! (జిజియాను పట్టుకొని)

జిజి—ఇది యేమి?

తుకా—రంగా! పరమపదసంగా! నానాభవవిభంగా!

శివా—ఆనందము.

తుకా—సనకసనందనాదియోగిహృదయాంతరంగా! కస్తూరి కాలేపిత లోకమోహనమనోహరాంగా!

జిజి—నాథా! మాట్లాడరా?

తుకా—నవ్యతరశేషాహితల్పభాసమానసమాననవనవ జలధరలీలచిదాలోలకాలకాలపరమమంగళాంగా!

శివా—పాడుము భక్తశేఖరా! రేపు యురికంబము నెక్కవలెనను చాలింపకుము. పాడుము. భవదీయముఖవినిసృతాభంగనినాదములే, మావిజయనినాదముల మీఱి, భారతీయుల హృదయాగారముల భేదించి, నేను కరవాలహస్తుఁడనై - సమరవిజయసహస్రముల స్థాపింపఁజాలని సుస్థిరప్రేమరాజ్యము నొక్కనిమేసమున స్థాపించుచున్నావు. పాడుము - నీయభంగములయందలి యక్షరశతాంశమున కున్నశక్తియేని మాయక్షోహిణీసేనలకు కలదా ?

తుకా—నూత్నకౌస్తుభరత్నరారంజిత కాంతినిశాంతసుశాంత నీలనీరదసమాకారా! చిక్కితివి. ఇఁక వదలను.

జిజి—నాథా !—నేను జిజియాను కానా ?

తుకా—సీవా-జిజియా ! నారంగని నాకు చూపుమా ! నడువఁజాల ! ఆయాసముగ నున్నది.

(అనుబంధము 24)

యవనిక పడును.

దృశ్యము ౨.

సమయము: ఉషస్సు.

[దేహూగ్రామము: ఇంద్రాణీనదీతీరమందలి శంభాజీపొలము. ఒకవైపు పాండురంగాలయము కాన్పించుచుండును. వేదికపై యురికంబము. స్తంభమున శిరముంచి తుకారామ్_ఇంచుకదూరమున సాయుధుఁడగు తలవరి_భర్తసమీపమున జిజియా_ఒకవైపు శివాజీ—భటులు_రెండవవైపు రెండుచేతులపై శిరముంచి_సంశయాకులితచిత్తుఁడై యుపవేశించి గంగాధరుఁడు_యిటునటు పచారుచేయుచు, డోలాందోళితమానసునిభోలె శంభాజియు నుందురు.)

శివా—సూర్యోదయానంతరము - నాల్గుఘడియలకు - తుకారామున కురిశిక్ష. రామేశ్వరభట్ ! ఏఁడీ ?

భటు—దేవా ! నిన్నటినుండియు కాన్పించుటలేదు.

శివా—ప్రాణభీతి-పలాయనుఁ డయ్యెకాఁబోలు ! బ్రాహ్మణుఁడు-కానిమ్ము !

(ప్రవేశము: నీళ-సావేగముగ.)

నీళ—గురువర్యా ! ఏఁడీ ?

శంభా—(తటాలున నాగి-గంగాధరుని భుజముపై కరమిడును)

గంగా—నిక్కముగ నేడు నాకు పరాభవమే యగునా ? ఈ విషమపరీక్షాముహూర్తము సమీపించుకొలందిని నామానసమున నారాట మంతకంతకును నధికమగుచున్నది.

శంభా—పంతులుగారూ ! నే నిఁక భరింపఁజాల ! ఏమైన కానిండు. పోయినది నాధాన్యమేకదా ! దాన నాకుటుంబమంతయు నశించినను సరియే-ఆమహనీయుని మృతికిమాత్రము నే నైపఁజాల.

తుకా—(తలయెత్తి- తల యూపుచు- చేతులు మోడ్చి)

సీ. అరకిసల- కెంపుతో నాటాడుసతుల్ప్రపా
    పాంగసంగతకాంతి పదము లిడఁగ
సత్వరగతి మాళి చలియించుపెన్నెట
    హరిహరైక్యప్రభ నాదరింప
శ్రమ తోయబిందు లురంబు శ్రీచెలిశిరో
    మౌక్తికభ్రమలు నెమ్మది కొసంగ
కరువలిసుతుగాంచు కారుణ్యనటనచే
    కలిగె మా భక్తవత్సలత వెలయ,

గీ. చిఱునగవుతోడ సమ్మోహ సిరులనీను
మోము భక్తకల్పక మాచు ముదముఁ బెంప
నీదు కల్యాణమూర్తితో నేగుదెమ్మ
మాని హృదయాంతరంగ శ్రీపాండురంగ!

నాల్గుఘడియలు- మానవజీవితపరిమితి యని నీ వేపరిమాణ మును లిఖించితివో దాన శతాంశమేని లేదు- నాల్గుఘడియలు- ససాక్షికముగ, సప్రమాణముగ- నీవో- నేనో నిత్యమనుట నిర్ధారితము కావలయు- నాల్గుఘడియలు- రంగా! ఇది పరీక్షకులయాజ్ఞ! సహస్ర శీర్షుఁడవై యోచించి, గుణహీనుఁడనియు, నామరూపములు లేని యనామకుఁడనియు, తప్పించుకొనఁజూతువు కాఁబోలు. ఈపరీక్షకుల యెదుట నీయాటలు సాగిరావు నీవు నిర్గుణుఁడవైనను, సర్వసద్గుణ ముల నలంకరించి నీకు నామరూపంబుల నిత్తురు. రమ్మ- నాల్గుఘడియలు- (ఘంటానినాదము-వ్యవధి 3 ఘడియలని సూచించుచు) కాన ప్పుడే యొక్కఘడియకడచనియె ! చూచితివా యాపొలమును. అదియే ంగించి యీక్షణమేకోతకు సిద్ధముకావలయు వ్యవధి-మూడు ఘడి

ు (అనుబంధము 25)

(ప్రవేశము: గోపీ - జోకాబాయి)

గోపీ—అమ్మా! నీ వేమైన ననుము. భార్యాభర్తలకుఁగల సంబంధముమాత్రము చంద్రచంద్రికాన్యాయము కాదంటివా—క్షీర నీరన్యాయముమాత్రము తప్పదు.

జోకా—అదికాదురా గోపీ—

గోపీ—కాకున్న నేమందువు? తేజస్తిమిరన్యాయమా? లేక గృహదీపికాన్యాయమా!

నీళ—సతిదేవాయనమః!

జోకా—నీళా! నీ విలు వీడినదాది నాతప్పు నెఱిఁగితి-మీరు భార్యాభర్తలు—

శంభా—రాజేంద్రా! మీరు ధర్మమూర్తులు. నాకతనఁగదా యిట్టి యనర్థము వాటిల్లె-వేఁడికొందును—

శివా—వలదు-శంభాజీ!-వేఁడవలదు వెఱ్ఱివాఁడా! ఆభాగ వతశేఖరుని రక్షించుటకును శిక్షించుటకును నేను కర్త యని తలంచి తివా! వేచియుండుము నేఁడొక యననుభూతాపూర్వాద్భుత మనో హరదృశ్య మీజగద్రంగమున ప్రదర్శింపఁబడనున్నది. ఈలోకోత్తర నాటకరచయిత-బ్రాహ్మణేంద్రా! సర్వమతసారస్వరూపి-సకలనిగమా గమతంత్రఫలభూతుఁడు—పండితసుబ్రహ్మణ్యస్వరూపి యగుజగన్నా టకసూత్రధారి—నటుకుఁడన్ననో దురారాధ్య మగు కర్మయోగ మును, సులభసాధ్యమగు భక్తియోగమున సమన్వయ మొనర్చిన మహాతేజోమయరాశి—నేఁడు హైందవమతచారిత్రమున సువర్ణాక్షర ముల నాయకునిచే ధర్మవేదబ్రాహ్మణమతములు లోకాతీతమహి మచే విరాజిల్లుట లిఖింపఁబడుటయో లేకున్న లోకమతచారిత్రము నుండి హైందవమతవర్ణనాపత్రముల చించి, రూపుమాపి యగ్నికర్పిం చుటయో ప్రవర్తిల్లనున్నది. ఆలకింపుము. సుముహూర్తము సమీ పించుచున్నది.

తుకా—

ఉ. రాఁగదె! పాండురంగ! యభిరామబలీశశిరఃప్రసూన, సం
రాగ సురాజరాజసఖ రంజిత భక్తిసుధాప్రసార, స
ద్యోగ మొసంగ రాఁగదె! భయోరుభవార్ణవమగ్ను నన్నుఁ శ్రీ
రాగనిధాన పెంప నిటు రాఁగదె! ప్రోవగదే, కృపాత్మకా!

చాల ధర్మస్వరూపుఁడవు రంగా! తొలుత నన్నపరాధియని యధిక్షేపించుటకన్న నీధర్మమును నీవు పాలించితివేమో యోచించు కొనుము. తెలియకున్న భక్తుల నడుగుము. ఇంకను సందియమైన నీ తొలిపలుకుల విస్మరింపుము-దాసుని ప్రతిజ్ఞాపాలన మొనరింపుము ఏమందువు? దుస్సాధ్యమా? ఆఱుమాసములవఱకును ఫలింపనిపైరు సద్యస్కాలముననే ఫలింపఁజేయుట దుస్సాధ్యమనియా? నమ్మరు- హాహ్హాహ్హా! రంగా! నేత్రనిమీలనమాత్రమున జగజ్జాలముల సృ యించి మాయింపఁజాలు నీకిది దుస్సాధ్యమనిన నందఱును నవ్వుదురు

(అనుబంధము 5 లోని చరణము.)

(ప్రవేశము: శీఘ్రయానమున గంగాధరపంత్.)

గంగా—అపాయము—అపాయము—మహారాజ్! శాత్ర సైన్యములెల్లో తమయునికి నరసి అతివేగముగ వచ్చుచున్నవి.

శివా—మీఁటినది—భక్తిప్రవాహ మప్పుడే యధీనత మీ యాటంకముల నరకుగొనక, తల్లికైవడి, వారు, వీరనుభేద మరయ ప్రవహించుచున్నది! అదిగో వినుము! ఆపవిత్రముఖపద్మము నుం వెలివడుచున్న కీర్తనామృతధారను గ్రోలుము.

తుకా—(అనుబంధము- 25 లోనిచరణము)

గంగా—మహారాజ్! మహారాజ్!

శివా—ఎవరు మహారాజు! నేనా- కాను- నేను మహారా నుకాను—యిదియే కిరీటము. యిదియే కరవాలము (తుకారావ చెంత మోకరించి) వీఁడును మీరు రాజద్రోహియని నింపెంచిన య కపటవంచక వేషధారికి- దాసుఁడు.

గంగా—అకటకటా! మాకేది దారి? మాయవివేకముచే ప్రాజ్యతరమహారాష్ట్ర రాజ్యమునకే వినాశముప్పతిల్లుఁగదా! రాజేంద్రా! వేఁడికొందును. మే మున్నను, చన్నను నొక్కటియే! మీరు సురక్షితస్థానమును చేరినపిదపమీయిష్టమువచ్చినరీతిశిక్షింతురఁట.తొలుత యిందుండి వెడలుఁడు. మీమనుగడ భారతదేశమాతయొక్క మనుగడ!

శివా—భీతియేల? ద్విజసత్తమా! సనాతనధర్మప్రతిష్ఠాపనాచార్యులగు మీరుండ, పాండురంగాలయముచెంత భీతి కలదా?

గంగా—దేవా! పాండురంగఁడు మి మ్మిపుడు రక్షించునా?

శివా—చాలఁడా! పాండురంగడే లేఁడా? అయిన పావనతర హైందవమతమే లేదు - తదీయోద్ధారణదీక్షాబద్ధకంకణుఁడైన శివాజీయు లేఁడు. ఇదియే హైందవమతపరీక్షాసుముహూర్తము. ద్విజేంద్రా! పఠింపుఁడు మీ మంత్రములనెల్ల! ప్రయోగింపుఁడు సనాతనాచారశస్త్రముల! అవలంబింపుఁడు యజ్ఞతపస్సమాధి కర్మయోగశరముల! శిక్షింపుఁడు శత్రునికాయములతో నారాజద్రోహిని లేదా—ఆశూద్రమహాత్ముని వేఁడుఁడు! ఆమహాత్ముని యాజ్ఞయగునఁట కిచ్చటినుండి యొకయడుగైన కదలను.

(ఘంటానాదము; రెండుఘడియలు-దూరమున ఢీన్ దీన్ శబ్దములు.)

శంభా—బ్రహ్మణా! యిదియంతయు నీతంత్రమే! మహారాజును రక్షించుభారము నీయది.

తుకా—ఔను-నిక్కువమే!

గీ. జీవతతికెల్ల జనకుండు నీవె, వాని
లో నధముఁ డేను, నిక్కంబు, కాని, రంగ!
తనయుఁ డపరాధియే యైన దండనమున
వాని దిద్దికొనుటె తండ్రిపథము కాదె?

నేను భవదీయమాయానాటకకర్మసూత్ర సన్నద్ధప్రతిమను గానా! నామృతికై భీతిల్లి నన్ను వేఁడుచున్నానని తలంచితివా! వెఱ్ఱి

వాఁడా! నామృతికై నే నావంతయు చింతిల్లను కర్మబంధములఁ ద్రోలఁగించి, దేహమను చెఱసాలనుండి విముక్తి నొసంగుటచే నీకన్న మృత్యువే నా కిపుడు పరమబంధువు. కాని, నీకై చింతిల్లెద. రంగా! యీవిషమపరీక్షయం దుత్తీర్ణుఁడవు కాఁజాలకున్న లోకమున భవదీయాంఘ్రినీరేజాతములయందలి భక్తి నశించు నేమో యని చింతిల్లెద-

(అనుబంధము 25 లోని చరణము. ప్రవేశము: సైనికులు-
రామేశ్వరునితో-"దీన్ దీన్" శబ్దములు.)

సేనాని—బోలో-బోలో! కౌన్ హై శివాజీసర్కార్!

శంభా—కానిమ్ము! జపము తీవ్రముగ కానిమ్ము.

సైని—అరే-ఉఠో భై-(గంగాధరుని) బోలో - (రామేశ్వరుని)

శివా—వలదు-ఆబ్రాహ్మణుని బాధింపవలదు. నేనే శివాజీ -

గంగా—మహారాజా! యిది యేమి?

శివా—ఇదియా బ్రాహ్మణరక్షణధర్మదీక్ష! భక్తిజ్ఞానకర్మ సమ్మేళనము-స్వామీ! యీశివాజీజీవిత ముఖ్యోద్దేశరహస్యము నే యెఱుంగరా! శివాజీ భోగలాలసుఁడు కాఁడు. రాజ్యకాంక్షచే యీ మహోద్యమమునకు పూనినవాఁడు కాఁడు. గోబ్రాహ్మణరక్షణమే శివాజీదీక్ష. అట్టిచో ప్రత్యక్షమున ప్రవర్తిల్లుచున్న బ్రాహ్మణహింసను జూచి యూరకుండఁగలఁడా?

శంభా—దేవా! యితఁడు బ్రాహ్మణుఁడా? గోముఖవ్యాఘ్రము మగుగాక!

శివా—అతఁడు కాఁడు, శంభాజీ! యాతని బ్రాహ్మణత్వము నాచే రక్షణీయము. వ్యక్తిగతదోషముల పాటించి, హైందవమతమునకే నూతనశోభ నొసంగిన బ్రాహ్మణత్వమును, బ్రాహ్మణులను దూషింతువా! భటులారా! ఒక్క ఘడియ యాగుఁడు—

సేనా—ఘడియ-ఘిడియ నై-బందో—

శివా—అధములారా! అయిన నిదే—

గంగా—తుకారామ్! మహారాజు నిప్పుడు రక్షించితివా నీ
రణసేవకుండ నయ్యెద!

తుకా—ఆఁ-బంధింతునా! రంగా!

సీ. ఉపనిషద్గృహాలలో నున్న నిన్ భక్తిశృం
ఖలముల బంధించి గ్రాలుచుండ,
కందర్పకోటిసంకాశమౌ మూర్తి నా
హృదయమన్ చెఱసాల నిమిడియుండ,
సుందరేందీవరానందమౌ కనుదోయి
నాకనులచు జిక్కి నవయుచుండ,
నీయిల్లు నీసతి నేఁ బాపి, హింసించి
యణువు నణువు జేసి యలరుచుండ,
గీ. నీవా? నేనో బందియగుట నీదుభక్తు
లె తెలుపరె? చిక్కితి-కదలలేవు రంగ!
భక్తిధన మిచ్చి కొంటి నీస్వామి నేను,
బంటు వీవు! ర మ్మిదె భక్తవరులయాన!

తు. సై—హా-హా-అల్లా! అదిగో శివాజీ! బందో- (పలా
యితు లగుదురు.)

గంగా—మాయ! తురుష్క సైనికులు పలాయితు లగుచున్నా
రు! స్వామీ! దాసోహం! అపరాధిని!

రామే—హా! దుర్భరము! హృదయశూల! మహాత్మా!
రక్షింపుము. దుర్భరము.

శివా—చూచితిరా! ఆభక్తవరుని మహిమ! ద్రోహమునకు
ప్రపంచమున ప్రతిఫలము తప్పదు. మీరెప్పుఁడీభాగవతశేఖరునియెడ
నిర్మలభక్తి యుదయించునో యానాఁడే-యాక్షణముననే యీహృద
యశూల మిమ్ముఁ బాయఁగలదు.

(ప్రవేశము: రోహిదాసు)

రోహి—రంగా! ఎ...న్నాఁడవు-వచ్చితివా! రమ్ము! నాయనా! పరువెత్తకుము! తప్పుసుమా! పడుదువేమో! పిదప నిన్నాదరించువా రెవరు? (ఆలయమును ప్రవేశింపఁబోవ)

గంగా—ఆగుము - పంచముఁడవై పాండురంగాలయములోపలికి వచ్చుచున్నావా!

శివా—స్వామీ! ఆభక్తవర్యు నిరోధింపకుఁడు. భక్తిబృందావనమున జాతిమతవివక్షతలకు తావు కలదా! అదిగో ఆలకింపుఁడు మఱల తరుణము లభింపదు.

తుకా—(అనుబంధము 25 లోని చరణము.)

రోహి—అదిగో రంగఁడు—యిందును రంగఁడే—ఎందు చూచినను రంగఁడే—దేవాలయమునమాత్రము గాక యెందుఁజూచినను యున్నాఁడవా! ఆహా! రంగా!-(వేదికపై శిరముంచి పరుండును)

శంభా—భళి-భళి! పౌలము సంపూర్ణముగ ఫలించినది.

గంగా—ఆహా! ఇంద్రాణీనదీజలములయందు తుకారామకృతాభంగములెల్లు ప్రకాశించుచున్నవి!

తుకా—శ్రీలలనావామాంకవిలసితమై, వేదాంతపల్లవసముల్లసితమై, బ్రహ్మాదిదేవతాదుర్భావ్యమై, నారదాంబరీషాదియోగిహృదయారవిందవిద్యోదితమై, నీలనీరదశ్యామలకోమలదుర్నిరీక్ష్య, దుర్లక్ష్య ప్రభాభాసిత మైన త్వదీయభద్రంకరమూర్తిని — భవదీయాంఘ్రినీ... జాతములను వదలను... లేదు-నానారూపక్లేశప్రాపంచికమోహము— లేదు-లీలాలాలితవిషయజాలామహోన్మాదము-ఆహా! సత్యా...దే... శుద్ధబుద్ధచైతన్యమే-ఆ-నంద-మే-ఆనంద - నిత్యానందమే-(తూలుచు... ఇందిరానంద! నిర్వికారానందా! నందనందనా! పండరిపురీనందనా... నిర్గుణానందా! (ఆయాసమున) హా-హా-(స్తంభమును చేతితో తడముచు)ఇది-వన-మాల-యిది-నిస్తుల-ప్రశస్త-కౌస్తు-భము-యి-దే- రం...

వ-రంగ తరంగ-తేజోత్తుంగ-సర్వజగ-ద్రంగమున - రం -గఁ-డు-హా-
ల-శ్రీ-లీ-ల-జ్ఞా-న-లీ-ల-రంగ-

(ఉరికంబము పాండురంగ విగ్రహమగును.

ప్రత్యక్షము పాండురంగఁడు.)

పాండు—"యదా యదా హి ధర్మస్య గ్లాని ర్భవతి భారత
అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహం.
పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే."
(భగవద్గీత)

(పొలము ఫలించును-దేవాలయము తలుపులు తమంతట తెఱువఁబడును. జయజయధ్వానములు-పుష్పవృష్టి-నదీనీరమున వేయబడిన యభంగములు నీటిపై తేలి ప్రపంచమంతయు వ్యాపించును—విమానమాకసమునుండి దిగుచుండుట కానఁగును.)

మంగళము.

అనుబంధములు.

ప్రార్థన.

శ్రీ-రమాదేవ-మాధవా ॥శ్రీ॥
శ్రీరమా-వినుతచరణ-సురవందిత-రమేశ-జయ
హే-యదునందన-రమా-దేవ-మాధవా-జయ ॥శ్రీర॥
పాహి పాహి - పీతాంబరధర హే-లలితకళాదర్శమండలి
భోగభాగ్య శ్రీ-సంతతశుభదా నమోస్తుతే
రమా-దేవ-మాధవా ॥శ్రీర॥

జిజి—హిందోళ రాగము—ఖండగతితాళము.

1. కావరమా-కనులకు మైకముగప్పె నింత ॥కావ॥
ఎవరును-లేరని-తలచితో?-యదుగగ-నీయెడ ॥కావ॥
ఒడలెఱుంగవా-వంటకైన సాయపడవు-బడుగువోలె.
పడియుందువింట జన్మరోగి-తిండికైన సిద్ధమగుదె-జడమతి॥

2. తుకారామ్—కేదారరాగము—ఆదితాళము.
పాలయగోకుల బాలా-లీలాలాలితమానివిలోలా-మాం ॥పాల॥
ఖేలాలోలుప-హేవనమాలీ ! శ్రీలలనాహృదిలోలా
బాలా-లాలితమానివిలోలా-మాం ॥పాల॥
రంగశుభాంగ-సంగవిభంగ-ధృతసుపదాంగుళి
గంగా-రంగా-మంగళప్రేమతరంగా మాం ॥పాల॥

3. జిజియా—కాపీరాగము—ద్రుపదతాళము.
అలసితో-కులుకుచు-విభునితో-పలుకగా
నిలచిన-బ్రిదుకవిక-నీచమతి-నీరమును-తేగదవె ॥అల॥
(పతితో) ని వికనుచనుమా-నీసతితో-పరసము చాలును ॥నీవి॥
ఎటుల-తేగలవుధనము-నీ-వీగతిఁ-మసలినన్ ॥నీవిక॥అల॥
(మహాదేవునితో) హింసించెగా-కటా-జనకుఁడే
అదయుఁడై ॥అలసితో॥

. రోహి—సారంగ రాగము—ఆదితాళము.

పతితుఁడనైతే-పాండురంగా ॥పతి॥

అతినీచుఁడనో-నను తాకుట-॥పతి॥

నీగతినేరా-నినువదలపకురా-ఎగురుచుపాడుచు

ననువీడకురా-పొగడరు-పూజింపరురా ॥పతి॥

. తుకారామ్—యమన్ రాగము—ఆదితాళము.

మాయాయేమోగా-రంగా-నీ ॥మాయా॥

సతి సుతులని తా-మతిదలచెదరే-అతిమూఢతయే

గతినిను గొలుతురు ॥మాయా॥

6. జోకాబాయి—ఆనందభైరవి—చాపుమిశ్రిలఘుతాళము.

ఇంటికిరా-వెంకుకు వై-కుంఠపతి వైనందుకా-మా ॥యింటి॥

చిన్నతనమున-నిను యశోదా-మన్ను తిన్నావని యన

సన్నుతంబుగ నోట జగము-లన్నిఁ జూపిన వెన్నుఁడా-నా ॥ఇంటి

ఒంటిగా విడిచనెను నాపతి-జాటలేరీ యింట నాకిక

వెంటబాయక విదురుని-యింటికి చనినట్లుగా-నా ॥యింటి॥

7. నీళ—హిందుస్తానీ భైరవిరాగము—ఆదితాళము.

స్వాతంత్రిమెలేదా-స్త్రీ-జాతికి ॥స్వాతం॥

సతులకు పరిణయ మీతీరుమారెనే-సతిగృహమున తా

పరిచారమునకా ॥స్వాతం॥

భారతదేశాంగనలకు-భాషాపఠనంబు వలదె-పూర్వా

చారములనుచును పొలతుల పాటింపకున్న-పరతంత్రం బెటు

బాయును-ధరణిని నభ్యుదయంబెట్టు-లేరా యిలసంఘ

సంస్కర్తలు-మాకిక-నేగతి ॥స్వాతం॥

8 తుకారామ్—లలితరాగము—ఆదితాళము.

దయరాదా-రాధా-నాథా ॥దయ॥

ధనవిభవంబుల-నే-నడిగితినా ॥దయ॥

మోక్షదాతవని నీబిరుదేగా-రాక్షసాంతకా రాగదె
బ్రోవా-మఱపేలా-మామనోహరా ॥దయ॥

9. నీళ—మాల్ కోస్ రాగము—ఆదితాళము.

పూజింతున్ భవ-దీయచరణముల-॥పూ॥
ఏమినోము నే నోచితినిటునా-ప్రేమకల్మి
భామా-సుమశర ॥పూ॥

10. తుకారామ్—అసావేరిరాగము—ఆదితాళము.

గుణనిధాన-నను ప్రాణదాన-మె-కోరిన-
కొనుమ మంగళమా-పతిద్రోహము-అబలా-హే
యముకాదె-ఏలా-యీ-భవసంసేచన ఓ-గుణ
భర్తృసేవకదా-జాయావ్రతమా-ప్రేమోదధిలో
కలదే యీకలుషము-యిదియే పరిణయ
మంత్రరహస్యము ॥గుణ॥

11. స్త్రీలు—బేహాగ్ రాగము—ఆదితాళము.

హారతిగొనుమా-మదమారా-వీర
శూరగం-భీరసుధీర ॥హా॥
సంగరరంగమునందు జయంబు-పాండురంగ
కృప నొందుము వేగ ॥హార॥

12. శివాజీ—సేన—మోహనరాగము—ఆదితాళము.

జయ్‌భవానీ-జయ్‌మరాఠా సుధీర-మాతా ॥జయ్॥
యుద్ధజయంబె-శుద్ధయశంబె-"హరహర
శ్రీమహదేవ్"-భవానీ ॥జయ్॥
భేరీ-ఢంఢా-ఝాంకృతులుండ-డాలు-కఠా
రిపుతతిచెండ-ధరింపజేసెద-ధరనాజెండా-రక్తము
భూమిని-ప్రవహింపంగా-మృత్యుమృ
దంగధ్వనులు చెలంగ ॥జయ్॥

13. రోహి—చారువ రాగము—ఆదితాళము.

పాడెద-జోయని-పాండురంగా-నిదుర బోవలదా నే ॥పాడె॥
ఎండవానల-సైచి-తిండియైనను లేక-నాయండనుంటివి
గా-నాతండ్రి-నే ॥పాడె॥

14. రోహి—తిలంగ్ రాగము—ఆదితాళము.

జాగేలా-కావగా-యిక ॥జా॥
కఠినతతగు నాబాలా-రంగ ॥జా॥
తామసింపనగునా-రంగా-రంగా రంగా యని
నేపిలువ-'ఓ'యని యనవు నా బాలా-రంగ ॥జా॥

15. తుకా—ముఖారి—ఆదితాళము.

సంకల్పమే-మోకాని-రంగా-సంసారమే-సృజియింప ॥నీ॥
పంకేరుహా-ఆశీనుడైన-బ్రహ్మకైన
తెలియునో-తెలియదో ॥సంక॥

16. తుకా—కాంభోజి—ఆదితాళము.

భ్రాంతియెగా ఏ-కా-లంబున కే-యే బాధాజాలామాత్రీ
లోలులీలా-ప్రాప్తంబానో-యేలాఖేదము-జేలా ॥భ్రాంతి॥
ఏరునుయిల-ధనపిపాసకున్ గుఱియగుచు మనిరె
ఆకల్పాంతము కనుము-యెవరి-కెదియో-యటులజరుగు
లలాటలిఖిత మునున్ దాట-గలారె చెపుమ ॥భ్రాంతి॥

17. రోహి—రంగ—రంగా—పాండురంగా॥

18. రోహి—కన్నడరాగము—జంపెతాళము.

భరమాయె-మాజాతి ధర నూలలనినంత-నిరసనము
సలిపి వెడలించెదరు-హా ॥భర॥
చేరంగజనరాదె-నీరమున కైబావి-మరలింతురపియేము
పురవీధులనుమసల-హా ॥భర॥

19. నీళ—శుద్ధసావేరి—ఆదితాళము.

పతియే-దైవము-భారతాంగనకు ॥పతి॥శ్రీ॥
యితర దైవములనేలా-కొలువ ॥పతి॥
పతిరూపమే-మతివలచితా
భక్తిగొల్వగా-ముక్తిబడయరే ॥పతి॥

20. రోహి—హిందుస్థానీ భైరవి—ఆది.

ఏమిఘోరమిది-ఏమిధర్మమిది-యేగతిమాకిక
యీజగతిని-హా ॥ఏమి॥
పశువులపైనా-పక్షులపైనా-బలిపెడుదయయే
మాపైలేదా ॥ఏమి॥
పైరుపంటలకు-ప్రాధాన్యంబా
పంచమజాతియే హేయమా
సర్వజీవులను-సమతనుగాంచెడి-సర్వేశ్వరునకే
సహానములేదా ॥ఏమి॥

21. తుకారామ్—బారువరాగము—చాపుతాళము.

అచ్యుతా-కనవా-దయలేదా-కౌస్తుభా
అలంకార-హే-ప్రభో ॥అచ్యు॥
కఠినత చేనాకరమునద్రోయ
కటకటబడితో-ఎటుతాళితో
ఎటుబోయితో-భవబంధములబాప-జాగేలా
ఆదరణ-లే-దా-అచ్యుతా॥

22. తుకా—కాఫీ—ఆదితాళము.

ఛత్రపతీ-హే రాజాధిరాజ ॥ఛత్ర॥
ధనమేపరిధానమ-ధరనాకిదేల
సరసిజదళనయనా-శ్రీనాధా ॥ఛత్ర॥

23. రోహి—మాయామాళవగౌళరాగము—దాద్రతాళము.

ఏడీ-నాపాండురంగ డేడీ
ఏతావుకుజనెనో-తా ॥ఏడీ॥

24. తుకా—భీమపలాస్ రాగము—ఆదితాళము.

మంగళాంగునిచూడరే-హితులార ॥మంగ॥

వెదుకరె-నాదేవు-హా-దయామతి ॥మం॥

వ్యవధేలా-వసుదేవసూనుడు-యెటకుచనెనో

దయలేదె నాపై-యీసునకు తా-నిపుడేగె

నో-చూడరే ॥మంగ॥

25. తుకా—

మంగళమమలకళా-గోపాలా

రంగశుభాంగ-సంగవిభంగ-సన్నుతమానిహృదంతరంగ॥

మంగళము.

అందలు—మోహన—ఏకతాళము.

కమలా-నాభా-విమలవిభా-కమలావాసా

కలుషహారా-ప్రమదాభాసా-వరఫలదా-మానివిభావన

కారణసత్కరుణా-సుబ్రహ్మణ్యవందిత-కమలా॥